చట్టం

సంపూర్ణ స్వతంత్ర వార్తా పత్రిక

గురువారం
హైదరాబాద్
20.02.2025

సంపుటి : 15 సంచిక: 163
పేజీలు: 8 వెల: రూ.5

@ChattamTV

మన హైదరాబాద్‌లో 72వ మిస్ వరల్డ్ పోటీలు..!

ప్రపంచమంతా ఆసక్తిగా ఎదురుచూసే ప్రపంచ అందాల పోటీలకు తెలంగాణ వేదిక కానున్నది. ప్రతిష్టాత్మక మిస్ వరల్డ్ పోటీలను హైదరాబాద్‌లో నిర్వహించాలని నిర్వాహకులు నిర్ణయించారు. 72వ మిస్ వరల్డ్ పోటీలకు తెలంగాణ ఆతిథ్యం ఇవ్వనున్నది. దాదాపు నాలుగు వారాల పాటు జరిగే ఈ పోటీల ప్రారంభ, ముగింపు వేడుకలతో పాటు గ్రాండ్ ఫినాలేను సైతం హైదరాబాద్‌లోనే నిర్వహించనున్నారు. ప్రతిష్టాత్మక మిస్ వరల్డ్ ఫెస్టివల్‌లో 120కిపైగా దేశాలు పాల్గొంటాయి. బ్యూటీ విత్ ఏ పర్పస్ అనే థీమ్‌తో ఈ మిస్ వరల్డ్ పోటీలు నిర్వహించనుండగా.. దేశ విదేశాల ప్రతినిధులకు తెలంగాణ స్వాగతం పలుకబోతున్నది.

పోరాటానికి సిద్ధమవ్వండి

- వంద శాతం మళ్లీ అధికారంలోకి వస్తున్నాం
- ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వం గ్రాఫ్ పడిపోతోంది.. ఇక లేవదు
- పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేల పదవులు పోతాయి
- ఉప ఎన్నికలు వచ్చుడు ఖాయమే.. బీఆర్ఎస్ సత్తా చాటాలి
- సొంత పార్టీ నేతల ప్రచారం వల్లే ఎమ్మెల్యేల పార్టీ మార్పు
- కాంగ్రెస్‌పై ప్రజల్లో తొందరగా ఇంతటి వ్యతిరేకత వస్తదని అనుకోలేదు
- పోరాడి సాధించుకున్న తెలంగాణ మళ్లీ వెనక్కి పోతుంది
- పాతికేళ్ల స్ఫూర్తితో మళ్లీ తెలంగాణను నిలబెట్టుకునేందుకు పోరాడుదాం
- విస్తృత స్థాయి సమావేశంలో మాజీ సీఎం కేసీఆర్ హాట్ కామెంట్స్

చట్టం , హైదరాబాద్: తెలంగాణలో మళ్లీ వంద శాతం బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని ఆ పార్టీ అధినేత కేసీఆర్ ధీమా వ్యక్తం చేశారు. బుధవారం తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ వేడుకలు, వివిధ కార్యక్రమాల నిర్వహణ, సభ్యత్వ నమోదు, సంస్థాగత కమిటీలు, ప్లీనరీ అంశాలపై నేతలతో కేసీఆర్ చర్చించారు. పార్టీని గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి దాకా పటిష్ట నిర్మాణం చేసి, తెలంగాణ ప్రజల శాశ్వత విజయం కోసం పని చేయాలని సమావేశంలో పాల్గొన్న నాయకులకు అధినేత కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. బీఆర్ఎస్ ఆవిర్భవించి 25వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న నేపథ్యంలో సిల్వర్ జూబ్లీ వేడుకలను ఏడాది కాలం పాటు నిర్వహించాలని నిర్ణయించారు. విద్యార్థి, మహిళా సహా పార్టీ అనుబంధ విభాగాలను మరింత పటిష్ట పరచాలన్నారు. అందుకోసం సీనియర్ పార్టీ నేతలతో కూడిన సబ్ కమిటీ లను ఏర్పాటు చేసి కార్యాచరణ ప్రారంభించాలని కేసీఆర్ ఆదేశించారు. పార్టీ ఆవిర్భవించి 25వ సంవత్సరంలోకి అడుగిడుతున్న నేపథ్యంలో సిల్వర్ జూబ్లీ వేడుకలను ఏడాది కాలం పాటు నిర్వహించాలని తెలిపారు. విద్యార్థి, మహిళా సహా పార్టీ అనుబంధ విభాగాలను మరింత పటిష్ట పరచాలన్నారు. అందుకోసం సీనియర్ పార్టీ నేతలతో కూడిన సబ్ కమిటీ లను ఏర్పాటు చేసి కార్యాచరణ ప్రారంభించాలన్నారు. ఏప్రిల్ 27న భారీ బహిరంగ సభను నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ అధినేత ప్రకటించారు.

బీఆర్ఎస్‌కు మాత్రమే తెలుసు..

'తెలంగాణ సమాజం సామాజిక చారిత్రక అవసరాల దృష్ట్యా తెలంగాణ చరిత్ర ప్రసవించిన బిడ్డ బీఆర్ఎస్. తెలంగాణ రాజకీయ అస్తిత్వ పార్టీగా, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి తన చారిత్రక బాధ్యతను నిర్వహించిన తెలంగాణ ప్రజల పార్టీ బీఆర్ఎస్. తెలంగాణ సమాజంలోని అన్ని వర్గాలను చైతన్య పరుస్తూ, తెలంగాణ అస్తిత్వ పటిష్టతకు కృషి చేస్తూ, గతం గాయాల నుంచి కోలుకున్న తెలంగాణను తిరిగి అవే కష్టాల పాలు కాకుండా, గత దోపిడీ వలసవాదుల బారిన పడకుండా, తెలంగాణ ప్రజలకు శాశ్వత విజయం అందించే దిశగా సమస్త పార్టీ శ్రేణులు కృషి చేయాలి'. తెలంగాణ ఉద్యమం, అభివృద్ధి కోసం చేసిన కృషిని కేసీఆర్ పార్టీ శ్రేణులకు వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా విఫలమైందన్నారు. ప్రజల కోసం పోరాటం చేయాలని శ్రేణులకు కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. బీఆర్ఎస్ మాత్రమే తెలంగాణ కోసం పోరాడగలదన్నారు. ప్రజల కష్టాలు బీఆర్ఎస్ పార్టీకి మాత్రమే తెలుసునన్నారు. బీఆర్ఎస్ వందశాతం మళ్లీ అధికారంలోకి వస్తుందని చెప్పారు. పాతికేళ్ల స్ఫూర్తితో మళ్లీ తెలంగాణను నిలబెట్టుకునేందుకు పోరాడాలన్నారు. కాంగ్రెస్ పాలనలో మళ్లీ వెనక్కి వెళ్లుతోందని కేసీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు.

త్వరలో ఉప ఎన్నికలు

రాష్ట్రంలో త్వరలోనే ఉపఎన్నికలు వస్తాయని కేసీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై సుప్రీంకోర్టు తీర్పు రాబోతుందని తెలిపారు. ఆయా నియోజకవర్గాల్లో కచ్చితంగా ఉపఎన్నికలు వస్తాయని, పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం కోసం కష్టపడాలని శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వ గ్రాఫ్ పడిపోతోందని, ఇక లేచేపరిస్థితి లేదని వ్యాఖ్యానించారు.

కేసీఆర్ పాస్‌పోర్ట్ రెన్యువల్

అంతకు ముందు .. కేసీఆర్ సిద్దిపేట జిల్లా ఎర్రవల్లి ఫామ్ హౌస్ నుంచి నగరానికి వచ్చారు. ముందుగా సికింద్రాబాద్ పాస్‌పోర్టు కార్యాలయానికి వెళ్లారు. అక్కడ డిప్లోమేటిక్ పాస్‌పోర్టును అప్పగించి.. సాధారణ పాస్‌పోర్టును రెన్యువల్ చేసుకున్నారాయన. ఆ టైంలో భార్య శోభ, మాజీ ఎంపీ సంతోష్‌లు వెంట ఉన్నారు. అక్కడి నుంచి బంజారాహిల్స్ నందినగర్‌లోని నివాసానికి చేరుకున్నారు.

న్యూజిలాండ్ చేతిలో పాక్ చిత్తు

- శతక్కొట్టిన విల్ యంగ్, టామ్ లాథమ్
- 60 పరుగుల తేడాతో న్యూజిలాండ్ ఘన విజయం
- ఛాంపియన్స్ ట్రోఫీలో తొలి బోణీ కొట్టిన కివీస్ జట్టు
- నేడు దుబాయ్‌లో బంగ్లాదేశ్‌తో టీమిండియా మ్యాచ్

చట్టం , స్పోర్ట్స్: ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ2025ను ఆతిథ్య పాకిస్తాన్ ఓటమితో ఆరంభించింది. కరాచీ వేదికగా న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో 60 పరుగుల తేడాతో పాక్ ఓటమి పాలైంది. 321 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన పాక్.. 47 ఓవర్లలో 260 పరుగులకు ఆలౌటైంది. ఆరంభ మ్యాచ్‌లో న్యూజిలాండ్ విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగారు. దాంతో ముందుగా బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ నిర్ణీత 50 ఓవర్లలో 4 వికెట్లకు 330 పరుగుల భారీ స్కోర్ చేసింది. విల్ యంగ్(113 బంతుల్లో 12 ఫోర్లు, సిక్స్‌తో 107), టామ్ లాథమ్(104 బంతుల్లో 10 ఫోర్లు, 3 సిక్స్‌లతో 118 నాటౌట్) శతకాలతో చెలరేగగా.. గ్లేన్ ఫిలిప్స్((39 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్స్‌లతో 61) విధ్వంసకర హాఫ్ సెంచరీ నమోదు చేశాడు. పాకిస్థాన్ బౌలర్లలో నసీమ్ షా(2/63), హ్యారీస్ రౌఫ్(2/80) రెండేసి వికెట్లు తీయగా.. అబ్రర్ అహ్మద్ ఓ వికెట్ పడగొట్టాడు. ఆఖరి 10 ఓవర్లలోనే న్యూజిలాండ్ 113 పరుగులు చేయడం గమనార్హం. మిడిల్ ఓవర్లలో పాకిస్థాన్ బౌలర్లు తేలిపోయారు. ముఖ్యంగా స్పిన్నర్లు దారుణంగా విఫలమయ్యారు. అబ్రర్ అహ్మద్ ఒక వికెట్ తీయగా.. కుష్దీల్ షా ఒక్క వికెట్ తీయలేకపోయాడు. హ్యారీస్ రౌఫ్ అయితే ధారళంగా పరుగులిచ్చుకున్నాడు. మిడిల్ ఓవర్లలో పాకిస్థాన్ బౌలర్ల వైఫల్యం న్యూజిలాండ్‌కు కలిసొచ్చింది. ఇక ఛాంపియన్స్ ట్రోఫీ చరిత్రలో ఆండీ ఫ్లవర్, కుమార సంగక్కర తర్వాత సెంచరీ చేసిన మూడో వికెట్ కీపర్‌గా నిలిచాడు టామ్ లాథమ్.. 39 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్సర్లతో 61 పరుగులు చేసిన గ్లెన్ ఫిలిప్స్ మెరుపు హాఫ్ సెంచరీ తర్వాత అవుట్ అయ్యాడు.

నెట్ రన్ రేట్ పెరిగిపోతూ..

321 పరుగుల భారీ లక్ష్యఛేదనలో పాకిస్తాన్, ఓపెనర్ సౌద్ షకీల్ వికెట్ త్వరగా కోల్పోయింది. 19 బంతుల్లో 6 పరుగులు చేసిన సౌద్ షకీల్‌తో పాటు కెప్టెన్ 3 పరుగులు చేసి అవుట్ అయ్యాడు. 22 పరుగులకే 2 వికెట్లు కోల్పోయింది పాకిస్తాన్.. 41 బంతుల్లో 4 ఫోర్లతో 24 పరుగులు చేసిన ఫకార్ జమాన్, మైఖేల్ బ్రాస్‌వెల్ బౌలింగ్‌లో అవుట్ అయ్యాడు. సల్మాన్ అఘా 28 బంతుల్లో 6 ఫోర్లు, ఓ సిక్సర్‌తో 42 పరుగులు చేసి, వేగంగా ఆడే ప్రయత్నం చేశాడు. తయ్యబ్ తాహీర్ 1 పరుగు చేసి అవుట్ కాగా ఓ వైపు నెట్ రన్ రేట్ పెరిగిపోతూ ఉన్నా, మరో ఎండ్‌లో జిడ్డు బ్యాటింగ్‌తో క్రీజులో పాతుకుపోయాడు బాబర్ ఆజమ్. 90 బంతుల్లో 6 ఫోర్లు, ఓ సిక్సర్‌తో 64 పరుగులు చేసిన బాబర్ ఆజమ్, హాఫ్ సెంచరీతో పోయిన తన నెం.1 వన్డే బ్యాటర్ ర్యాంకు తిరిగి తెచ్చుకోవడమే లక్ష్యంగా ఆడాడు. వన్డేల్లో 35వ హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్న బాబర్ ఆజమ్‌ని మిచెల్ సాంట్నర్ అవుట్ చేశాడు. షాహీన్ షా ఆఫ్రిదీ 13 బంతుల్లో ఓ సిక్సర్‌తో 14 పరుగులు చేసి అవుట్ అయ్యాడు. ఖుష్‌దిల్ షా 38 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. చేయాల్సిన పరుగులు పెరిగిపోవడంతో భారీ షాట్ ఆడే ప్రయత్నంలో అవుట్ అయ్యాడు ఖుష్‌దిల్. 49 బంతుల్లో 10 ఫోర్లు, ఓ సిక్సర్‌తో 69 పరుగులు చేసిన ఖుష్‌దిల్ అవుట్ కావడంతో పాకిస్తాన్ ఓటమి ఖరారైపోయింది.. 3 సిక్సర్లతో 19 పరుగులు చేసిన హారీస్ రౌఫ్‌ని మిచెల్ సాంట్నర్ అవుట్ చేయగా ఓ సిక్సర్ బాది 13 పరుగులు చేసిన నసీం షాని మ్యాట్ హెన్రీ అవుట్ చేయడంతో పాక్ ఇన్నింగ్స్‌కి తెరపడింది.

ఆ నీళ్లు తాగేందుకూ అనుకూలమే

- తప్పుడు ప్రచారం చేస్తే..
- 56 కోట్ల మంది విశ్వాసంతో ఆడుకున్నట్లే
- ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంపై రాజకీయాలు ఎంతవరకు సముచితం
- విసర్జితాలతో నది కాలుష్యం ఆరోపణలను ఖండించిన యూపీ సీఎం

చట్టం ఉత్తరప్రదేశ్: విసర్జితాల కారణంగా ప్రయాగ్‌రాజ్‌లో పలు చోట్ల నదీ జలాలు కలుషితమయ్యాయంటూ వస్తున్న ఆరోపణలను ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఖండిచారు. నదీ జలాలపై విపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయంటూ మండిపడ్డారు. నదీ జలాలు స్నానాలకే కాకుండా తాగేందుకూ అనుకూలంగా ఉన్నాయంటూ వ్యాఖ్యానించారు. ప్రయాగ్‌రాజ్‌లోని గంగా నదిలో ప్రమాదకర స్థాయిలో 'ఫేకల్ కోలిఫాం' బ్యాక్టీరియా ఉన్నట్లు కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి (సీపీసీబీ).. జాతీయ హరిత ట్రిబ్యునల్‌కు నివేదిక సమర్పించిన విషయం తెలిసిందే. ఈ నివేదికపై బుధవారం ఉత్తరప్రదేశ్‌లోని అసెంబ్లీలో యోగి ఆదిత్యనాథ్ మాట్లాడారు. ప్రస్తుతం జరుగుతున్న మహాకుంభమేళా సందర్భంగా ఇప్పటికే 56.25 కోట్ల మంది భక్తులు పుణ్యస్నానాలు చేసినట్లు చెప్పారు. స్నానాలు చేసిన పలువురు భక్తులు, ప్రముఖులు అక్కడి ఏర్పాట్లపై ప్రశంసించినట్లు పేర్కొన్నారు.

ప్రతిపక్షాలకు గట్టి కౌంటర్..

సనాతన ధర్మం, మా గంగ, దేశం, మహాకుంభ్‌పై నిరాధారమైన ఆరోపణలు చేసినా, నకిలీ వీడియోలను ప్రదర్శించినా 56 కోట్ల మంది ప్రజల విశ్వాసంతో ఆడుకున్నట్లే అని వ్యాఖ్యానించారు. ఇదే సందర్భంగా 'మహాకుంభ్'పై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలనూ యోగి ఆదిత్యనాథ్ తిప్పికొట్టారు. ఇటీవలే సమాజ్‌వాదీ పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్.. మహాకుంభ్‌కు ఖర్చు చేయాల్సిన అవసరం ఏముంది..? అని ప్రశ్నించారు. అదేవిధంగా మహాకుంభమేళాను 'అర్థం లేని' కార్యక్రమంగా అంటూ రాష్ట్రీయ జనతాదళ్ (ఆర్జేడీ) అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ అభివర్ణించారు. ఇక పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సైతం మహాకుంభ్‌ను 'మృత్యు కుంభ్' అంటూ వ్యాఖ్యానించారు. వీరు చేసిన విమర్శలకు యోగి స్పందిస్తూ.. 'సనాతన ధర్మానికి సంబంధించిన కార్యక్రమాలు నిర్వహించడం నేరమైతే.. మా ప్రభుత్వం ఆ నేరం చేస్తూనే ఉంటుంది' అంటూ గట్టిగా బదులిచ్చారు.

హరీశ్ రావుకు ఊరట

చట్టం , హైదరాబాద్: ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్ రావుకు తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసు దర్యాప్తుపై హైకోర్టు ఈరోజు స్టే విధించింది. ఈ పిటిషన్‌పై తదుపరి విచారణ చేపట్టే వరకు ఎలాంటి చర్యలు చేపట్టవద్దని కోర్టు స్పష్టం చేసింది. తన ఫోన్‌ను ట్యాప్ చేశారంటూ రియల్ ఎస్టేట్ వ్యాపారి చక్రధర్ పంజాగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు వివిధ సెక్షన్ల కింద నమోదైన ఈ కేసులో ఒక కంప్యూటర్ ఆపరేటర్‌ను అరెస్టు చేశారు. అతను హరీశ్ రావు వద్ద గతంలో పని చేశాడు. తనపై పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసును క్వాష్ చేయాలని హరీశ్ రావు, రాధాకిషన్ రావు పిటిషన్ దాఖలు చేశారు. ఈ కేసులో హరీశ్ రావును అరెస్టు చేయవద్దని హైకోర్టు గతంలో మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. మరోవైపు, ప్రభుత్వం తరఫున వాదనల కోసం లాయర్ సిద్ధార్థ లూథ్రా వస్తారని పీపీ కోర్టుకు తెలిపారు. లూథ్రా మరో కేసులో బిజీగా ఉన్నందున సమయం కావాలని కోరారు. దీంతో హైకోర్టు తదుపరి విచారణను మార్చి 3వ తేదీకి వాయిదా వేసింది.

బీఆర్ఎస్ నేతల తప్పులు బయటపెడతాం

చట్టం , జడ్చర్ల: ఉదండాపూర్‌లో తప్పకుండా సర్వే జరుగుతుందని, అందులో బోగస్ లబ్దిదారులను ఏరివేసి నిజమైన నిర్వాసితులందరికీ న్యాయం చేయడం కూడా జరుగుతుందని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి స్పష్టం చేశారు. ఇప్పటికే ఇతర ప్రాంతాల్లో సర్వే పూర్తి కాగా ఉదండాపూర్‌లో సర్వే జరిగితే తమ దొంగతనం బయటపడుతుందని బీఆర్ఎస్ నాయకులే అడ్డుకుంటున్నారని విమర్శించారు. జడ్చర్లలో బుధవారం ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా ఆ మహనీయునికి నివాళులు అర్పించిన అనంతరం మీడియాతో ఆయన మాట్లాడుతూ.. ఉదండాపూర్‌లో సర్వే జరిపి తీరుతామని, అక్కడున్న బోగస్ లబ్దిదారులను ఏరివేసి నిజమైన నిర్వాసితులందరికీ న్యాయం చేస్తామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన నిర్లక్ష్యం కారణంగానే ఉదండాపూర్ సమస్య పరిష్కారం కాకుండా మిగిలిపోయిందన్నారు. తమ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతనే ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద రూ.42 కోట్ల రుపాయలు తాండాలకు చెందిన నిర్వాసితుల ఖాతాల్లోకి జమ కావడం జరిగిందని గుర్తు చేశారు.

కేసీఆర్ సీజనల్ పొలిటీషియన్

- ఎన్నికలప్పుడు మాత్రమే ఆయనకు ప్రజలు గుర్తుకొస్తారు
- కేసీఆర్ భవిష్యత్తుపై గత పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారు
- అధికారంలోకి వస్తామని ఆయన పగటికలలు కంటున్నారు
- మేడిగడ్డ కుంగినప్పుడు, భారీ వర్షా లు, వరదల టైంలో గుర్తుకు రాలేదా?
- 14 నెలల నుంచి అజ్ఞాతంలో ఉన్న వ్యక్తికి అభివృద్ధి ఎలా కనబడుతది?
- మాజీ సీఎం కేసీఆర్‌కు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కౌంటర్

చట్టం , హైదరాబాద్: ఉట్టికి ఎగరలేనమ్మ స్వర్గానికి ఎగిరిందన్నట్లు ఫాంహౌస్ దాటని దొరవారు అధికారంపై పగటికలలు కంటున్నారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఎద్దేవా చేశారు. అధికారం కోల్పోగానే తనకు పదేళ్లు అధికారం కట్టబెట్టిన ప్రజలను మరిచి అజ్ఞాతంలోకి వెళ్లిన కేసీఆర్‌కు, 14 నెలలుగా కాంగ్రెస్ పాలనలో జరుగుతున్న అభివృద్ధి ఏ విధంగా కనబడుతుందన్నారు. 'కేసీఆర్ ఒక సీజనల్ పొలిటీషియన్. ఎన్నికలప్పుడు మాత్రమే ఆయనకు ప్రజలు గుర్తుకొస్తారు. 14 నెలల నుంచి ఫాంహౌస్ దాటని ఆయన స్థానిక ఎన్నికలు వస్తున్నాయని ప్రజల్లోకి వచ్చే ప్రయత్నం చేస్తున్నారు. మేడిగడ్డ కుంగినప్పుడు గాని, రాష్ట్రంలో భారీ వర్షాలు, వరదలు వచ్చినప్పుడు గాని ఆయనకు ప్రజలు గుర్తుకురాలేదు. శాసనసభలో కీలకమైన తీర్మానాలు, కులగణన, ఎస్సీ వర్గీకరణ, భూభారతి బిల్లు, తెలంగాణ ఏర్పాటులో కీలక భూమిక పోషించిన మన్మోహన్ సింగ్ సంతాప తీర్మానానికి కూడా కేసీఆర్ హాజరుకాలేదు. తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు సైతం గైర్హాజరయ్యారు.

భవిష్యత్తు గురించి ఆలోచిస్తే..

తెలంగాణ ప్రజలు కష్టపడి కేసీఆర్‌ను ప్రతిపక్షంలో కూర్చోబెడితే, ఆయన ఏనాడు ప్రజాతీర్పును గౌరవించలేదు. అసెంబ్లీ వైపు కన్నెత్తి చూడలేదు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షనేత అసెంబ్లీకి హాజరై ప్రజా సమస్యలను ప్రస్తావించాలి. కానీ కేసీఆర్ తాను ప్రజలు జవాబుదారీగా లేనట్లుగా ప్రవర్తిస్తున్నారు. ఆయన అసెంబ్లీకి వస్తే ఆయన పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని ఏవిధంగా తిరోగమనదిశలోకి తీసుకెళ్లారు, పదేళ్లలో ఆయన చేసిన నిర్వాకాలను తప్పులను ఒక్కోక్కటిగా సరిచేసుకుంటూ 14 నెలల్లో తాము సాధించిన అభివృద్ధిని సవివరంగా కేసీఆర్ ముందుంచుతాం. కాంగ్రెస్ భవిష్యత్ గురించి కాకుండా ముందుగా కేసీఆర్ తన భవిష్యత్తు, తన పార్టీ భవిష్యత్తు గురించి ఆలోచిస్తే బాగుంటుంది. కేసీఆర్ భవిష్యత్తుపై గత పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారు. పార్లమెంటు తీర్పే భవిష్యత్తులో ఉంటుంది. విపరీతమైన అప్పులు చేసి నెత్తినమీద మిత్తిల భారం పెట్టిపోయారు. పదేళ్లలో కేసీఆర్ చేసిన అప్పులకు తెలంగాణ సమాజం ఆయనను ఎన్నటికీ క్షమించదు. నువ్వు వద్దు, నీ పాలన వద్దూ మహాప్రభో అని తెలంగాణ ప్రజలు వదిలించుకున్నా ఇంకా వదిలేది లేదన్నట్లుగా కేసీఆర్ వ్యవహారం ఉంది. అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటనలో అన్నారు.

చట్టం
సంపూర్ణ స్వతంత్ర వార్తా పత్రిక

మొగల్ రాజులను ఎదిరించిన ధీరుడు చత్రపతి శివాజీ

చట్టం కొల్చారం : ఫిబ్రవరి 19 నేటి యువత ఛత్రపతి శివాజిని స్ఫూర్తిగా తీసుకోవాలని, మొఘల్ రాజులను ఎదురించిన ధైర్యశాలి, ధీరుడు ఛత్ర పతి శివాజీ అని మండల కేంద్రమైన కొల్చారం ఛత్రపతి యువజన సంఘం అధ్యక్షుడు పాల్వంచ దీక్షిత్ గౌడ్, అన్నారు. శివాజీ నామస్మరణ తో కొల్చారం గ్రామం మారుమోగింది. రహదారులన్నీ కాషాయ మాయం అయ్యాయి. బుధవారం నాడు మండల కేంద్రమైన కొల్చారంలో ఛత్ర పతి శివాజీ జయంతి సందర్భంగా ఛత్రపతి యువ సైన్యం ఆధ్వర్యంలో భారీ ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వ హించారు. శివాజీ జయంతి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం నాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన క్రీడా పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి గెలిచిన విద్యార్థులకి బహుమతులు అందజేశారు . ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు పెట్టరీ సాయి, సాకేత్, క్రాంతి కిరణ్ గౌడ్, శ్రీధర్, సాయి, వికీ, అఖిల్, టెక్మల్ సాయి, పి.ప్రసాద్, వెంకటేష్, శ్రీహరి, సి హెచ్ మల్లేశం, సతెల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి

చట్టం రెంజల్ : విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని రెంజల్ తహసిల్దార్ శ్రావణ్ కుమార్ ఆదేశించారు. బుధవారం తాహసిల్దార్ రెంజల్ మండల పరిధిలోని మైనార్టీ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించారు. ఇటీవల పాఠశాలను జిల్లా కలెక్టర్ సందర్శించిన విషయం అందరికీ తెలిసిందే. కొత్త బియ్యం పంపించడం వలన అన్నం మెత్తగా అవుతుందని పాఠశాల ప్రిన్సిపాల్ కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లారు. మండల తహసిల్దార్ జిల్లా పరిపాలన అధికారి ఆదేశానుసారం సందర్శించి నిలువ ఉన్న బియ్యం మరియు పప్పు దినుసులు నూనె ప్యాకెట్లతో పాటు వంటశాలను పరిశీలించారు. పాఠశాలలో ఎలాంటి సమస్యలు ఉన్న సంబంధిత అధికారుల దృష్టికి చేర్చి త్వరితగతిన పరిష్కరించుకోవాలని కోరారు. ఇందుకు తమ సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని పాఠశాల ప్రిన్సిపల్ కు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ హర్షియా నజామ్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్‌కు ఘనంగా సన్మానం

చట్టం కోరుట్ల : తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ డాక్టర్ రియాజ్ ను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఈరోజు ఘనంగా సన్మానించారు నియోజకవర్గ కేంద్రమైన కోరుట్ల పట్టణంలోని కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్ లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ పరిషత్తు చైర్మన్ గా నియమింపబడి మొదటిసారిగా కోరుట్ల నియోజకవర్గానికి వచ్చిన డాక్టర్ రియాజ్ ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావుతో పాటు కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు నయీమ్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకుడు ఏలేటి మహిపాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ ఎంబేరి నాగభూషణం, జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు సోగ్రాభి కస్తూరి రమేష్, సైదు గంగాధర్, అవేజ్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కేంద్రానికి చేరుకున్న టీచర్స్, ఎన్నికల పరిశీలకులు మహేష్ దత్ ఎక్కా

చట్టం న్యూస్ మెదక్ ప్రతినిధి : ఎన్నికల విధులను నిజాయితీ నిష్పక్షపాతంగా నిర్వహించాలని టీచర్స్, ఎన్నికల పరిశీలకులు మహేష్ దత్ ఎక్కా నోడల్ అధికారులు ఆదేశించారు. బుధవారం మెదక్ కలెక్టరేట్ కార్యాలయ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు ఈ నెల 27 న నిర్వహించే మెదక్, నిజామాబాద్ అదిలాబాద్ ,కరీంనగర్ ఉపాధ్యాయ శాసన మండలిఎన్నికల పోలింగ్ నిర్వహణపై ఎన్నికల పరిశీలకులు మహేష్ దత్ ఎక్కా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ , అదనపు కలెక్టర్ నగేష్, ఎన్నికల విధులు నిర్వహించే వివిధ నోడల్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా టీచర్స్, ఎన్నికల పరిశీలకులు మహేష్ దత్ ఎక్కా మాట్లాడుతూ నోడల్ అధికారులు. ఎన్నికల విధులను సమర్థవంతంగా నిర్వహించాలని, ప్రతిది రికార్డు నమోదు చేయాలని, సంబంధిత ఆర్డీవోలు తాసిల్దారులు పర్యవేక్షణ చాలా అవసరమని అన్నారు. 100% ఓటర్ స్లిప్పులను పంపిణీ జరగాలని, పోలింగ్ అధికారులు ర్యాండ్ మైజేషన్ పద్ధతిలో పోలింగ్ సిబ్బందికి కేటాయించాలన్నారు ఈవీఎంలు ఉండవు కాబట్టి బ్యాలెట్ పత్రాలు ద్వారా బ్యాలెట్ బాక్స్ లలో ఓటు వేయాలని తెలిపారు. నోటా ఉండదని అన్నారు. పోలింగ్ అధికారులుగా రెవిన్యూ అగ్రికల్చర్ పంచాయతీ రాజ్ శాఖల అధికారులు ఉంటారు కాబట్టి వీరికి పోలింగ్ నిర్వహణపై సమగ్ర శిక్షణ అవసరం అని తెలిపారు. ఓటు వేసే వారు విద్యావంతులు కాబట్టి ఏ చిన్న పొరపాటు జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. పోలింగ్ సిబ్బందికి ఎన్నికల నిర్వహణపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలన్నారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్ కి సకాలంలో చేరుకోవాలని ప్రతి ఒక్కరూ కూడా జిల్లా కలెక్టర్ అరేంజ్ చేసిన వాహనాలలో మాత్రమే వెళ్లాలని ఎవరు కూడా సొంత వాహనాలను వినియోగించి రాదని చెప్పారు. పోలీస్ ఎస్కార్ట్ జోనల్ ఆఫీసర్స్ యి వారితో మాత్రమే వెళ్లాలన్నారు. భారత ఎన్నికల సంఘం జారీ చేసిన గుర్తింపు కార్డు ద్వారా ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు ఉదయం 8 నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని తెలిపారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్ టీచర్స్ ఎన్నికల విధి విధానాలపై క్షుణ్ణంగా వివరించారు. మెదక్ జిల్లా వ్యాప్తంగా ,ఉపాధ్యాయ పోలింగ్ కేంద్రాలు 21 ఉండగా ,1347 మంది ఓటర్లు, తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారని తెలిపారు. ఈనెల 11 వ తారీఖున పీవోస్, ఏపీవోస్ ట్రైనింగ్ నిర్వహించుకున్నామని, 21022025 రోజున రెండో విడతగా పీవోస్ ఏపీవోస్ఓపిఓస్ ట్రైనింగ్ పూర్తి అయిందని తెలిపారు. మైక్రో అబ్జర్వర్స విషయంలో 22 మందిని నియమించుకున్నామని తెలిపారు. మైక్రో అబ్జర్వర్కు శిక్షణ ఈనెల 24వ తేదీన నిర్వహిస్తున్నామని వివరించారు. జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పటిష్ట భద్రత కల్పిస్తూ ఎన్నికల నిర్వహణకు సహకరిస్తున్నామని తెలిపారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై పటిష్ట నిఘా ఏర్పాటు చేశామని చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, మెదక్ ఆర్డీవో రమాదేవి, తూప్రాన్ ఆర్డీవో జై చంద్రారెడ్డి, నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిఆర్డిఓ పిడి శ్రీనివాసరావు, సంబంధిత ఇతర నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఫాస్టాగ్ 70 నిమిషాల రూల్‌పై గందరగోళం.. కొత్త మార్పులు ప్రకటన..

చట్టం న్యూస్ : ఫాస్టాగ్ లావాదేవీలకు సంబంధించి నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (NPCI) తాజాగా మరో సర్క్యులర్ జారీ చేసింది. టోల్ ప్లాజాల వద్ద ఇటీవల ఫిబ్రవరి 17 నుంచి ప్రవేశపెట్టిన కొత్త రూల్స్ కస్టమర్లకు ఇబ్బందికరంగా మారాయని వచ్చిన ఆరోపణల నేపథ్యంలో ఆదేశాలు జారీ చేశారు.ఇటీవల ఫిబ్రవరి 17 నుంచి అమల్లోకి వచ్చిన కొత్త ఫాస్టాగ్ నిబంధనల అమలు హైవే టోల్ ప్లాజాల వినియోగదారులపై ఎలాంటి ప్రభావం చూపవని నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా బుధవారం తెలిపింది. టోల్ ప్లాజాల వద్ద నిష్క్రియాత్మక కారణంగా ఆలస్యమైన లావాదేవీలకు సంబంధించి కొత్త నిబంధనను ప్రవేశపెట్టిన తర్వాత ఈ స్పష్టత వచ్చింది. 60 నిమిషాల కంటే ఆలస్యమైన లావాదేవీల కారణంగా వినియోగదారులు అసౌకర్యాన్ని ఎదుర్కొవాల్సిన అవసరం లేదని తెలిపింది. ఈ క్రమంలో వాహనం టోల్ ప్లాజా గుండా వెళ్ళిన సమయంలోపు లావాదేవీలు పరిష్కరించబడతాయని NPCI స్పష్టం చేసింది.

బిజెపి డ్రామా ను ఎవరు నమ్మరు..

- రాష్ట్ర ప్రజలకు అన్ని తెలుసు..
- బిజెపి , బి ఆర్ఎస్ ఒకటి..
- ప్రజలే బుద్ధి చెప్తారు..
- టీ పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్..

చట్టం, కామారెడ్డి ప్రతినిధి : కేంద్రంలో తెలంగాణలో బిజెపి పార్టీని ఎవరు నమ్మరని తెలంగాణ రాష్ట్ర పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. తెలంగాణకు నిధులు తేవడంలో బిజెపి ఎంపీలు ఎమ్మెల్యేలు విఫలమయ్యారని వారికి ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు అడిగే హక్కు లేదని ఆయన చెప్పారు. కరీంనగర్ ఎమ్మెల్సీ పరిధిలో నలుగురు ఎంపీలు ఒక కేంద్రమంత్రి ఉన్న ఫలితం లేదన్నారు బుధవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని సత్యా కన్వెన్షన్ హాల్ లో ఎమ్మెల్సీ పట్టభద్రుల ఓటర్ల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ముందుగా శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు గెలిపించాలని కోరారు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ తో పాటు స్థానిక సంస్థలు ఉపాధి అవకాశాల కోసం చట్టం చేయబోతున్నామని తెలిపారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి , రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ మాట్లాడుతూ బిజెపి , బి ఆర్ఎస్ రెండు ఒకటే అని అన్నారు, పట్టభద్రులు ఆలోచించి ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. నిరుద్యోగుల పోరాటంతోనే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోకి వచ్చింది అని చెప్పారు. ఈ ఎన్నికలు బీజేపీ వర్సెస్ కాంగ్రెస్ ఉంటుందన్నారు. పదేళ్ళలో కేసీఆర్ 50 వేల ఉద్యోగాలు ఇవ్వలేదు అని తెలిపారు. ప్రభుత్వం వచ్చాక 9 నెలల్లో 56 వేల ఉద్యోగాలు ఇచ్చినట్లు చెప్పారు. ఫీజు రీయింబర్స్మెంట్ త్వరలో ఇవ్వబోతున్నాం అని ప్రకటించారు. కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు ఇచ్చిన నిధులు గుండుసున్నా అని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ జాబ్ క్యాలెండర్ విడుదల చేసింది అన్నారు. నిరుద్యోగులంతా కాంగ్రెస్ పార్టీ mlc అభ్యర్థి నరేందర్ రెడ్డిని గెలిపిస్తే సమస్యల పరిష్కారం కోసం అండగా నిలబడతాడని ఆయన చెప్పారు.

ఎమ్మెల్సీ ఓటర్ల ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు

చట్టం, బిచ్కుంద : కామారెడ్డి జిల్లా కేంద్రంలో గల సత్యా గార్డెన్స్ లో జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ల ఆత్మీయ సమ్మేళనంలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు మాట్లాడుతూ. మెదక్‌నిజామాబాద్‌ఆదిలాబాద్ కరీంనగర్ జిల్లాల కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి "అల్పోర్స్" డా. పూట్కూరి నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించమని కోరారు. నరేందర్ రెడ్డి, విద్యావేత్తగా, సామాజిక వేత్తగా, పలు సేవా కార్యక్రమాలు చేస్తూ సమాజంలో మంచి గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. ఎంతో మంది పేద విద్యార్థులకు తన విద్యా సంస్థలలో ఉచిత విద్యను అందిస్తున్నారని తెలిపారు. శాసనమండలిలో పట్టభద్రుల తరపున గళం వినిపించడమే గాక, వారి సమస్యల పరిష్కారం కోసం నరేందర్ రెడ్డి గారు కృషి చేస్తారని అన్నారు.. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వివిధ నోటిఫికేషన్స్ ద్వారా ఉద్యోగాలు భర్తీ చేసిన విషయాన్ని గుర్తు చేశారు.. రాబోయే రోజుల్లో మరిన్ని ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తామని భరోసా ఇచ్చారు.. విద్యార్థులు, నిరుద్యోగుల పట్ల మన గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి అంకిత భావంతో పని చేస్తున్నారని తెలిపారు. ఈ నెల 27 వ తేదీన జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పూట్కూరి నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓట్లు వేసి, భారీ మెజారిటీతో గెలిపించి, ప్రజా ప్రభుత్వానికి అండగా నిలబడాలని పట్టభద్రులకు ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు విజ్ఞప్తి చేశారు.. ఈ ఆత్మీయ సమ్మేళనంలో పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్, డీసీసీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్, కామారెడ్డి జిల్లా లోని నాలుగు నియోజకవర్గాలకు చెందిన ముఖ్య నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు..

యోగా లో పట్టు సాధించాలి

- సాధన చేస్తే సంపూర్ణ ఆరోగ్యం
- గురూజీ శ్రీకోటి కళింగ రాజు
- శ్రీకృష్ణ అష్టాంగ యోగ మొదటి బ్యాచ్ కోర్స్ సంపూర్ణం
- 23 ఆదివారం సాయంత్రం 2వ బ్యాచ్ ప్రారంభం
- యోగ సాధకులకు సువర్ణావకాశం

చట్టం మెదక్ ప్రతినిధి : మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ లోని యోగా లో పట్టు సాధించి నిరంతరం సాధన చేసి సంపూర్ణ ఆరోగ్యం పొంధాలని గురూజీ శ్రీకోటి కళింగ రాజు పిలుపునిచ్చారు. శ్రీకృష్ణ అష్టాంగ యోగ మొదటి బ్యాచ్ కోర్స్ బుధవారం తో ముగిసిందని వారు పొందిన ఫలితం అనుభూతి వర్ణనాతీతం అని అన్నారు. యోగ, ప్రాణాయామం, అక్యు ప్రెజర్, ధ్యాన స్థితి, శంఖ ప్రక్షాళన, అమృత ఆహారం తోపాటు సమాజ హితం కోరే అనేక అంశాలను తీరి క్లాస్ ద్వార కళ్ళకు కట్టి నట్టు శ శాస్త్రీయంగా విశ్లేషించి యధార్థ విషయాలను అరటి పండు వలిచి పెట్టినట్లు నిరూపనలతో అద్భుత ప్రవచనం ను అందించిన గురువు శ్రీకోటి కళింగరాజు గురూజీ సేవలను యోగ సాధకులు కొనియాడారు. దేశ సమగ్రతను కాపాడే దిశగా మన ఆలోచన దృక్పథాన్ని అలవర్చుకోవాలని, ప్రతి ఒక్కరూ భాధ్యతగా వ్యవహరించి దైవ భక్తి తోపాటు దేశ భక్తి కలిగి ఉండాలని సూచించారు. శ్రీకోటి కళింగరాజు ఎలాంటి స్వలాభాపేక్ష లేకుండా కేవలం సమాజంలో మంచి మార్పు రావాలని సత్ సంకల్పం తో ఆరోగ్యము సంతోషం దేహసౌందర్యం, దేహ సౌష్టం, మానసిక ప్రశాంతత, ఆలోచన విధానం, ఆచరణ పద్ధతులలో అసాధ్యాలను సుసాధ్యం చేసి ప్రాక్టికల్ గా శోధించి, నిరూపించిన గురువు కళింగరాజు అని వివరించారు. అలాంటి ఒక ఉన్నత భావాలు కలిగిన కలియుగ అపర చాణక్యుడి మార్గంలో నడిచి, యోగా శిక్షణ తరగతులకు హాజరై మన తూప్రాన్ పట్టణంలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 23 ఆదివారం సాయంత్రం 2వ బ్యాచ్ ప్రారంభం అయితున్నందున తూప్రాన్ పట్టణ పరిసర గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కొత్త యోగ సాధకులకు ఇది మంచి తరుణం మించిన దొరకనీ సువర్ణావకాశం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయి ట్రస్ట్ అధ్యక్షులు జగదీశ్వర్ కుమార్, స్వామి సార్, శ్రీనివాస్ రావు, రావినాథ్, మన్నె రమేష్, కొక్కొండ విజయ లక్ష్మిరెడ్డి, పి.విజయ, సాయి ప్రియ, నవీన, ఎస్.మోహన్ రావు, తాటి గోపాల్, గడ్డం ప్రశాంత్ కుమార్, శ్రీనివాస్, కృష్ణ స్వామి పంతులు, డాక్టర్ నగేష్, జలంధర్ రెడ్డి, చంద్ర శేఖర్ రెడ్డి, లక్ష్మా రెడ్డి, శ్రీనివాస్, చంద్రమౌళి, లింగం నాయక్, బాలదారి శ్రీనివాస్ రావు, మధు, అయ్యప్ప గారి శ్రీనివాస్, దాసరి శ్రీనివాస్, శ్రీధర్ రెడ్డిపాల్గొన్నారు .

కొత్త రేషన్ కార్డులపై కీలక అప్డేట్.. ఆ జిల్లాలోనే ముందుగా..!!

చట్టం : తెలంగాణలో కొత్త రేషన్ కార్డులు జారీ ప్రారంభించింది. గత నెల 26న సీఎం రేవంత్ రెడ్డి రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియను అధికారికంగా ప్రారంభించారు. మొదటి దశలో ప్రతి మండలంలో గ్రామం పేరు పెట్టి లబ్ధిదారులను ఎంపిక చేశారు. ఆ తర్వాత ప్రజాపాలన, గ్రామసభలు, మీ సేవా కేంద్రాల ద్వారా దరఖాస్తులు తీసుకొని వారికి కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తున్నారు. అయితే, ఇప్పటి వరకు ఎవరికీ కార్డులు జారీ కాలేదు. కార్డులు జారీ చేస్తున్న సమయంలోనే రాష్ట్రంలో ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయి. మెదక్, నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్ టీచర్, పట్టుభద్రుల ఎమ్మెల్సీలతో పాటు నల్గొండ, ఖమ్మం, వరంగల్ టీచర్ ఎమ్మెల్యేలకు నోటిఫికేషన్లు, ఎన్నికల కోడ్‌లు జారీ అయ్యాయి. ఈ క్రమంలో ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న జిల్లాలు కాకుండా మిగిలిన జిల్లాల్లో కూడా కార్డులు జారీ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ నేపథ్యంలో రంగారెడ్డి, హైదరాబాద్, మహబూబ్ నగర్ జిల్లాల్లో కోడ్ అమలులో లేనందున, ఆ జిల్లాల్లో కార్డుల జారీ ప్రక్రియను ప్రారభించనున్నారు.

యాదాద్రి భువనగిరిలో ఘోర రోడ్డు ప్రమాదం.. ఇద్దరు మృతి

చట్టం యాదాద్రి : భువనగిరి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం వద్ద ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటనలో ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. హైదరాబాద్ వైపు వెళ్తున్న కారు డివైడర్ ఢీ కొట్టి.. విజయవాడ వైపు వెళ్తున్న కారును ఢీకొట్టింది. కారులో ప్రయాణిస్తున్న ముగ్గురిలో ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నది. సాయికుమార్ (33)తో పాటు ఐదునెలల బాలుడు వీర్షాన్ మృతి చెందాడు. ముగ్గురు సభ్యులు హైదరాబాద్ నుంచి సూర్యాపేటకు వెళ్తుండగా.. హైదరాబాద్ వైపు వెళ్తున్న కారులో ఉన్న ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. రెండు కార్లలో మొత్తం ఆరుగు ప్రయాణికులు ఉన్నారు. గాయపడ్డ వారిని చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

ఏప్రిల్ 27న బీఆర్ఎస్ బహిరంగ సభ.. ప్రకటించిన కేసీఆర్



చట్టం : ఏప్రిల్ 27న భారీ బహిరంగ సభను నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు ప్రకటించారు. తెలంగాణ భవన్‌లో కేసీఆర్ అధ్యక్షతన పార్టీ విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశమైంది. ఈ సందర్భంగా పార్టీ సభ్యత్వ నమోదు, సిల్వర్ జూబ్లీ వేడుకలు, పార్టీ సంస్థాగత ఎన్నికలపై చర్చించారు. పార్టీ సిల్వర్‌జూబ్లీ వేడుకలను ఘనంగా నిర్వహించాలని కేసీఆర్ నిర్ణయించారు. ఏడాది పొడవునా ఘనంగా సిల్వర్ జూబ్లీ వేడుకలను నిర్వహించాలని శ్రేణులకు సూచించారు. అలాగే, పార్టీ కమిటీలు వేయాలని నిర్ణయించిన కేసీఆర్.. కమిటీలకు ఇన్‌చార్జ్‌గా హరీశ్‌రావుకు బాధ్యతలు అప్పగించారు. త్వరలోనే మహిళా కమిటీలను ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ఏప్రిల్ పదో తేదీ నుంచి బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉంటుందని.. ప్రతి జిల్లా కేంద్రంలో పార్టీ సభ్యత్వ నమోదు కొనసాగుతుందన్నారు. అనుబంధ సంఘాల పటిష్టత కోసం సీనియర్ నేతలతో సబ్ కమిటీలు వేయనున్నట్లు తెలిపారు. అదే నెల 10న పార్టీ ప్రతినిధుల సభ ఉంటుందని చెప్పారు.

శ్రీశైల మల్లన్న క్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు షురూ..!

చట్టం, శ్రీశైలం : ప్రముఖ జ్యోతిర్లింగం, శక్తిపీఠ క్షేత్రమైన శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉదయం ఆలయ ప్రాంగణంలో యాగశాల ప్రవేశంతో ఉత్సవాలు మొదలయ్యాయి. ఈవో శ్రీనివాసరావు దంపతులు, సంబంధిత అధికారులు, అర్చకులు, వేదపండితులు సంప్రదాయబద్ధంగా ఆలయ ప్రాంగణంలోనికి స్వామివార్ల యాగప్రవేశం చేశారు. అనంతరం చతుర్వేదపారాయణలు, వేదస్వస్తి కార్యక్రమాలు నిర్వహించారు. ఆ తర్వాత లోక క్షేమాన్ని కాంక్షిస్తూ బ్రహ్మోత్సవ సంకల్పాన్ని పఠించారు.

థర్డ్ క్లాస్ నా కొడుకువి.. టీటీడీ బోర్డు సభ్యుడి పై బూతు పురాణం..

చట్టం: తిరుమలలో టీటీడీ పాలక మండలి సభ్యుడు నరేశ్‌కుమార్ రెచ్చిపోయాడు. శ్రీవారి సన్నిధిలోనే టీటీడీ ఉద్యోగిపై బూతులతో విరుచుకుపడ్డారు. మహాద్వారం తలుపులు తీయనందుకు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనికి సంబంధించి ఓ వీడియో వైరల్‌గా మారింది. వీఐపీ బ్రేక్ దర్శనం సమయంలో టీటీడీ బోర్డు సభ్యుడు నరేశ్‌కుమార్ మంగళవారం ఉదయం శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం తమ వారితో కలిసి మహాద్వారం వద్దకు చేరుకున్నారు. అప్పుడే బోర్డు మెంబర్ పక్కనే ఉన్న ఓ వ్యక్తి మహాద్వారం తలుపులు టీటీడీ ఉద్యోగి బాలాజీని సూచించారు. ఈవో, అడిషనల్ ఈవో ఆదేశాల మేరకు మహాద్వారం గేటు నుంచి ఎవరినీ పంపడం లేదని, ఉన్నతాధికారులు ఆదేశిస్తేనే తలుపులు తీస్తానని బదులిచ్చాడు. మీరేమైనా అడగాలంటే వారినే అడగాలని సూచించారు. టీటీడీ ఉద్యోగి బాలాజీ చెప్పిన మాటలతో సహనం కోల్పోయిన బోర్డు సభ్యుడు నరేశ్ కుమార్ థర్డ్ క్లాస్ నా కొడుకువి, నిన్ను ఇక్కడ పెట్టిందెవరు, ఏమనుకుంటున్నావు? ఎవరితో ఎలా ప్రవర్తించాలో తెలియదా? ఏయ్ ముందు నువ్వు బయటకు పో అంటూ ఉద్యోగిని బూతులు తిట్టాడు. అయితే అక్కడికి వచ్చిన టీటీడీ వీజీవో సర్దిచెప్పడంతో సమస్య సద్దుమణిగింది.

ప్రభుత్వ ఆఫీసులకు సొంత భవనాలు కరువు

చట్టం: మంథని: అసెంబ్లీ నియోజకవర్గ, రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఉన్న మంథనిలో పలు ప్రభుత్వ శాఖలకు ఏళ్ళ తరబడి సొంత భవనాలు లేకుండా పోయాయి. వివిధ ప్రభుత్వ శాఖల కార్యాలయాల నిర్వాహణను మంథనిలోని ఇతర ప్రభుత్వ శాఖల ఆఫీసుల్లో, పలు గెస్ట్ హౌజ్‌ల్లో, అద్దె భవనాల్లో కొనసాగిస్తున్నారు. పలు కీలక శాఖలకు చెందిన కార్యాలయాలకు సొంత భవనాలు లేక అరకొర వసతులతో ఇటు ఉద్యోగులు, అటు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

నేర రహిత సమాజమే ధ్యేయం

- నేర శాతం తగ్గింపుకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలి
- మహబూబాబాద్ ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపిఎస్

చట్టం, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి: నేరశాతం తగ్గింపుకు జిల్లాలోని పోలీసు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని, జిల్లా ను నేర రహిత జిల్లాగా మార్చడమే పోలీసుల లక్ష్యమని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుదీర్ రామ్నాథ్ కేకన్ పేర్కొన్నారు.. బుధవారం నాడు జిల్లా పరిధిలోని పోలీస్ అధికారులతో మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ కాన్ఫరెన్స్ హాల్ లో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సంబంధిత పోలీస్ స్టేషన్ లా వారీగా నేర నియంత్రణ, కేసుల విచారణ తీరు, శాంతి భద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న ప్రత్యేక చర్యల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో వారికి ఎదురవుతున్న సమస్యలను కూలంకషంగా తెలుసుకుని వాటి పరిష్కారానికి పలు విలువైన సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ డిఎస్పీలు తప్పకుండా తమ పరిధిలో ఉన్న స్టేషన్లను సందర్శించి, వారి పనితీరు సమీక్షించాలని , తమ స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించుకుని వాటి ప్రకారం నేర నియంత్రణకు కృషి చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఇరవై నాలుగు గంటల పెట్రోలింగ్ గస్తీ ఉండాలని అన్నారు.రోజువారీ పెట్రోలింగ్ ను మరింత సమర్ధవంతంగా నిర్వహించాలని, వీలైనంత తక్కువ సమయంలో బాధితుల వద్దకు చేరుకోవాలని సూచించారు. నేరస్తులను పట్టుకోవటంలో, నేరపరిశోధనలో, సాంకేతిక ఆధారాలను మరియు సీసీటీవీ కెమెరాలను ఉపయోగించుకోవాలని అధికారులకు సూచించారు. అంతర్రాష్ట్ర దొంగల ముఠాలను వెంటాడి పట్టుకోవాలని, పాత నేరస్తుల కదలికల మీద నిఘా వేసి ఉంచాలని, వారు మళ్ళీ నేరాలకు పాల్పడకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పోలీసులు తమ విధి నిర్వహణలో పారదర్శకంగా, నిజాయితీగా, జవాబుదారీతనంతో ఉండాలని పేర్కొన్నారు. ప్రజా సమస్యలు తెలుసుకోవటానికి ప్రజలతో మమేకమై పని చేయాలని, విజిబుల్ పోలీసింగ్ కు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని, ఫుట్ పెట్రోలింగ్ ను మరింత ముమ్మరంగా చేయాలని సూచించారు. నూతన నేర న్యాయ చట్టాల గురించి అధికారులు, సిబ్బంది సంపూర్ణ పరిజ్ఞానం కలిగి ఉండాలని, చట్ట పరిధిలోనే పని చేయాలని, దర్యాప్తు నిబంధనలకు అనుగుణంగా నేర పరిశోధన జరగాలని, గరిష్ట శిక్షా రేటు సాధించేలా కృషి చేయాలని సూచించారు. మహిళా సంరక్షణ కోసం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, షీ టీమ్స్ బృందాలను మరింత బలోపేతం చేయాలని పేర్కొన్నారు. గంజాయి సరఫరా మరియు వినియోగం మీద ఉక్కుపాదం మోపాలని, యువత మత్తు పదార్థాల బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.

బండి సంజయ్ ఆధ్వర్యంలో శివాజీ జయంతి

చట్టం, కోరుట్ల: కరీంనగర్ జిల్లా కేంద్రంలో కరీంనగర్ పట్టణంలోని బండి సంజయ్ కుమార్ కార్యాలయంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్, కామారెడ్డి బీజేపీ ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణ రెడ్డి లతో కలిసి హిందూ హృదయ సామ్రాట్ శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని ఛత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ వారితోపాటు బీజేపీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు సంజీవ రెడ్డి, బీజేపీ, బీజేవైఎం వివిధ మోర్చాల నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి

చట్టం, నారాయణఖేడ్: సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండలం తడ్కుల్ గ్రామంలో ఛత్రపతి శివాజీ జయంతిని గ్రామ చుట్టూ ప్రక్కల నుండి యువత యువజన సంఘాలు పెద్దలు యువకులు ఆధ్వర్యంలో ఘనంగా జరుపున్నారు.తదనంతరం తెలుగు భజనలో ఛత్రపతి శివాజీ మహారాజ్ పాఠాలను పడుతూ భజన యువకులు కార్యక్రమం నిర్వహించారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ యొక్క చరిత్రను చైతన్య మహారాజ్ వివరించారు. అనంతరం భక్త జనులందరికి అన్నప్రసాద వితరణ చేసారు. అనంతరం శోభ యాత్ర నిర్వహించారు. శోభాయాత్రలో ఛత్రపతి శివాజీ మహారాజ్ కి జై అంటూ యువకులు నినాదలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ భక్తులు చుట్టూ ప్రక్కల గ్రామ యువకులు పాల్గొన్నారు.

ఘనంగా శివాజీ మహారాజ్ జయంతి

చట్టం, బీర్కూర్ : బీర్కూరు మండల కేంద్రం తో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో హిందూ సామ్రాట్ ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.గ్రామస్తులకు మిఠాయిలను పంచిపెట్టి సంబరాలు చేసుకున్నారు. యువత ఆయనను స్ఫూర్తిగా తీసుకొని ఆదర్శంగా నిలవాలని సూచించారు.ఛత్రపతి శివాజీ మహారాజ్ ఆశయాలను దేశానికి చాటు చెప్పాలని పిలుపునిచ్చారు.దేశం కోసం,ధర్మం కోసం ఆయన చేసిన సాహసాలను గుర్తు చేశారు.ఆయన సేవలు ప్రపంచానికి ఆదర్శమన్నారు.ప్రతి గ్రామంలో శివాజీ మహారాజ్ విగ్రహాన్ని నెలకొల్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువకులు శశికాంత్, చంద్రకాంత్, వడ్ల బసవరాజ్, తరుణ్, అనిల్, ధర్మతేజ, బీరుగొండ సుజిత్ పటేల్ గజేందర్, బాలకృష్ణ యువకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

జోరుగా కాంగ్రెస్ శ్రేణుల ప్రచారం

చట్టం, బీర్కూర్ : బీర్కూరు మండలం లోని కిష్టాపూర్ గ్రామంలో సీఎం రేవంత్ రెడ్డి మరియు బాన్సువాడ నియోజకవర్గ ఇన్చార్జ్ ఏనుగు రవీందర్ రెడ్డి సూచనల మేరకు కాంగ్రెస్ పార్టీ తరపున కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి ని గెలిపించాలని ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ శ్రేణులు జోరుగా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షులు పోగు పాండు మరియు కిష్టాపూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు అయినాల సాయిలు,మాజీ సర్పంచ్ పర్సు గంగాధర్,గోపాల్,కృష్ణారెడ్డి,సాయిలు,రామచందర్,తోట మానిక్, పుల్లారి గంగాధర్,సాయ గౌడ్, కల్ల సాయి కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్ఎస్ఎస్, బీజేపీ ఫాసిజాన్ని ప్రతిఘటిద్దాం

చట్టం, కొత్తగూడ : దేశంలో ప్రజాస్వామ్యం లౌకికవాదం పిడరలిజంలకై ప్రతి ఒక్కరూ పోరాడాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ కొత్తగూడ, గంగారం సంయుక్త మండలాల సహాయ కార్యదర్శి ల్యాదల్ల రాజు పిలుపునిచ్చారు. బుధవారం చలో ఢిల్లీ కార్యక్రమం పిలుపులో భాగంగా కొత్తగూడ మండల కేంద్రంలో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ల్యాదల్ల రాజు మాట్లాడుతూ ఈ సంవత్సరం బడ్జెట్ కేటాయింపులో కేంద్రం కార్పొరేట్ శక్తులకు పెట్టుబడిదారులకు అనుగుణంగా బడ్జెట్ కేటాయించడం జరిగిందని ఉపాధి కల్పనపై, కనీసం రైతులకు మద్దతు ధరపై బడ్జెట్ కేటాయించకపోవడం చాలా బాధాకరమన్నారు. సామాన్య ప్రజల కొనుగోలు శక్తిని పెంచే విధంగా రైతు రుణమాపిపై దృష్టి పెట్టకుండా ఆదాని, అంబానీ లాంటి అనేకమంది కార్పొరేట్ దొంగలకు లాభాలు చేకూర్చే విధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరించడం విడ్డూరమన్నారు. దేశంలో నెలకొన్న కార్పొరేట్, మతోన్మాద ఆర్ఎస్ఎస్, బిజెపి పాసిజాన్ని అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా ఉద్యమించి ఒంటరిని చేసి తరిమికొట్టాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సంయుక్త మండల నాయకులు కంగాల పాపన్న, రాజబోయిన రాజు, అప్పారావు, లచ్చిరాం తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనాల కేసులో పోలీసుల పురోగతి

చట్టం ఆర్మూర్: నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ నియోజకవర్గంలోనే హాట్ టాపిక్ గా మారిన ద్విచక్ర వాహనాల కేసులో ఆర్మూర్ పోలీసులు పురోగతిని సాధించి 9 మంది నేరస్తులను అరెస్టు చేసి 27 ద్విచక్ర వాహనాలను స్వాధీన పరచుకున్నారు. ఈ మేరకు బుధవారం రోజు ఆర్మూర్ పట్టణ కేంద్రంలో గల పోలీస్ స్టేషన్ లో ఏసిపి వెంకటేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనాల కేసులో ఎటువంటి రాజకీయ ప్రమేయం లేదని సులభంగా డబ్బులు సంపాదించాలన్న దురుద్దేశంతోనే షాహిద్ అలీ, అతని స్నేహితుడు కలిసి అడ్రస్ ప్రూఫ్ సరిగా లేని వ్యక్తుల యొక్క ఐడి కార్డులను సృష్టించి వాటి ద్వారా హైదరాబాదులోని ఓమర్, యొక్క బైక్ షోరూంలో అతనే డౌన్ పేమెంట్ కట్టి హీరోఫిన్ కార్ప్ లిమిటెడ్ ఫైనాన్స్ ద్వారా లోన్లు తీసుకొని హీరో కంపెనీకి చెందిన బైకులను కొనుగోలు చేసి అతను ఒకటి రెండు ఇన్స్టాల్మెంట్లు కట్టి ఫైనాన్స్ కంపెనీ వారిని మోసం చెయ్యడమే కాకుండా గ్రామాలలో తను ఏజెంట్లను ఏర్పాటు చేసుకొని తక్కువ ధరకే వాహనాలను అమ్మడం జరిగిందని తెలిపారు. ఆర్మూర్ నియోజకవర్గంలో కల్లెం యోగేష్, బంటు ప్రశాంత్, కొమ్ముల వెంకట్, తేనేటి నరేష్, తాటిపల్లి శ్రీకాంత్, అనే వ్యక్తులు ఏజెంట్లుగా వ్యవహరించి వాహనాలను వివిధ గ్రామాలలోని వ్యక్తులకు అమ్మడం జరిగిందన్నారు. త్వరలోనే మరికొన్ని వాహనాలను కూడా రికవరీ చేయనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ హౌస్ ఆఫీసర్ సిఐపి సత్యనారాయణ గౌడ్, ఎస్సైలు వై.ఇంద్రకరణ్ రెడ్డి, టి. గోవింద్, ఎస్. మహేష్, క్రైమ్ పార్టీ సిబ్బంది, పోలీసులు, పాల్గొన్నారు.

మహిళలకు చట్టాలపై అవగాహన

చట్టం, రాజంపేట: మండలంలో సఖి వన్ స్టాప్ సెంటర్ మరియు డిస్ట్రిక్ లీగల్ సర్వీస్ అథారిటీ వారి సంయుక్త ఆధ్వర్యంలో స్త్రీలకు చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యంగా ముఖ్య అతిథిగా సీనియర్ సివిల్ జడ్జ్ మరియు డి ఎల్ ఎస్ ఎ సెక్రటరీ నాగరాణి మేడం హాజరయ్యారు. ముఖ్యంగా ఈ కార్యక్రమానికి హాజరైన అధికారులు స్త్రీలు ఎదుర్కొంటున్న గృహింస ను గురించి వివరిస్తూ స్త్రీలు హింస ల నుండి రక్షణ కల్పించడం కోసమో సఖి కేంద్రము 5 రకాల సేవలను అందిస్తుందని అందులో ముఖ్యంగా సమస్యతో ఉన్న మహిళకు సైకో సోషల్ కౌన్సిలింగ్ , న్యాయ సేవ సలహాలు , పోలీస్ సహకారము, వైద్య సహాయం కూడా అందజేస్తామని వివరించడం జరిగింది. అంతే గాకుండా సమస్య తీవ్రతను బట్టి సమస్య పరిష్కారంలో భాగంగా సఖి సెంటర్లో సహకారం కోరితే ఐదు రోజులు షెల్టర్ ఉంచుకొని వారికి కావలసిన వసతి సదుపాయాలు అన్నీ కూడా కల్పించడం జరుగుతుంది. స్త్రీలకు ఎలాంటి సమస్య ఎదురైనా 181 కి ఫోన్ చేస్తే మీ వద్దకే వాహనము ద్వారా వచ్చి మీకు రక్షణ కల్పిస్తారని తెలియచేయడం జరిగింది . స్త్రీలు బాలబాలికలు మరియు గర్భస్థ శిశువును ఉద్దేశించి వారికి ఉన్న చట్టాలను క్లుప్తంగా వివరించారు. మరియు గ్రామీణ స్త్రీలు పనిచేసే చోట ఏదైనా ఎవరి నుండి ఐనా లైంగిక హింస ఎదుర్కొంటే కనుక వారి నుండి రక్షణ కల్పించడానికి జిల్లా స్థాయిలో లోకల్ కంప్లైంట్స్ కమిటీ ఉంది అని ఆ కమిటీ కి సమస్య వివరించడం వల్ల వారు సమస్య నుండి బయటపడే అవకాశం కల్పిస్తారు అని తెలియజేశారు. ఆ కమిటీని చేరడానికి 181 కి కాల్ చేస్తే తగిన సహకారము అందుతుందని వివరించడం జరిగింది . ఈ కార్యక్రమంలో సఖి సెంటర్ యొక్క పోస్టర్ మరియు భేటీ బచావో బేటి పడావో యొక్క పోస్టర్లను ఆవిష్కరించడం జరిగింది సఖి కేంద్రం నిర్వాహకారాలు భారతి ,గవర్నమెంట్ హాస్పిటల్ సూపరెండెంట్ ఫరీదా , మహిళా శిశు సంక్షేమ శాఖ CDPO , రాజంపేట ఎస్సై పుష్ప రాజు , ఏపిఎం సాయన్న , డిస్ట్రిక్ మహిళా సాధికారిక కోఆర్డినేటర్ శిరీష , మెడికల్ డిపార్ట్మెంట్ సుభాషిణి వీరితోపాటు 150 మంది మహిళలు కూడా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం రాజంపేట మండలంలో కొండాపూర్ విలేజ్ రైతు వేదికలో నిర్వహించడం జరిగింది.

అంతర్ జిల్లా దొంగలు అరెస్టు

చట్టం, కోరుట్ల: జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గం మేట్ పల్లి జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, మేట్ పల్లి డిఎస్పీ అడ్లూరి రాములు పర్యవేక్షణలో, మేట్ పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏ నిరంజన్ రెడ్డి నేతృత్వంలో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. బృందం సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నిందితులని గుర్తించింది 18022025 మధ్యాహ్నం 2:30 గంటల సమయంలో మల్లాపూర్ సబ్ ఇన్స్పెక్టర్ కే రాజు తన సిబ్బందితో కలిసి ముత్యంపేట గ్రామ శివారులోని షుగర్ ఫ్యాక్టరీ సమీపంలో వాహనాల తనిఖీ చేస్తుండగా, మోటార్ సైకిల్ పై వస్తున్న నిందుతుడిని అనుమానస్పదస్థితిలో అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నిందితుడు దొంగతనాలు చేస్తున్నట్లు ఒప్పుకున్నాడు. ఈ అంతర్ జిల్లా గజదొంగను చాకచక్యంగా పట్టుకున్న మేట్ పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏ నిరంజన్ రెడ్డి, మల్లాపూర్ సబ్ ఇన్స్పెక్టర్ కే రాజు, వారి సిబ్బందిని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, మేట్ పల్లి డిఎస్పీ అడ్లూరి రాములు ప్రత్యేకంగా అభినందించారు.

ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి

చట్టం రెంజల్ : రెంజల్ మండల కేంద్రంలో బుధవారం హిందూ సామ్రాట్ ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహం, చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. గ్రామస్తులకు మిఠాయిలను పంచిపెట్టి సంబరాలు చేసుకున్నారు. యువత ఆయనను స్ఫూర్తిగా తీసుకొని ఆదర్శంగా నిలవాలని సూచించారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ ఆశయాలను దేశానికి చాటు చెప్పాలని పిలుపునిచ్చారు. దేశం కోసం, ధర్మం కోసం ఆయన చేసిన సాహసాలను గుర్తు చేశారు. ఆయన సేవలు ప్రపంచానికి ఆదర్శమన్నారు. ప్రతి గ్రామంలో శివాజీ మహారాజ్ విగ్రహాన్ని నెలకొల్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ మర్ల రమేష్ కుమార్, మెట్టు రంజిత్ కుమార్, ఇర్ల రాజు, గాలిపల్లి శ్రీనివాస్, అసాని అనిల్, కుర్మే శ్రీనివాస్, లక్ష్మణ్ గౌడ్, రాఖి ఏనుగంటి నవీన్, దుద్దుల కళ్యాణ్, నవీన్, మల్లెపూల రఘు, యువకులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సబ్ కలెక్టర్ విస్తృత పర్యటన..

చట్టం బీర్కూర్ : బీర్కూర్ మండల కేంద్రంలో సబ్ కలెక్టర్ కిరణ్మయి సుడిగాలి విస్తృత పర్యటన చేశారు. ఇందులో బీర్కూర్ గ్రామ శివారులోని తిమ్మా పూర్ గ్రామంలో గల తెలంగాణ తిరుపతి దేవస్థానం దర్శించుకొనీ మొదట బిర్కూరు గ్రామ పంచాయతీ అవెన్యూ ప్లాంటేషన్ ను సందర్శించి ట్యాంకర్ ద్వారా మొక్కలకు నీళ్ళు పోయడాన్ని పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రమును సందర్శించారు. PHC కేంద్రమును సందర్శించి రోగులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. KGBV స్కూల్ ను సందర్శించి పిల్లలతో మాట్లాడి పలు సూచనలు చేశారు. విద్యుత్ సబ్ స్టేషన్ ను సందర్శించి వేసవి కాలములో కరెంట్ కు అంతరాయం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి అని సిబ్బందికి సూచించారు. వేసవి కాలములో నీటి సరఫరా అంతరాయం కలగకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకొని పలు సూచనలు చేశారు. అనంతరం మండల స్పెషల్ ఆఫీసర్, MPDO, MRO, MPO, MPSO, AE RWS మండల అధికారులతో మాట్లాడి పలు సూచనలు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శివాజీ జయంతి వేడుకలు

చట్టం, బాసర: బాసరలో ఘనంగా ఛత్రపతి శివాజీ 395 వ జయంతి వేడుకలు మండల కేంద్రం మరాఠా సంఘ నాయకులు నిర్వహించారు. బుధవారం సామ్రాట్ చత్రపతి శివాజీ జయంతి వేడుకలు శుభ సందర్భంగా అంగరంగ వైభవంగా వేడుకలు నిర్వహించగా ఆనందోత్సవంలో మహారాష్ట్ర సాంప్రదాయ ప్రకారం దుస్తులను ధరించి వేడుకలు చేపట్టారు. స్థానిక శివాజీ చౌక్ వద్ద వీర శివాజీ చిత్ర పఠానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం టపాకాయలు పేల్చి స్వీట్లు పంచిన గ్రామస్తులు, మరాఠా సంఘం నాయకులు, గ్రామస్తులు భగవా ధ్వజారోహణ కార్యక్రమం నిర్వహించారు. అంతకుముందు చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకల శుభ సందర్భంగా రైల్వే స్టేషన్ సమీపాన ఉన్న విగ్రహం వద్ద ముందుగా చిత్రపటానికి పూలమాలలు సమర్పించి టెంకాయలు కోరుతూ ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మరాఠా సంఘం అధ్యక్షులు మారుతి పటేల్, బీజేపీ మండల అధ్యక్షుడు పుట్నాల సాయినాథ్ పటేల్, మరాఠ సంఘం ఉపాధ్యక్షుడు జ్ఞాని పటేల్, మాజీ సర్పంచ్ లు దయాల లక్ష్మణ్ రావు, సతీశ్వర రావ్, గుణాజీ గంగాధర్, బత్తిరి ప్రసాద్, యోగేశ్వర్ దేశాయ్, రాజు దేశాయ్, శ్రీను పటేల్, గణేష్ నారాయణ పటేల్ జాదవ్, ఆనంద్ ఇతర మరాఠా సంఘం సభ్యులు పాల్గొన్నారు

వే బిల్లులతో ఇసుక తరలించాలి

చట్టం, రాజన్న సిరిసిల్ల ప్రతినిధి : ప్రభుత్వ ఇసుక రీచ్ ల నుంచి అన్ని పత్రాలను వెంట పెట్టుకొని ఇసుకను తరలించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించారు. వేములవాడ లో ఇసుక తరలిస్తున్న ఓ ట్రాక్టర్ ను ఆపి వే బిల్లు, డ్రైవింగ్ లైసెన్స్ ఇతర పత్రాలను తనిఖీ చేశారు. అక్రమంగా ఇసుక తరలించే వాహనాలు సీజ్ చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ఇసుక తరలించాలని కలెక్టర్ సూచించారు.

బాన్సువాడకు తరలిన కాంగ్రెస్ నేతలు

చట్టం, బీర్కూర్ : బీర్కూరు మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లోని ముఖ్య నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు బాన్సువాడలోని ఎస్ఎంబి ఫంక్షన్ హాల్ లో జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహ సమావేశానికి ముఖ్య నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు బాన్సువాడకు తరలి వెళ్లారు. తరలి వెళ్లిన వారిలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ యమ రాములు, బీర్కూరు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు,మాజీ ఎంపీపీ రఘు, సానెపు గంగారం, శశికాంత్, లాయక్ మన్నన్,ఆరిఫ్,కొరిమి రఘు, లాడగం గంగాధర్, సాయికుమార్, దామరంచ హైమద్ ముఖ్య నాయకులు యువ నాయకులు తదితరులు ఉన్నారు.

విజేతలకు బహుమతుల ప్రదానం

చట్టం, సిద్దిపేట ప్రతినిధి : సిద్దిపేటలోని లఘు క్రీడ మైదానంలో నెహ్రూ యువ కేంద్ర సహకారంతో వాలీబాల్ యూత్ అసోసియేషన్ ముషీద్గడ ఆధ్వర్యంలో మంగళం వారం, బుధవారం రోజున జరిగిన టువంటి జిల్లాస్థాయి వాలీబాల్ ఫుట్బాల్ కబడ్డీ బ్యాట్మింటన్ క్రీడలు ముగిశాయి. ఇందులో గెలుపొందిన విజేతలకు పాఠశాల క్రీడా సమాఖ్య కార్యదర్శి సౌందర్య చేతుల మీదుగా వాలీబాల్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు గుండి దాసు, ఉపాధ్యక్షులు గుండి నాగేందర్, ప్రధాన కార్యదర్శి గుండి ప్రవీణ్ ఫుట్బాల్, కార్యదర్శి అక్బర్ నవాబ్ బహుమతులు అందించారు. వాలీబాల్లో మొదటి స్థానం వాలీబాల్ యూత్ అసోసియేషన్ ముషత్ గడ్డ, ద్వితీయ స్థానం అమ్మదిపూర్ వాలీబాల్ యూత్ క్లబ్ ఫుట్బాల్ లో మొదటి స్థానం ఆల్ నర్స్ ఎలెవన్ ద్వితీయ స్థానం వికాస్ హై స్కూల్ కబడ్డీలో మొదటి స్థానం హనుమాన్ నగర్ కబడ్డీ యూత్ క్లబ్ ద్వితీయ స్థానం కాన్గల్ యూత్ క్లబ్ బ్యాట్మింటన్ పురుషుల విభాగంలో వెంకటేష్ అరవింద్ సిద్దిపేట మొదటి స్థానం మహిళల విభాగంలో నికిత వైష్ణవి సిద్దిపేట మొదటి స్థానం సాధించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వ్యాయామ, ఉపాధ్యాయులు శ్రీనివాస్, లక్ష్మీనారాయణ బాబు, లక్ష్మణ్, లతీఫ్, దేవరాజ్, హరి బ్రహ్మం, కనుకయ్య, ఎన్వికె వాలంటీర్స్ వాలీబాల్ యూత్ అసోసియేషన్ తదితరులు పాల్గొన్నారు.

చట్టం
సంపూర్ణ స్వతంత్ర వార్తా పత్రిక

రంజాన్ మాసంలో విద్యుత్ అంతరాయం లేకుండా చూడండి

చట్టం ఆర్మూర్:ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని విద్యుత్ శాఖ డీఈ కార్యాలయంలో ఎంఐఎం పార్టీ పట్టణ అధ్యక్షుడు జహీర్ అలీ ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ ఏడిఈ కృష్ణ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, రంజాన్ మాసం ప్రారంభం కానున్న దృశ్య విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని, ముస్లిం సోదరులకు రంజాన్ మాసం ఎంతో పవిత్రమైందని అన్నారు. రంజాన్ మాసంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలిగించవద్దని, ఏమైనా మరమ్మతులు ఉన్నట్టయితే ముందే చేసుకొని ఎలాంటి అంతరాయం లేకుండా చూడాలని విద్యుత్ శాఖ అధికారులను కోరడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ అబ్దుల్ ఖలీక్, జాయింట్ సెక్రెటరీ మొహమ్మద్ జావిద్, జాయింట్ సెక్రెటరీ నిజాముద్దీన్, యూత్ ప్రెసిడెంట్ సుమైర్ బాలాల, మహమ్మద్ హర్షద్, మొహమ్మద్ వాహియుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

హిందూ హృదయ సామ్రాట్ ఛత్రపతి శివాజీ

- బిజెపి ఆధ్వర్యంలో 395జయంతి ఉత్సవాలు

చట్టం కోరుట్ల : జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పట్టణ శాఖ అధ్యక్షులు బింగి వెంకటేష్ సారథ్యంలో హిందూ హృదయ సామ్రాట్ ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతోత్సవాలు నిర్వహించారు. హిందూ సమాజాన్ని కాపాడే ఓక లక్ష్యంగా మొగల్ కాలంలో యుద్ధం చేసిన ఛత్రపతి శివాజీ జయంతి జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బీజేపీ జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు, నియోజకవర్గ ఎమ్మెల్సీ కన్వీనర్ సుధవేణి మహేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఇట్యాల నవీన్ కుమార్, చెట్లపల్లి సాగర్, జిల్లా నాయకులు ఇందూరి తిరుమల వాసు, మాజీ పట్టణ అధ్యక్షులు చిరుమల్ల ధనుంజయ్, చరణ్, పెండెం గణేష్, గిన్నెల శ్రీకాంత్, ముల్క ఆంజనేయులు, గుద్దేటి రాజేందర్, చెట్ పల్లి ఓంప్రకాష్, బీజేవైఎం కాలాల సాయిచంద్, నేమురి విజయ్, ధమ్మా సంతోష్, మ్యాకల గణేష్, దామ శ్రవణ్, కైరకొండ రాజేశం, వాసం లోకేష్, సంతోష్, రుత్తే అజయ్, హిందూ బంధువులు, విహెచ్ పీ, భజరంగ్ దళ్, ఏబీవిపి నాయకులు, బీజేపీ కోరుట్ల పట్టణ అధ్యక్షులు, శక్తి కేంద్రం ఇంచార్జీలు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల స్పోర్ట్స్ డే, వార్షికోత్సవం

చట్టం ఆర్మూర్:ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వనజ ఆధ్వర్యంలో బుధవారం రోజు స్పోర్ట్స్ డే, పాఠశాల వార్షికోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా విద్యా శాఖ అధికారి అశోక్, మున్సిపల్ కమిషనర్ రాజు హజరయ్యారు. వారు మాట్లాడుతూ విద్యార్థులు శ్రద్ధగా చదువుకొని మంచి మార్కులు సాధించాలని సూచించారు. విద్యార్థులకు నిర్వహించిన క్రీడా పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇంటర్ సీనియర్ విద్యార్థులకు వీడ్కోలు పార్టీ

చట్టం ఆర్మూర్:ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని మోడల్ స్కూల్, కళాశాల లో బుధవారం రోజు ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు మొదటి సంవత్సరం విద్యార్థులు వీడ్కోలు పార్టీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు బహుమతులను అందజేశారు. విద్యార్థులు వారి వారి అనుభవాలను కళాశాలతో వారికి ఉన్న అనుబంధాన్ని వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్యామ్, ఉపాధ్యాయ బృందం కరణ్, భారతి, లక్ష్మికాంత్, సంధ్యారాణి, వందన, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.లత, కోశాధికారిగా పైక్ జూలేక లను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మ్యాకల పర్శరాములు మాట్లాడుతూ..బీసీ హక్కుల కోసం గ్రామాలలో మహిళా దే ముఖ్య పాత్రగా ఉండాలని తగు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బిళ్ళ వెంకట్రాములు, వీర్నపెల్లి మండల అధ్యక్షులు పరుమల మల్లేశం యాదవ్, వేములవాడ రూరల్ మహిళా అధ్యక్షురాలు పండుగ గంగా, యెల్లారెడ్డిపేట మండల అధ్యక్షురాలు భాద పొసవ్వ, వేములవాడ అర్బన్ కార్యదర్శి సుమ, తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

పది పరీక్షలకు సిద్ధంగా ఉండాలి

చట్టం ఆర్మూర్:పది పరీక్షలకు పిల్లలను సంసిద్ధులను చేయాలని డి ఈ ఓ అశోక్ అన్నారు. బుధవారం రోజు ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన స్పోర్ట్స్ డే వార్షికోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ, వచ్చే నెలలో రానున్న పదవ తరగతి పరీక్షలకు విద్యార్థులు సిద్ధంగా ఉండాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు మార్చి 21 నుండి ఏప్రిల్ 4 వరకు, ఇప్పటికే పిల్లలకు ప్రీ ఫైనల్ టెస్టులు రెండు గ్రాండ్ టెస్ట్ లు నిర్వహించడం జరిగిందన్నారు. ఏ విద్యార్థి ఫెయిల్ కాకుండా అందరూ చక్కగా చదువుకొని ఉత్తీర్ణులు కావాలని అన్నారు. దీనికిగాను అన్ని పకడ్బందీ చర్యలను తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఈ సంవత్సరం 100% రిజల్ట్ రావాలని దృఢ్వథంతో పనిచేస్తున్నామన్నారు. ఈ సంవత్సరం పిల్లలకు స్నాక్స్ ను కూడా అందజేయడం జరుగుతుంది ప్రభుత్వం ఆదేశాలను జారీ చేసింది ప్రతి విద్యార్థికి 15 రూపాయల స్నాక్స్ ను అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వనజ, కాంప్లెక్స్ హెచ్ఎం లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు. ఎండి.జహంగీర్, కరెడ్ల మల్లారెడ్డి, కోడె శ్రీనివాస్, ఆంజనేయులు, నరేంద్ర చారి, పోతారం సతీష్, సంజీవ్, మనీష్, వసంత్, శ్రావణ్ కుమార్, శ్రీకాంత్, మహేష్, వెంకటేష్, అశోక్, దేవేందర్, రాజు, శ్రీనివాస్, ఆనంద్, వంశీ, లక్ష్మణ్, స్వామి, రంజిత్ రాజు టిల్లు తదితరులు పాల్గొన్నారు.

రక్తధాన శిబిరం

చట్టం ఆర్మూర్:ఆర్మూర్ నియోజకవర్గంలోని ఆలూరు మండలం మచ్చర్ల గ్రామంలో బుధవారం రోజు పూలె అంబేద్కర్ యువజన సంఘము అధ్వర్యంలో శత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా రక్తధాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఆర్మూర్ మాజీ మండల అధ్యక్షుడు పస్క నర్సయ్య హాజరై నిర్వాహకులను, రక్తా దాతలను అభినందించి రక్త దానం చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ శివాజీ మనుస్మృతి నిబంధనలు కఠినంగా అమలులో ఉన్న ఆ కాలంలో శూద్రుడై ఉండి శివాజీ ఆయుధం చేపట్టాడన్నారు. జ్ఞాని అయ్యాడు, సర్వమత సహనంతో ప్రజల్ని సమభావంతో ఆదరించాడన్నారు. అంటరాని కులాల వారికి ఆయుధమిచ్చి వారిని సైనికులుగా తీర్చిదిద్దాడన్నారు. తమ రాజకీయ ప్రయోజనాల కోసం ఒక్కోసారి ఒక్కొక్కరిని తమ వారిగా ప్రచారం చేసుకోవడం మన దేశంలో రాష్ట్రంలో కొత్తేమీ కాదు. వారిలో ఛత్రపతి శివాజీ కూడా ఒకరు శివాజీని ముస్లిం ద్వేషిగా చిత్రీకరించింది. అయితే ముస్లింల పట్ల, వారి మతం పట్ల శివాజీ ఎప్పుడూ ద్వేష భావం చూపలేదు అని చరిత్రకారుడు సర్దేశాయి న్యూ హిస్టరీ ఆఫ్ మరాఠాస్ అనే తన పుస్తకంలో రాశారు. సువిశాల సామ్రాజ్యాన్ని స్థాపించడమే శివాజీ ప్రాథమిక లక్ష్యంగా పేర్కొన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పూలె అంబేద్కర్ యువజన సంఘం నాయకులు ప్రాణధార బ్లడ్ బ్యాంకు సిబ్బంది, మచ్చర్ల గ్రామ యువకులురాజు, ప్రసాద్ గౌడ్, జగదీశ్వర్, మహేందర్, మహేష్ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించండి

చట్టం ఆర్మూర్ :ధర్మ సమాజ్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిని మంద జ్యోతికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ విశారదన్ మహరాజ్ పట్టభద్రులైన ఓటర్లను కోరారు. బుధవారం రోజు నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, చట్ట సభల ద్వారా ప్రజలకు మేలైన చట్టాలను రూపొందించాల్సిన లోక్ సభ, శాసన సభలలో ప్రజలకు మేలు చేయాలన్న ప్రజాస్వామ్య భావన సమానత్వ భావన అంతరించిపోతున్న క్రమంలో అదే భారత రాజ్యాంగ అనుసరణీయాల ప్రకారం శాసనమండలి ఏర్పాటైందని అన్నారు. ఇందులో సమర్థులైన విద్యావంతులను మానవతా వాదులను ఎన్నుకోవాల్సిన శాసనమండలి ఎన్నికలలో ఏ మానవతావాదము ప్రజల పట్ల ప్రేమాభిమానాలు లేని వాళ్లను ప్రజలను దోపిడి చేసి సంపాదించిన డబ్బు బలంతో లక్షల కోట్ల రూపాయలతో మళ్ళీ శాసన మండలి ఎన్నికల్లోకి అగ్రకుల రాజకీయ పార్టీలైన కాంగ్రెస్, బిజెపి పార్టీలు పెద్ద పెద్ద గుత్తేదారులు, వ్యాపారస్తులైన రెడ్లకు ఎమ్మెల్సీ అభ్యర్థిత్వాన్ని ఇవ్వడం అత్యంత దారుణమని నిజంగా కాంగ్రెస్, బిజెపి పార్టీలకు చిత్తశుద్ధి ఉంటే వెంటనే వారి అభ్యర్థిత్వాన్ని వెనక్కి తీసుకొని అణగారిన వర్గాల నుంచి ప్రాతినిధ్యం వహించబోతున్న మహిళా మంద జ్యోతికి సంపూర్ణ మద్దతు తెలియజేయాలన్నారు. అప్పుడే సమానత్వ విధానాన్ని అనుసరించినట్లు అవుతుందని అన్నారు. భారత రాజ్యాంగ విలువల ప్రకారం ధర్మ సమాజ్ పార్టీ అనగారిన వర్గాల నుంచి మహిళగా నిలపడం జరిగింది విద్యా, వైద్యాన్ని వ్యాపారం చేసేటోళ్లు ప్రజలందరికీ ప్రభుత్వ ఆధ్వర్యంలో విద్యా వైద్యం అందించడానికి శాసనమండలిలో ఏ రకంగా మాట్లాడుతారని ప్రజలను దోచుకోవడం మాత్రమే తెలిసినోళ్లు చట్టసభల్లో ఏమి ప్రాతినిధ్యం వహిస్తారని అన్నారు. అందుకని విద్యావంతులైన వివేకవంతులైన మానవతవాదులందరూ ప్రజాస్వామిక ప్రేమికులు అయినా పట్టభద్రులు అందరూ మంద జ్యోతి, వరుస సంఖ్య, సీరియల్ నెంబర్ 9 పై మొదటి ప్రాధాన్యత ఓటును వేసి గెలిపించాలని భారత రాజ్యాంగ పరిరక్షణకు పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి, సుమన్, రాష్ట్ర నాయకులు ప్రేమ్ కుమార్, జిల్లా అధ్యక్షులు మహిపాల్, జిల్లా నాయకులు ప్రశాంత్, మురళి, గుర్రం రాజేశ్వర్, వివిధ మండల అధ్యక్షులు ఉమేష్, కైలాష్, నిశాంత్, మహేష్, కిషన్, కాన్నిరాం, పోషయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత కంటి పరీక్షలు

- ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత కంటి పరీక్షలు
- 3 రోజులకు గాను 998 మంది విద్యార్థులకు పరీక్షలు పూర్తి
- కంటి సమస్యలు ఉన్నవారికి ఉచితంగా అద్దాలను పంపిణీ చేస్తాం
- డాక్టర్ విజయలక్ష్మి, డిప్యూటీ డి. ఎం.&హెచ్.ఓ డాక్టర్ శ్రీనివాస్.

చట్టం, షాద్ నగర్ ప్రతినిధి :షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో మూడు రోజులుగా నిర్వహించిన ఉచిత కంటి పరీక్షల కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయలక్ష్మి, డిప్యూటీ డి.ఎం.&హెచ్.ఓ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఇతర వైద్యులు, ఆర్.బి.ఎస్.కె (RBSK) టీములు సక్రియంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యం కంటి చూపులో సమస్యలు ఉన్న విద్యార్థులను గుర్తించి, వారికి ఉచితంగా అద్దాలు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో 3 రోజుల పరీక్షలు నిర్వహించగా మొదటి రోజు 278,రెండో రోజు 350 ,మూడో రోజు 370 , మొత్తం విద్యార్థులు 998 మంది కంటి చూపు పరీక్షలు పూర్తి చేశామని పేర్కొన్నారు. కంటి సమస్యలను గుర్తించి వారికి అవసరమైన కళ్లద్దాలను ఉచితంగా అందిస్తామన్నారు. ఈ కార్యక్రమం తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహించడం జరిగిందన్నారు. విద్యార్థుల ఆరోగ్యం మరియు సంక్షేమాన్ని పెంపొందించడం లక్ష్యంగా ముందుకు సాగుతోంది. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులలో కంటి సమస్యలను తొలి దశలోనే గుర్తించి, వారి జీవన నాణ్యతను మెరుగుపరచడానికి సహాయపడుతుందనీ తెలిపారు. ఆర్.బి.ఎస్.కె టీములు ఆమనగల్, మహేశ్వరం, శంషాబాద్, షాద్ నగర్ డివిజన్‌లకు చెందిన విద్యార్థులను ఆసుపత్రికి తరలించి, పరీక్షలు నిర్వహించి, తిరిగి వారి గ్రామాలకు పంపించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ పుష్పలత, డాక్టర్ సౌజన్య, డాక్టర్ పద్మలత, పి.ఎం.ఓ.ఓ చంద్రశేఖర్, హెల్త్ ఎడ్యుకేటర్ జె.శ్రీనివాసులు, ఇతర వైద్యాధికారులు, ఫార్మసిస్టులు, ఏఎన్ఎంలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ధీరత్వానికి నిలువెత్తు నిదర్శనం చత్రపతి శివాజీ

- వెలిజర్లలో ఘనంగా 395వ శివాజీ జయంతి వేడుకలు

చట్టం, షాద్ నగర్ ప్రతినిధి :చత్రపతి శివాజీ మహారాజ్ ధైర్యసాహసాలు, మంచితనం, ధర్మస్థాపనకై చేసిన పోరాటం నేటి తరాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని గ్రామ యువకులు పేర్కొన్నారు. మహనీయుడి జయంతి సందర్భంగా వెలిజర్లలో ఆయన ప్రతిమకు పుష్పాంజలి ఘటించి, ఘనంగా వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ...భారత జాతి వీరత్వానికి ప్రతీకగా శివాజీ నిలిచారని, దేశం గర్వించే మహనీయుడు అని కొనియాడారు. ఆయన దేశభక్తి, ధైర్య సాహసాలు యువతరానికి దిక్సూచిగా ఉంటాయని తెలిపారు. నవతరానికి స్ఫూర్తినిచ్చే వ్యక్తిత్వం శివాజీదని, ఆయన చేసిన గొప్ప కార్యాలను గుర్తుచేసుకుంటూ నేటి సమాజానికి అందించినప్పుడే నిజమైన ఘన నివాళులుగా అవుతుందని పేర్కొన్నారు. ఆయన చేసిన గొప్ప కార్యాలను గుర్తుచేసుకుంటూ, నేటి సమాజానికి స్ఫూర్తినిచ్చే వ్యక్తిత్వం శివాజీదని కొనియాడారు. ఈ వేడుకల ద్వారా శివాజీ మహారాజ్ జీవితం మరియు సేవలను గౌరవించడం, ఆయన విలువలను నేటి తరానికి అందించడం జరిగింది.శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు కేవలం ఒక సందర్భం కాదు, అది భారతీయులలో దేశభక్తి మరియు ధైర్యాన్ని మరింత పెంపొందించే ఒక అవకాశంమణి, ఆయన జీవితం మరియు సిద్ధాంతాలు నేటికీ తరాలకు స్ఫూర్తిని రగిలిస్తూ... భవిష్యత్ తరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయి.ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు, పెద్దలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొని, శివాజీ మహారాజ్ సేవలను స్మరించుకున్నారు.

అధికారుల నిర్లక్ష్యంతో వేరే వారి ఖాతాలో ఆరు నెలల పింఛన్

చట్టం, మెదక్ ప్రతినిధి : మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గంలోని మాసాయిపేట మండలం కేంద్రంలోని జాతీయ రహదారి ఎన్ హెచ్ 44 హైవే ప్రక్కన కెనరా బ్యాంకులో అధికారుల నిర్లక్ష్యంతో 18 రోజులు బ్యాంకు చుట్టూ తిరుగుతూ బ్యాంకు మేనేజర్ ని బాధితురాలు అడిగినట్లు తెలిపారు. అనంతరం ఆరు నెలలుగా ఆసుపత్రిలో వైద్యం చేసుకుంటున్నా ఒక వృద్ధురాలి ఫోటో మార్చి గుర్తు తెలియని దుండగులు బ్యాంకులో పెన్షన్ డబ్బులు తీసుకెళ్లిన ఘటన మాసాయిపేట మండలంలో చోటుచేసుకుంది. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన శేషు పెంటమ్మ గత కొన్ని రోజులుగా గాంధీ ఆసుపత్రిలో వైద్యం చేసుకుంటుంది ఇదే క్రమంలో కొందరు వ్యక్తులు ఆమె పెన్షన్ బుక్కుపై ఫోటో మార్చి ప్రతినెల పెన్షన్ తీసుకెళ్లినట్టు ఆరోపిస్తుంది. ఈనెల పెన్షన్ కోసం రావడంతో అవినీతి అంశం బయటపడింది. దీంతో బ్యాంక్ అధికారుల చుట్టూ తిరిగిన పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తుంది. బుధవారం బ్యాంకు మేనేజర్ ను మీడియా ప్రశ్నించగా మా బ్యాంకు అధికారుల నిర్లక్ష్యం జరిగిందని మీడియా ముందు అంగీకరించారు. అదేవిధంగా ముందు మెట్లపై బైఠాయించి నిరసన తెలిపింది. తనకు న్యాయం చేయాలంటూ ఆవేదన వ్యక్తం చేసింది ఈ విషయమై బ్యాంకు మేనేజర్ ని సంప్రదించడంతో మా బ్యాంక్ అధికారుల వల్ల మా లోపమే అని అన్నారు విచారణ చేపిస్తానని తిరిగి డబ్బులు చెల్లించే బాధ్యత మా అధికారులదే అని తెలిపారు గత సంవత్సరాల తరబడి చదువు రాని వారికి ఎన్నో మోసాలు జరుగుతున్నాయని చుట్టుపక్కల గ్రామస్తుల బాధితులు తెలుపుతున్నారు. అనంతరం ఫిర్యాదు చేస్తే విచారణ చేపడతామని నిందితులను పట్టుకుంటామని తెలిపారు. బాధితురాలు మాట్లాడుతూ నేను ఫిర్యాదు చేయను మీరే బ్యాంకు వారు నా డబ్బులు దోచుకొని వేరే వారికి ఇస్తున్నారు మీరే విచారణ చేసి నా డబ్బులు నాకు ఇప్పియ్యాలని లేకపోతే ఇక్కడనే మరణిస్తాను అని అన్నారు. అనంతరం బ్యాంక్ అధికారుల నిర్లక్ష్యం వల్లనే తనకు అన్యాయం జరిగిందని శేషు పెంటమ్మ ఆరోపిస్తున్నారు బ్యాంక్ మేనేజర్ నవీన్ రెడ్డి పై బ్యాంక్ సిబ్బంది అధికారులపై చర్యలు తీసుకోవాలని విచారణ చేపట్టి దళిత మహిళను చీటింగ్ చేసి నట్లు డిమాండ్ చేశారు.

గంజాయి వినియోగంపై పోలీసుల పెట్రోలింగ్

చట్టం ఆర్మూర్:నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ నియోజకవర్గంలోని ఆలూర్ మండల కేంద్రంలో ఆర్మూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ గౌడ్, ఆదేశాల మేరకు ఏఎస్ఐ చిన్నయ్య, ఆధ్వర్యంలో బుధవారం రోజు పెట్రోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ చిన్నయ్య మాట్లాడుతూ, గంజాయి వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని, ఇది ఆరోగ్యానికి హానికరమని, చట్టపరంగా నేరమని హెచ్చరించారు. గంజాయి రవాణా, వినియోగంపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. యువత వ్యసనాలకు దూరంగా ఉండాలని, అనుమానాస్పద సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలూర్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముక్కెర విజయ్, పంచాయతీ కార్యదర్శి రాజలింగం, కరాబర్ సంతోష్, కాంగ్రెస్ నాయకులు సంజీవ్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

శిక్షణ తరగతులు

చట్టం ఆర్మూర్:ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని ఆర్టీసీ డిపోలో బుధవారం రోజు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ, ఎమ్.డి. ఆదేశానుసారం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ఆర్టీసి డిపోలలో శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు.
ఈ కార్యక్రమంలో భాగంగా ఆర్మూర్ ఆర్టీసీ డిపోలో కార్యక్రమనికి డిపో మేనేజర్ రవికుమార్, హాజరై డిపో ఉద్యోగస్తులకు డిపోను అభివృద్ధి పథంలో నడిపి ఎక్కువ ఆదాయం సంపదించాలని ప్రజలను ఆర్టీసీ బస్ లను ఆదరించాలని, ఆర్టీసీ బస్ లలో ప్రయాణం సురక్షితం, సుఖవంతం, శుభప్రదం, అని తెలిపారు. సినియర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్, సేఫ్టీ వార్డెన్, చక్రవర్తి, అశోక్, డిపో ఉద్యోగస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

చట్టం ఆర్మూర్:నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ నియోజకవర్గంలోని ఆలూర్ మండలం గుత్ప గ్రామంలో రవీందర్ గౌడ్ కు ముఖ్యమంత్రి ఆర్థిక సహాయ నిది నుంచి మంజూరైన రూ.36 వేల చెక్కును బుధవారం రోజు కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ వినయ్ కుమార్ రెడ్డి, ఆదేశాల మేరకు అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు సీఎం రేవంత్ రెడ్డికి, అదేవిధంగా నిధులను మంజూరు చేయడంలో కృషి చేసిన ఆర్మూర్ నియోజకవర్గ ఇంఛార్జి వినయ్ కుమార్ రెడ్డి, మండల అధ్యక్షుడు ముక్కెర విజయ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ నియోజకవర్గ ఎన్.యస్.యు.ఐ అధ్యక్షులు బాశెట్టి శశి కుమార్, మాజీ సర్పంచ్ చిన్నయ్య, నాయకులు భూమేశ్వర్, హైమద్, భూమన్న, సంజీవ్ , అశోక్, నాగు, పోషన్న, శోభన్, సతీష్ , సాయిలు, రాజేశ్వర్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

చక్రస్నాన మహోత్సవం

చట్టం ఆర్మూర్:నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ నియోజకవర్గంలోని ఆలూర్ మండలం దేగం గ్రామంలో గల శ్రీలక్ష్మీనారాయణ మందిరంలో, త్రిదండి చిన్న జీయర్ స్వామి వారి ఆదేశానుసారం, స్వామివారి సుదర్శన చక్రాన్ని అష్టబలి పీఠాలపై ప్రతిష్టించి, కోనేరులో చక్రస్నానం నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య జరిగిన కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బండారి మణిదీపిక, మాజీ ఎంపీటీసీ, బండారి యాదగిరి, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా చత్రపతి శివాజీ జయంతి ర్యాలీ

చట్టం ఆర్మూర్:నిజమాబాద్ జిల్లా ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలో బుధవారం రోజు చత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని ఆర్మూర్ శివాజీ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో రాత్రి భారీ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని గోల్ బంగ్లా శివాజీ చౌక్ నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ అంబేద్కర్ చౌరస్తా, మామిడిపల్లి మీదుగా తిరిగి గోల్బంగ్లా వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు మందుల బాలు, ఈ ఆర్ ఫౌండేషన్ అధ్యక్షుడు ఈరవత్రి రాజశేఖర్, అర్గుల్ సురేష్, రాము, దొండి ప్రకాష్, పట్టణ యువకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

చత్రపతి శివాజీ జయంతి ర్యాలీలో పాల్గొన్న ఈఆర్ ఫౌండేషన్ సభ్యులు

చట్టం ఆర్మూర్: నిజమాబాద్ జిల్లా ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలో బుధవారం రోజు చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా గోల్బంగ్లా వద్ద గల శివాజీ విగ్రహానికి పూలమాల వేసి ర్యాలీలో పాల్గొన్న ఈఆర్ ఫౌండేషన్ అధ్యక్షుడు ఈరవత్రి రాజశేఖర్, సభ్యులు అర్గుల్ సురేష్, దొండి ప్రకాష్, పాల్గొన్నారు

విద్యాశాఖ మంత్రిని నియమించాలి

చట్టం, షాద్ నగర్ ప్రతినిధి: షాద్ నగర్ డివిజన్ కమిటీ ఎన్నికల సందర్భంగా ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కెవై ప్రణయ్ విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం విద్యా శాఖ మంత్రిని వెంటనే నియమించాలని, పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యార్థుల ప్రాణాలు పోతున్నాయి, ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉందని ప్రశ్నించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, గెలిచాక బీఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ వెళ్తోందని ఆయన విమర్శించారు. విద్యార్థులతో పెట్టుకుంటే బీఆర్ఎస్ పట్టిన గేతే పడుతుందని ఆయన అన్నారు.స్కాలర్‌షిప్‌లు లేకపోవడంతో యాజమాన్యాలు విద్యార్థులకు సర్టిఫికెట్‌లు ఇవ్వలేని పరిస్థితి ఏర్పడింది. విద్యార్థులు సర్టిఫికెట్‌లు లేక పై చదువులు చదవలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కూడా ఇదే పరిస్థితి ఉండేదని, రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఓకే దపలో స్కాలర్‌షిప్‌లు మరియు రీయాంబర్స్‌మెంట్‌లు విడుదల చేస్తామని హామీ ఇచ్చినా, ఇప్పటికి 10 నెలలు అయినా విడుదల చేయలేదని ఆయన విమర్శించారు. ప్రభుత్వం జోక్యం చేసుకొని విద్యార్థులు మరియు కాలేజీ యాజమాన్యాలతో మాట్లాడాలని, లేదంటే పెద్ద ఎత్తున విద్యార్థి ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.గత మూడు సంవత్సరాలుగా ఫీజు రీయాంబర్స్‌మెంట్‌లు మరియు పెండింగ్ బకాయిలు విడుదల కాకపోవడంతో కాలేజీ యాజమాన్యాలు అద్దె భవనాల కిరాయి కట్టలేక సెమిస్టర్ పరీక్షలు నిర్వహించలేక తీవ్ర ఇబ్బంది పడుతున్నారని ఆయన తెలిపారు. ఇంత జరుగుతున్నా ప్రభుత్వం మౌనంగా ఉండటం సిగ్గు చేటు అని ఆయన అన్నారు. ఇప్పటికే అనేక సెలవులు వచ్చి విద్యార్థులు చదువులలో వెనుకబడి ఉన్నారని, డిగ్రీ పూర్తి అయినా విద్యార్థులు ఏమి చేయాలో తెలియక అలమటిస్తున్నారని ఆయన వివరించారు. కాబట్టి ప్రభుత్వం వీలైనంత త్వరగా కాలేజీ యాజమాన్యాలతో మాట్లాడి వారి సమస్యలు పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.నూతన డివిజన్ కమిటీ ఎన్నిక జిల్లా అధ్యక్షులు కెవై ప్రణయ్ ఆధ్వర్యంలో నూతన షాద్ నగర్ డివిజన్ కమిటీ ఎన్నికలు జరిగాయి.

సమీకృత గురుకులాలకు స్థల సేకరణ వేగవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులకు వెల్లడి

చట్టం, నిర్మల్ ప్రతినిధి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లకు సమీకృత గురుకుల పాఠశాల కు అవసరమైన స్థలాల సేకరణ త్వరిత గతిన పూర్తిచేయాలని సెక్రటరీ బోర్డ్ ఆఫ్ ఇంటర్ మీడియేట్ ఎడ్యుకేషన్ కమిషనర్ కృష్ణ ఆదిత్య అధికారులను ఆదేశించారు. సమీకృత గురుకుల పాఠశాల (యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్) స్థల సేకరణ పై సెక్రటరీ బోర్డ్ ఆఫ్ ఇంటర్ మీడియేట్ ఎడ్యుకేషన్ కమిషనర్ కృష్ణా ఆదిత్య బుధవారం ఆదిలాబాద్ కలెక్టరేట్ లో ఉమ్మడి జిల్లా కలెక్టర్లతో సమావేశం నిర్వహించారు. ముందుగా ఆదిలాబాద్ కలెక్టరేట్ కు చేరుకున్న కమిషనర్ కు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తో పాటు, ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా, ఆసిఫాబాద్ అదనపు కలెక్టర్ దీపక్ తివారీ లు పూలమొక్కలు అందించి స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్ ఛాంబర్ లో ఉమ్మడి జిల్లా కలెక్టర్లతో ఆయన సమావేశం నిర్వహించారు. సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం నూతనంగా నిర్మించతలపెట్టిన సమీకృత రెసిడెన్షియల్ విద్యా సంస్థలు, వసతి గృహ సముదాయం కోసం స్థల సేకరణ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఆనంతరం ఆదిలాబాద్ గ్రామీణ మండలం నిషాన్ ఘాట్ లో స్థలాన్ని కలెక్టర్లు, రెవెన్యూ అధికారుల తో కలిసి ఆయన క్షేత్రస్థాయిలో ఈ ప్రాంతాన్ని సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, ఇప్పటికే జిల్లాలో సమీకృత రెసిడెన్షియల్ పాఠశాల భవనం నిర్మాణం కోసం అనువైన స్థలాన్ని గుర్తించడం జరిగిందని తెలిపారు. దిలావర్ పూర్మండలం సిర్గాపూర్ సమీపంలో అనువైన స్థలాన్ని గుర్తించామని తెలిపారు. సమీకృత రెసిడెన్షియల్ పాఠశాల భవనం నిర్మాణం కోసం అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా కలెక్టర్ లు, రెవెన్యూ, ఇంటర్మీడియట్, ఇంజనీరింగ్ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీల ఉన్నతీకరణ చర్యలు

- జిల్లా స్థానిక సంస్థల కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

చట్టం, నిర్మల్ ప్రతినిధి అంగన్వాడీల ఉన్నతీకరణకు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తెలిపారు.అంగన్వాడీల అభివృద్ధి, ఉన్నతీకరణ, తదితర అంశాలపై సంక్షేమ శాఖ జేడి బుధవారం సాయంత్రం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో భాగంగా జిల్లా కలెక్టరేట్ నుంచి స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఎప్పటికప్పుడు అంగన్వాడీలను తనిఖీ చేస్తున్నట్లు తెలిపారు. అవసరమైన ప్రతి అంగన్వాడి కేంద్రాలలో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్ లో సిడిపిఓ నాగలక్ష్మి, సంక్షేమ శాఖ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

భారతదేశ రాజులలో అగ్రగణ్యుడు శివాజీ

- ప్రధానోపాధ్యాయులు -అచ్చ సుదర్శన్

చట్టం/పరకాల నడికూడ మండలం చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో చత్రపతి శివాజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. చత్రపతి శివాజీ చిత్రపటానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో అచ్చ సుదర్శన్ మాట్లాడుతూ శివాజీ నిస్వార్థంగా ప్రజలకు సేవ చేయడం, తాను చేస్తున్న పని పట్ల అంకిత భావం కలిగి ఉండడం, మచ్చలేని వ్యక్తిత్వం ఆయన అనుచరులకు ప్రజలకు ఆదర్శంగా నిలిచాయని, భారతదేశాన్ని ఎందరో రాజులు ఏలినప్పటికీ ఈ లక్షణాలే శివాజీని గొప్ప రాజుగా చేశాయని అన్నారు. అంతేకాకుండా యుద్ధ తంత్రాలలో మాత్రమే కాకుండా పరిపాలనా విధానంలో కూడా శివాజీ భారతదేశ రాజులలో అగ్ర గణ్యుడని, మంత్రిమండలి, విదేశాంగ విధానం, పటిష్ఠ మయిన గూఢచారి వ్యవస్థ ఏర్పాటు చేసాడని,ప్రజలకోసమే ప్రభువు అన్న సూత్రం పాటించి, వ్యక్తిగత విలాసాలకు ఎటువంటి వ్యయం చేయక ప్రజల సంక్షేమం కోసమే పాటుబడిన గొప్ప దేశభక్తుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బత్తుల రవీందర్, లకావత్ దేవా, కంచరాజు కుమార్ అంగన్వాడి టీచర్స్ బీముడీ లక్ష్మీ నందిపాటి సంధ్య మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి

చట్టం, నిర్మల్ ప్రతినిధి నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంతో పాటు పట్టణంలోని మంజులాపూర్, నిర్మల్ రూరల్ మండలం లోని నిలాయి పేట్, లో ఘనంగా నిర్వహించిన శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ గారి జయంతి వేడుకల్లో బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పాల్గొని, వారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ హిందూ ధర్మ పరిరక్షణకు పాటిపడి, 17 సంవత్సరాల పిన్న వయసులోనే మొఘల్ సామ్రాజ్యంను గడగడలాడించిన శివాజీ మహారాజ్ పోరాట స్ఫూర్తిని యువత ఆదర్శంగా తీసుకోవాలనీ సూచించారు. దేశం కోసం ధర్మం కోసం తన చివరి ఊపిరి వరకు పోరాడిన శివాజీ మహారాజ్ ను గుర్తుచేస్కోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. వారి అనంతరం వచ్చిన వారి కుమారుడు శ్రీ శంబాజి మహారాజ్ గారి పోరాట పటిమను కూడా గొప్పదని గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, బీజేపీ నాయకులు సత్యనారాయణ గౌడ్, పట్టణ అధ్యక్షులు ఆకుల కార్తీక్, సుంకరి సాయి, బీజేపీ నాయకులు తాజా మాజీ కౌన్సిలర్లు చిన్నయ్య, బీట్లింగ్ నవీన్, సాదం అరవింద్, నరేందర్, శంకర్ పతి, తో పాటు పట్టణ, మండల బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి..!

చట్టం, హయత్ నగర్: భరతజాతి వీరత్వానికి ప్రతీక అయిన చత్రపతి శివాజీ జయంతిని పురస్కరించుకొని లెక్చరర్స్ కాలనీలో శక్తి ఇన్ఫ్రా డెవలపర్స్ కార్యాలయం ఆవరణలో ఘనంగా శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా భాజపా కార్యవర్గ సభ్యులు బోడ యాదగిరి గౌడ్ పాల్గొని ప్రసంగించారు. నేటి యువత చత్రపతి శివాజీని ప్రేరణగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శక్తి ఇన్ఫ్రా బాధ్యులు వెంకటరమణ గౌడ్, మహేందర్ రెడ్డి, వెంకన్న, నరేందర్ రెడ్డి, నరేష్ , కిరణ్ గౌడ్, మోహన్ గౌడ్, వెంకన్న, వేణు, రవి, రాజేష్ పాల్గొన్నారు.

బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులుగా శలాక రాజేశ్వరశర్మ

- ప్రతిపాదించి ఏక గ్రీవంగా తీర్మానించిన సర్వ సభ్య సమావేశం
- లాంఛనంగా మార్చి 18న ఎన్నికలు
- ధన్యవాదములు తెలిపిన శాలాక రాజేశ్వర శర్మ

చట్టం మెదక్ ప్రతినిధి : మెదక్ జిల్లా తూప్రాన్ డివిజన్ పరిధిలోని బ్రాహ్మణ సంఘం అధ్యక్షులుగా శలాక రాజేశ్వరశర్మ ను బుధవారం తూప్రాన్ పెద్ద చెరువు కట్ట పై ఆంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో మెదక్ జిల్లా బ్రాహ్మణ సంఘం సర్వ సభ్య సమావేశం నిర్వహించి, ఏక గ్రీవంగా తీర్మానించి ప్రతిపాదించారు. కాగా మార్చి 18న జిల్లా బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో లాంఛనంగా ఎన్నికలు నిర్వహించి అధికారికంగా ప్రకటిస్తారని తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. మెదక్ జిల్లా బ్రాహ్మణ సంఘం మూడు డివిజన్ల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శుల ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించి మార్చి 18న ఎలక్షన్స్ రాజేశ్వర శర్మను జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైనట్లు అధికారికంగా ప్రకటిస్తామన్నారు. మెదక్ జిల్లా తూప్రాన్ పట్టణ కేంద్రంలో వీరాంజనేయ స్వామి ఆలయం వద్ద బ్రాహ్మణ సంఘం మెదక్ నర్సాపూర్ తూప్రాన్ డివిజన్ల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు బ్రాహ్మణ సంఘం ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. బ్రాహ్మణ సంఘం రాష్ట్ర నాయకులు తూప్రాన్ కు చెందిన శలాక రాజేశ్వర శర్మను జిల్లా అధ్యక్షుడిగా ప్రతిపాదిస్తున్నామని తెలిపారు. అన్ని మండల కేంద్రంలో బ్రాహ్మణ సంఘభవణ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వానికి సిఫారసు చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో బ్రాహ్మణ సంఘం రాష్ట్ర నాయకులు సోమయాజుల రవీంద్ర శర్మ, ఉదయ్ కుమార్ శర్మ, శలాక రాజేశ్వరశర్మ , మెదక్ డివిజన్ అధ్యక్షులు లింగమూర్తి శర్మ, ప్రధాన కార్యదర్శి వైద్య శ్రీనివాస్ శర్మ , నర్సాపూర్ అధ్యక్షులు హరిప్రసాద్ శర్మ , తూప్రాన్ రెవెన్యూ డివిజన్ అధ్యక్షులు శలక ఆత్రేయశర్మ, రాధాకృష్ణ శర్మ , బ్రాహ్మణ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పేరుకే పెద్ద లైట్లు.. రోడ్డంతా అంధకారం

- పట్టించుకోని మున్సిపల్ యంత్రాంగం
- ప్రమాదాల బారిన పడుతున్న ప్రజలు

చట్టం న్యూస్ జహీరాబాద్: జహీరాబాద్ పట్టణంలో బుధవారం నాడు రాత్రి వేళ జాతీయ రహదారిపై ఉన్నా హైవే స్ట్రీట్ లైట్స్ వెలగక అంధకారం అలముకుంది. నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగించడంతో రాత్రి వేళ స్ట్రీట్ హైమాస్ లైట్స్ లేకపోవడంతో ప్రజలు, ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. కొన్నిసార్లు రోడ్డు ప్రమాదంలో కొందరు మృత్యువాత పడ్డ ఘటనలు కూడా ఉన్నాయి. పేరుకు పెద్ద లైట్లు ఉన్నప్పటికీ అవి పని చేయకపోవడం చీకట్లో బయటికి వెళ్ళాలంటే జంకుతున్నారు. ప్రజలు ఇబ్బంది పడుతున్నా సంబంధిత అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. అంతేకాకుండా వాహనదారులు ఏ క్షణాన ఏం జరుగుతుందోనని ఆందోళన చెందుతున్నారు. ఇదిలా ఉంటే రాత్రి పగలు తేడా లేకుండా కుక్కల బెడద ఎక్కువైంది. రాత్రివేళలో ఒక్కసారిగా జాతీయ రహదారిపై ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. చీకట్లో కనిపించక ప్రమాదాలు ఎక్కువ జరుగుతున్నాయి. కనీసం లైట్లు వెలిగితే కొంత మేరకు ప్రమాదాలు తగ్గించవచ్చని పట్టణ ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకొని పెనుప్రమాదాలు జరగక ముందే లైట్లు వెలిగే విధంగా చూడాలని కోరుతున్నారు.

ఘనంగా శివాజీ జయంతి కార్యక్రమం..

చట్టం ముస్తాబాద్ : ముస్తాబాద్ మండల కేంద్రంలోని కొత్త బస్టాండ్ దగ్గర చత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా శివాజీ మహరాజ్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ చత్రపతి శివాజీ మహారాజ్ హైందవ సంస్కృతి సాంప్రదాయ పరిరక్షణ కొరకు వారు చేసినటువంటి పోరాటం, వారు చూపినటువంటి తెగువ నేటి యువత ఆదర్శంగా తీసుకొని బాధ్యతాయుతంగా మెలగాలని, ప్రతి ఒక్కరు సైనికుడివలే దేశం కొరకు రక్షణ కావచంలా ఉండాలని మన సాంస్కృతి సాంప్రదాయాలను కాపాడేటువంటి బాధ్యత నేటి యువతపై ఉందనన్నారు. ఈ కార్యక్రమంలో ఛత్రపతి శివాజీ యూత్ సభ్యులు ఎదునూరి గోపి, మద్దికుంట రమేష్, బీజేపీ మండల అధ్యక్షుడు మెరుగు అంజా గౌడ్, బీజేపీ పట్టణ అధ్యక్షుడు మెంగని మహేందర్, కేటీఆర్ సేన అధ్యక్షుడు మెంగని మనోహర్, బీఆర్ఎస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు శీలం స్వామి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గజ్జెల రాజు, నాయకులు కోల కృష్ణ, రమేష్ రెడ్డి, వరి వెంకటేష్, కిట్టు యాదవ్, రాకేష్, సాయి, పెంజర్ల కళ్యాణ్, సుద్దాల స్వామి, ఓరగంటి సత్యం, భిక్షపతి, శివ, శ్రీనివాస్, రాంచంద్రం, ప్రశాంత్, చింటూ, శివ, శ్రీను, బన్నీ, సాయి, తదితరులు పాల్గొన్నారు.

బ్యాంక్ అధికారులు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి..

- రెవెన్యూ అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్

చట్టం, నిర్మల్ ప్రతినిధిబ్యాంకులు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ తెలిపారు.బుధవారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కన్సాలిటేటివ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు అందించు వివిధ రుణాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలన్నారు. వెనుకబడిన తరగతుల ప్రజలకు, మహిళా స్వయం సహాయక సంఘాలకు, రైతులకు అందించు రుణాల మంజూరులో ఆలస్యం చేయకూడదన్నారు. వివిధ రకాల రుణాలకు అర్హులైన దరఖాస్తుదారులకు సంబంధిత రుణాలను అందజేయాలన్నారు. సైబర్ నేరాల పట్ల బ్యాంకు సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలని వారు. విస్తృత అవగాహన ద్వారానే సైబర్ నేరాలను నియంత్రించవచ్చునని తెలిపారు. ఇప్పటివరకు ప్రజలకు బ్యాంకులో అందజేసిన రుణాల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు సమావేశం అనంతరం అదనపు కలెక్టర్ చేతుల మీదుగా జిల్లా పొటెన్షియల్ లింకుడ్ క్రెడిట్ ప్లాన్ 202526 సంచికను ఆవిష్కరించారు.ఈ సమావేశంలో జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్, నాబార్డు డిడిఎం వీరభద్రుడు, డిఆర్డిఓ విజయలక్ష్మి, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ రీజనల్ మేనేజర్ రామారావు, ఆర్బిఐ ఎల్బీఓ దేవ్ జిత్ బారువ, జిల్లా అధికారులు, బ్యాంకర్లు, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తోటి మిత్రుని కుటుంబానికి ఆర్థిక చేయూత

చట్టం, రామకృష్ణాపూర్ క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని గణేష్ నగర్ ఏరియాకు చెందిన భూపతి అప్పల రాజు తండ్రి భూపతి రాము ఈ నెల 11న గుండె నొప్పితో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న 200506 బ్యాచ్ చైతన్య పాఠశాల తోటి విద్యార్థులు ఆ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి వారికి కల్పించారు. తోటి మిత్రుని కుటుంబానికి తమ వంతు సహాయం చేయాలని ఉద్దేశంతో పూర్వ విద్యార్థులందరూ కలసి 20 వేల రూపాయలు సేకరించి ఆ కుటుంబానికి అందజేసి మానవత్వం చాటుకున్నారు.

ప్రజల రక్షణకు సీసీ కెమెరాలు పని చేస్తాయి

చట్టం, సిద్దిపేట (దుబ్బాక) : సిద్దిపేట జిల్లా దుబ్బాక పట్టణం బాలాజీ నగర్ కాలనీలో కాలనీవాసుల సహకారంతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను బుధవారం దుబ్బాక ఎసై గంగరాజు ప్రాంభించారు. ఈ సందర్భంగా ఎసై గంగరాజు మాట్లాడుతూ ప్రజల రక్షణకు సీసీ కెమెరాలు ఎల్లవేళలా పనిచేస్తాయని, ప్రజల సెన్సాఫ్ సెక్యూరిటీ కి సిసి కెమెరాలు చాలా ముఖ్యమని తెలిపారు. ఏదైనా సంఘటన జరిగితే నిందితులను గుర్తుపట్టడానికి సీసీ కెమెరాలు కీలక పాత్ర వహిస్తాయని అన్నారు. దుబ్బాక పట్టణంలో బాలాజీ నగర్ కాలనీలో కాలనీవాసుల సహకారంతో కాలనీ మొత్తం కవర్ అయ్యేవిధంగా 25 కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగిందని, సీసీ కెమెరాల గురించి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం దానికి కాలనీవాసులు అందరు కూడా సహకరించి నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు పాత్ర కీలకమైనది, ఈ కాలనీ ఆదర్శంగా తీసుకొని దుబ్బాక పట్టణ, మండల పరిధిలో ఉన్న గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలని సూచించారు. ప్రజలకు ఎల్లవేళలా సెన్సాఫ్ సెక్యూరిటీ భద్రతాభావాన్ని కలిగిస్తాయని, ఎవరైనా కొత్త వ్యక్తులు అనుమానాస్పదంగా తిరిగితే వెంటనే గుర్తుపట్టవచ్చని, నేరాల నియంత్రణలో కీలక పాత్ర వహిస్తాయని తెలిపారు. సీసీ కెమెరాలతో ఎన్నో కేసులు చేదించడం జరుగుతుందన్నారు. దుబ్బాక పట్టణంలో ఉన్న షాపుల యజమానులు కూడా షాపుల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని నేను సైతం కార్యక్రమంలో భాగంగా ఒక కెమెరా రోడ్డు కనబడే విధంగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. పట్టణ ప్రజలు వ్యాపారస్తులు యువకులు ప్రజా ప్రతినిధులు సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించాలని సూచించారు.

ఇంటిగ్రేటెడ్ కమిషనర్ కు సన్మానం

చట్టం నిర్మల్ ప్రతినిధి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ స్థల సేకరణ పై సెక్రటరీ బోర్డ్ ఆఫ్ ఇంటర్ మీడియేట్ ఎడ్యుకేషన్ కమిషనర్ కృష్ణా ఆదిత్య బుధవారం ఉమ్మడి జిల్లా కలెక్టర్ల సమావేశానికి ఆదిలాబాద్ కలెక్టరేట్ కు చేరుకున్న సందర్భంగా నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పూలమొక్కను అందించి స్వాగతం పలికారు.

చత్రపతి శివాజి విగ్రహాన్ని ఆవిష్కరించిన పోచారం

చట్టం న్యూస్ మోస్రా : నిజామాబాద్ జిల్లా ఛత్రపతి శివాజీ మహారాజ్ 395వ జయంతి పురస్కరించుకుని కోటగిరి మండలం సుద్దులం గ్రామంలో ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ఆవిష్కరించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి, సీనియర్ నాయకులు పోచారం సురేందర్ రెడ్డి, గ్రామ ప్రజలకు శివాజీ మహారాజ్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు.శివాజీ మహారాజ్ యూత్ సభ్యులు గ్రామ పెద్దలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పన్నులు వసూలు వంద శాతం పూర్తి చేయాలి

- జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

చట్టం, నిర్మల్ ప్రతినిధిపన్ను వసూలును వంద శాతం పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. బుధవారం నిర్మల్ పట్టణంలో వివిధ కాలనీలలో జరుగుతున్న పన్నుల వసూలు, వాణిజ్య లైసెన్సుల పునరుద్ధరణ ప్రక్రియను మున్సిపల్ అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. ఆస్తి పన్నుతో సహా అన్ని రకాల పన్నులను సకాలంలో చెల్లించాలని వ్యాపారస్తులకు సూచించారు. నిర్ణీత గడువులోగా వాణిజ్య లైసెన్సులను పునరుద్ధరించుకోవాలన్నారు. సకాలంలో పన్నులను చెల్లించని వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం దివ్యగార్డెన్ సమీపంలోని అర్బన్ పార్కును పరిశీలించి పార్కు అభివృద్ధికి పలు కీలక సూచనలు చేశారు. ప్రజలను ఆకట్టుకునే విధంగా పార్కును తీర్చిదిద్దాలన్నారు. పార్కు సుందరీకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.
ఈ కార్యక్రమాలలో మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, డిఈ హరి భువన్, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎలక్షన్ ప్రచారంలో మంత్రి జూపల్లి

చట్టం న్యూస్ మోస్రా :నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల బాన్సువాడ నియోజకవర్గ పట్టణ శివారులో smb ఫంక్షన్ హాల్ ఉమ్మడి నిజామాబాద్, మెదక్, ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాల కాంగ్రెస్ పార్టీ MLC అభ్యర్థి నరేందర్ రెడ్డి కి మద్దతుగా ఏర్పాటు చేసినటువంటి సమావేశంలో TPCC అధ్యక్షులు, MLC మహేష్ కుమార్ గౌడ్ , రాష్ట్ర ఎక్సైజ్ మరియు పర్యాటక శాఖ మంత్రి వర్యులు జూపల్లి కృష్ణారావు, జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కార్, రాష్ట్ర అగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా పోచారం భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ బాన్సువాడ నియోజకవర్గంలోని పట్టభద్రులు ఈనెల 27 వ తేదీన జరగనున్న ఎన్నికలలో తమ అమూల్యమైన ఓటును మన కాంగ్రెస్ పార్టీ MLC అభ్యర్థి నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బాన్సువాడ నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, నాయకులు, పట్టభద్రులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఉమ్మడి జిల్లాల నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఘనంగా శివాజీ జయంతి వేడుకలు

చట్టం బిచ్కుంద : కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలో బుధవారం నాడు చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి పురస్కరించుకొని బిచ్కుంద పట్టణంలోని శివాజీ చౌక్ లో శివాజీ మహారాజ్ జయంతి అంగరంగ వైభవంగా శ్రీ సద్గురు బండయప్ప పీఠాధికారి శ్రీ శ్రీ సోమలింగ శివాచార్య మహారాజ్ శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా శివాజీ జయంతి వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా సద్గురు సోమల

పరీక్ష సమయంలో ఒత్తిడికి లోనూకావొద్దు

- పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల పంపిణీ
- ప్రజా ట్రస్ట్ చైర్మన్ బోస్లే మోహన్ రావు పటేల్

చట్టం, బైంసా బైంసా పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశుమందిర్ (కిసాన్ గల్లీ) జిల్లాపరిషత్ బాలికల పాఠశాల తెలుగు మీడియం , సర్వేశ్వర విద్యామందిర్, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఉర్దూ మీడియం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 10 వ తరగతి పరీక్షలకు చదువుతున్న పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు మోహన్ రావ్ పటేల్ ప్రజా ట్రస్ట్ తరుపున ట్రస్ట్ ఛైర్మెన్ మోహన్ రావ్ పటేల్ గ్రామస్థుల సమక్షంలో ఎగ్జామ్ ప్యాడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మోహన్ రావ్ పటేల్ మాట్లాడుతూనిరుపేద విద్యార్థుల చదువుకు అండగా నిలవాలనే ఉద్దేశంతో మోహన్ రావ్ పటేల్ ప్రజా ట్రస్ట్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.పదవ తరగతి విద్యార్థులు ఒత్తిడిని జయిస్తూ విజయం సాధించాలని, తల్లి దండ్రులకు, గురువులకు మంచి పేరు తీసుకురావాలన్నారు.చదివేమెళకువలు అనుసరించవలసిందిఅనివివరించారు.కష్టపడి చదివితే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరాలని, ప్రతి ఒక్కరికి ఆల్ ది బెస్ట్ చెప్పారు. విద్యార్థులు పై చదువులు చదవడానికి ఏదైనా ఇబ్బంది ఎదురైతే మా ప్రజా ట్రస్ట్ సంప్రదించాలని తెలిపారు. విద్యార్థులు పాఠశాల అధ్యాపకులు మోహన్ రావ్ పటేల్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ,పాఠశాల అధ్యాపకులు, ట్రస్ట్ టీం సభ్యులు బైంసా పట్టణ నాయకులు గ్రామాల కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి..!

చట్టం, హయత్ నగర్: భరతజాతి వీరత్వానికి ప్రతీక అయిన చత్రపతి శివాజీ జయంతిని పురస్కరించుకొని లెక్చరర్స్ కాలనీలో శక్తి ఇన్ఫ్రా డెవలపర్స్ కార్యాలయం ఆవరణలో ఘనంగా శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా భాజపా కార్యవర్గ సభ్యులు బోడ యాదగిరి గౌడ్ పాల్గొని ప్రసంగించారు. నేటి యువత చత్రపతి శివాజీని ప్రేరణగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శక్తి ఇన్ఫ్రా బాధ్యులు వెంకటరమణ గౌడ్, మహేందర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, మాధవ్, వెంకన్న, నరేందర్ రెడ్డి, నరేష్, కిరణ్ గౌడ్, మోహన్ గౌడ్, వెంకన్న, వేణు, రవి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

లోకేశ్వరంలో చత్రపతి శివాజీ జయంతి వేడుకలు

చట్టం, లోకేశ్వరం: లోకేశ్వరం మండలం కిష్టాపూర్ గ్రామంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో గజపతి ,భూపతి, అశ్వపతి సువర్ణరత్న శ్రీపతి, శస్త్ర శాస్త్ర పరంగత క్షత్రియ కులావతాంస్ చత్రపతి శివాజీ మహారాజ్ యొక్క జయంతి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. కిష్టాపూర్ గ్రామంలో శివాజీ యొక్క జయంతి పురస్కరించుకొని విగ్రహ ప్రతిష్టాపనకై సంకల్పించడం జరిగింది. కిష్టాపూర్ గ్రామంలో ఇప్పటివరకు ఎలాంటి విగ్రహాలు లేనందున కిష్టాపూర్ గ్రామ ప్రజలు యువకులు భారతీయ జనతా పార్టీ నాయకులు కలిసి శివాజీ విగ్రహ ఏర్పాటుకై సంకల్పించి తక్కువ రోజులలోనే విగ్రహాన్ని ప్రతిష్టిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాజాపా ముధోల్ అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ సుమన్ కుమార్ లోకేష్వర మండల ఓబీసీ మోర్చా అధ్యక్షుడు కైరి శ్రీకాంత్ గౌడ్ ధర్మజాగరణ సమితి కార్యకర్తలు భరత్ గౌడ్ గంగా ప్రసాద్ సాతిరి శ్రీధర్ చిన్ను వెంకట సాయి సాయికుమార్ దోమల భోజన్న వీడీసీ అధ్యక్షులు దేవేందర్ రెడ్డి పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ ముమ్మరం

చట్టం బిచ్కుంద : కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బుధవారం నాడు ఏఎస్ఐ మహమ్మద్ యూసుఫ్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలను ముమ్మరం చేసినారు. వాహనాలను తనిఖీ చేస్తూ వాహనదారులకు ఆర్ సి బుక్కు, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్... ద్విచక్ర వాహనాలకు హెల్మెట్ తప్పనిసరిగా ఉపయోగించాలని ఈ సందర్భంగా వాహనదారులను సూచిస్తూ, ఈ మార్చి నెల వరకు వాహనాలపై ఉన్న పెండింగ్ ఫైన్ లు క్లియర్ చేసుకోవాలని అలాగే అన్ని రకాల వాహనాల ధ్రువీకరణ పత్రాలు సరిగా ఉంచుకోవాలని లేనిపక్షంలో వానాలపై జరిమానా తో పాటు కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ వాహన తనిఖీల్లో కానిస్టేబుల్ రాధాకృష్ణ, రాము తదితరులు పాల్గొన్నారు

కేజీబీవీలోని మౌలిక వసతులను పరిశీలించిన అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి

చట్టం/హనుమకొండ: హనుమకొండ జిల్లా శాయంపేట మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)ని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎ. వెంకట్ రెడ్డి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని తరగతి గదులు, తాగునీటి సౌకర్యం, వంటగది, స్టోర్ రూమ్, తదితర మౌలిక వసతులను అదనపు కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థినులకు వండిన భోజనం, కూరలను అదనపు కలెక్టర్ క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థినులతో మాట్లాడి పాఠశాలలోని వసతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రత్యేక అధికారి, ఉపాధ్యాయులు, వంట నిర్వాహకులతో మాట్లాడుతూ విద్యార్థినులకు మెనూ ప్రకారం నాణ్యత ప్రమాణాలతో కూడిన భోజనాన్ని అందించాలన్నారు. ఎలాంటి అసౌకర్యాలు లేకుండా చూసుకోవాలన్నారు. అనంతరం విద్యార్థినులతో కలిసి అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో పరకాల ఆర్డీవో డాక్టర్ నారాయణ, శాయంపేట తహసీల్దార్ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

జహీరాబాద్ లో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు

చట్టం న్యూస్ జహీరాబాద్: జహీరాబాద్ పట్టణంలోని ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి శుభ సందర్భంగా బుధవారం సాయంత్రం జహీరాబాద్ లో మహా శోభాయాత్ర ర్యాలీ దత్త గిరి కాలనీ పంచముఖి హనుమాన్ మందిర్ నుండి జాతీయ రహదారి గుండా ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం వరకు హిందూ సోదరులు ఆటా పాటలతో నృత్యాలు చేస్తూ మహా శోభ యాత్రను కనువిందు సాగింది. అనంతరం శివాజీ విగ్రహం వద్ద సభ, అదేవిధంగా విగ్రహం వద్ద మహా హారతి కార్యక్రమం నిర్వహించారు. హిందూ ధర్మ పరిరక్షణకు పాటిపడి, 17 సంవత్సరాల పిన్న వయసులోనే మొఘల్ సామ్రాజ్యంను గడగడలాడించిన శివాజీ మహారాజ్ పోరాట స్ఫూర్తిని యువత ఆదర్శంగా తీసుకోవాలని అదేవిధంగా దేశం కోసం ధర్మం కోసం తన చివరి ఊపిరి వరకు పోరాడిన శివాజీ మహారాజ్ ను గుర్తుచేస్కోవాల్సిన అవసరం ఉందని, అంతేకాకుండా వారి అనంతరం వచ్చిన వారి కుమారుడు శంబాజి మహారాజ్ పోరాట పటిమను కూడా ఎంతో గొప్పదని ప్రతి ఒక్క హిందూ సోదరులు గుర్తు చేసుకున్నారు.

మహిళ శిశుసంక్షేమ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థినిలకు క్రీడా పోటీలు

- విద్యార్థులు హక్కుల గురించి తెలుసుకోవాలి
- సమాజంలో అబ్బాయిలను అమ్మాయిలను సమానంగా చూడాలి
- మహిళ శిశుసంక్షేమ శాఖ ఇన్చార్జి అధికారిని ఉమా హారతి

చట్టం, వికారాబాద్ ప్రతినిధి : వికారాబాద్ జిల్లాలోని మహిళా శిశుసంక్షేమ శాఖలోని మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడవో పది సంవత్సరాల వేడుకలో భాగంగా వికారాబాద్ నియోజకవర్గంలోని అన్ని కేజీబీవీ పాఠశాలల విద్యార్థులకు కబడ్డీ, కోకో ఆటల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని వికారాబాద్ కేజీబీవీ పాఠశాలలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వికారాబాద్ జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ (మహిళా శిశు సంక్షేమ శాఖ ఇంచార్జి అధికారిని) శ్రీమతి ఉమా హారతి గారు పాల్గొని ఆటలు పోటీలను ప్రారంభించడం జరిగింది. కబడ్డీ, కోకో జట్టుతో మొదట మండల్ లెవల్లో ఆడించి మండల్ లెవల్లో గెలుపొందిన వారిని నియోజకవర్గం లెవెల్లో ఆటలు పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలో కబడ్డీ, కోకో పోటీలో దారూర్ కేజీబీవీ విద్యార్థులు మొదటి స్థానంలో నిలిచారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ (మహిళా శిశు సంక్షేమ శాఖ ఇంచార్జి అధికారిని)ఉమా హారతి మాట్లాడుతూ అమ్మాయిలు అన్ని రంగాల్లో అబ్బాయిలను మించి రాణించాలని, సమాజంలో ప్రతి తల్లిదండ్రులు అమ్మాయిలను అబ్బాయిలతో సమానంగా చూడాలని అన్నారు.

విద్యార్థులు తమ హక్కులను తెలుసుకొని తమ హక్కులను పొందుకొని జీవించాలని దృఢ సంకల్పంతో ప్రతి విద్యార్థి ఉండాలని అన్నారు, సెల్ఫ్ కాన్ఫిడెన్స్ తో విద్యార్థినిలు సమాజంలో ధైర్యంగా నిలబడాలని అన్నారు. చదువు తో పాటు ఆటలు, కూడ చాలా ముఖ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని కేజీబీవీవిద్యార్థులు, ఉపాధ్యాయులు, మరియు మహిళా సాధికారత బృందం పాల్గొన్నారు.

ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న మావోయిస్టులు, అజ్ఞాతం వీడండి జనజీవన స్రవంతిలో కలవండి



చట్టం భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి : ప్రస్తుతం భారతదేశంలో జరుగుతున్న పరిస్థితులను, యుద్ధాన్ని దృష్టిలో ఉంచుకొని, కేంద్ర బలగాలకు, సాయుధ బలగాలకు జరుగుతున్న పోరాటాన్ని, దృష్టిలో ఉంచుకొని ఆరోగ్య పరిస్థితులు బాగాలేని, ఎన్నో ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న మేధావులైన, మొదటి తరం మావోలను అజ్ఞాతం వీడాల్సిందిగా జాతీయ మానవ హక్కుల సంఘం గుజ్జుల వేణుగోపాల్ రెడ్డి కోరేరు, అక్కడే ఉండి పోరాటం చేయలేక, ఆరోగ్య సమస్యలతో సతమతమవుతూ ఉండే దానికంటే, అజ్ఞాతం వీడి ప్రభుత్వం అందజేస్తున్న చేయూత పథకాన్ని అందుకొని, ఆరోగ్య సమస్యల్ని మెరుగుపరచుకొని, ప్రజా సమస్యల కోసం అజ్ఞాతం నుండే కాకుండా, ప్రజల్లో, ప్రజలతో ఉండి కూడా ప్రభుత్వంతో రాజకీయపరమైన యుద్ధం చేయడానికి ఆస్కారం ఉందని తెలియజేశారు, కావున ఈ అంశాన్ని చర్చించి ఆలోచించి మంచి నిర్ణయం తీసుకొని, మీ ఆరోగ్య పరిస్థితులు, సమస్యలను అధిగమించడానికి ఒక నిర్ణయం తీసుకుంటారని ఆశిస్తున్నాను, అలాగే కోడి మంజులక్క తారక్క లాంటి అగ్ర నాయకులు కూడా ఆరోగ్య పరిస్థితి బాలేక, పార్టీతో చర్చించి ఒక నిర్ణయం తీసుకొని, జనజీవన స్రవంతిలో కలిసి, వారి ఆరోగ్య పరిస్థితిలో మెరుగుపరుచుకునే విధంగా ప్రభుత్వ అందించే సహకారంతో ముందుకు వెళ్తున్నారని గుర్తు చేశారు, అలాగే ఎంతోమంది మావోయిస్టులు యుద్ధం చేయలేక, యుద్ధ పరిస్థితిని అర్థం చేసుకోలేక, యుద్ధానికి భయపడి చాలామంది లొంగిపోయి పునరావాసము ఏర్పాటు చేసుకున్నారని, చతిస్గడ్ రాష్ట్రంలో కానీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గాని, ఒరిస్సా రాష్ట్రంలో గాని, తెలంగాణ రాష్ట్రంలో గాని, మరియు మహారాష్ట్రలో గాని, ఎంతోమంది లొంగిపోయి సాధారణ జీవితాన్ని గడుపుతున్నారని గుర్తు చేశారు, కావున ఈ అంశంపై చర్చించి ఒక నిర్ణయం తీసుకొని మీ పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని, మీరు అక్కడ ఉన్న ఇబ్బందులు పడుతూ ప్రాణాలు కోల్పోయే దానికన్నా, మీ తోటి వారి ప్రాణాలు పోవడానికి పాత్రులయ్యేదాని కన్నా, ఆలోచించి మంచి నిర్ణయం తీసుకొని అజ్ఞాతం వీడుతారని ఆశాభావం వ్యక్తం చేశారు, అలాగే పునరావాసం విషయంలో ప్రభుత్వం నుంచి రావాల్సిన ఆర్థిక సహాయాన్ని, మీ యొక్క ఆరోగ్య పరిస్థితులు అన్నిటికీ, మా జాతీయ మానవ హక్కుల సంఘం అండగా ఉంటుందని తెలిపారు. మా జాతీయ మానవ హక్కుల సంఘం ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటుందని, మా బృందం మీకు తోడుగా ఉంటుందని, మీ ఆరోగ్య పరిస్థితులలో మరియు మీ కుటుంబ పరిస్థితులలో, మీ ఆర్థిక విషయాలలో అన్నిటిని మెరుగుపరిచే విధంగా ప్రభుత్వ సహకారంతో ప్రభుత్వంతో మాట్లాడి అన్ని విధాల సహకరిస్తామని అన్నారు, అన్యాయంగా ప్రాణాలు కోల్పోవద్దని, ప్రస్తుతం జరుగుతున్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ఆలోచించి అజ్ఞాతాన్ని వీడి బయటకు వచ్చి, మీ ఆరోగ్య పరిస్థితులను మెరుగుపరుచుకొని, ప్రజా సమస్యల కోసం ప్రజల మధ్యలో ఉండి పోరాటం చేయమని కోరారు. లక్షలమంది ప్రజలు ఈ పరిస్థితులను తటుకోలేక వారి ఇల్లు , పొలాలు వదిలి వలస వెళ్తున్నారు. దానివల్ల వారి జీవితాలు చాలా దయనీయ స్థితిలో ఉన్నాయి అని, వారి గురించి కూడా ఆలోచించాలి అని కోరారు.

ప్రశ్నించే గొంతుకలే కమ్యూనిస్టులు

- గత ప్రభుత్వ బకాయిలను ఈ ప్రభుత్వం చెల్లించాలి
- సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి

చట్టం :శంకరపట్నం : చట్టసభల్లో కమ్యూనిస్టులే ప్రశ్నించే గొంతుకలుగా గళం విప్పుతున్నారని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి అన్నారు. బుధవారం శంకరపట్నం మండల కేంద్రంలో సిపిఐ మండల కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, వార్డు స్థానం నుండి ఢిల్లీ వరకు సిపిఐ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని సూచించారు. సిపిఐ పార్టీ ఆవిర్భవించి 99 ఏళ్లు గడిచిందని అన్ని పార్టీలకు కమ్యూనిస్టులే దిక్కూచి అన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం మీదనే ప్రమాణం చేస్తూ చట్టసభల్లో ఎంపీ ఎమ్మెల్యేలు ప్రమాణ స్వీకారం చేస్తున్నారని, ఇంకా రాజ్యాంగం గురించి మాట్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నేరస్తులు చట్టసభల్లో ప్రాతినిధ్యవహించడంతో ప్రజాస్వామ్యానికి ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిపోతుందని అన్నారు. మూడోసారి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి కార్పొరేట్ శక్తులకు పెద్దపీట వేస్తున్నారని మండిపడ్డారు. దేశాన్ని 146 లక్షల కోట్ల అప్పుల పాలు చేశారని విమర్శించారు. ప్రజలను చైతన్య పరిచేందుకు సిపిఐ అనుబంధ సంఘాలు పనిచేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఆదాయం తగ్గుముఖం పట్టిందనిపన్నులతోనే రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి, సిపిఐ మండల కార్యదర్శి పిట్టల సమ్మయ్య, జిల్లా కార్యవర్గ సభ్యుడు బోయిన అశోక్, సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పోనగంటి కేదారి, జగిత్యాల జిల్లా కార్యదర్శి వెన్న సురేష్, ఏఐటీయూసీ కటిక రెడ్డి, బుచ్చన్న యాదవ్, ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బ్రాహ్మణపల్లి యుగంధర్,ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మణికంఠ రెడ్డి, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు కనకం సాగర్, మండల సహాయ కార్యదర్శి కన్నం సదానందం, తాడవేణి రవి, లక్ష్మణ్, పిట్టల తిరుపతి, రామస్వామి, రాజేశ్వరి, రజిత, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్సవాలు

చట్టం, వనస్థలిపురం: బంజారాల ఆరాధ్య దైవం శ్రీ శ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్సవాలు హస్తినాపురంలోని కాటం పార్వతమ్మ ఎన్ క్లేవ్ లో ఘనంగా నిర్వహించారు. అధ్యక్షులు ఎన్ జానకిరాం నాయక్, ఉపాధ్యక్షులు ధంజిలాల్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఉత్సవాలకు టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్, మాజీ ఎంపీ బలరాం నాయక్ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు ముందుగా శ్రీశ్రీశ్రీ సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, భోగ్ భండార్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..17వ శతాబ్దంలో నిరుపేద కుటుంబంలో జన్మించిన సేవాలాల్ దేశమంతటా తిరిగి బంజారా సమాజాన్ని ఏకం చేసిన మహానీయుడని కొనియాడారు. బాల బ్రహ్మచారిగా నిష్టతో అహింసావాదం వైపు లంబాడాలను నడిపించిన అగ్రగణ్యులని గుర్తు చేశారు. బంజారాలు ఐక్యమత్యంతో మెలగాలంటూ వారికి దిశానిర్దేశనం చేసిన దార్శనికుడని అన్నారు.సంత్ సేవాలాల్ మహారాజ్ కేవలం గిరిజనుల ఆరాధ్య దైవం మాత్రమే కాదని, అందరికీ ఆరాధ్యుడేనన్నారు. ఈ కార్యక్రమంలో భారతి నాయక్, జనరల్ సెక్రటరీ వాసు రామ్ నాయక్, కన్వీనర్ పాండు నాయక్, అన్నదాత కావేటి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

మంత్రి జూపల్లి కి సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

చట్టం న్యూస్ మోస్రా : నిజామాబాద్ జిల్లా మోస్రా మండల్ కేంద్రంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, పట్టభద్రుల ఎమ్మెల్సీ కాండిడేట్ ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డిని మోస్రా మండల కాంగ్రెస్ నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు కొత్తిమీరకర్ లక్ష్మణ్, కిసాన్ కేత్ మండల అధ్యక్షుడు తోటరాజు, డిసీసీ డెలిగేట్ ప్రవీణ్ గౌడ్, మోస్రా టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు పిట్ల హరీష్, సైనాపురం నర్సారెడ్డి, కొత్తిమీర్కూర్ హరి, సతీష్ రెడ్డి, బిల్లా రాజశేఖర్ రెడ్డి శివకుమార్ విజయ్ కాసిం, డాక్టర్ సాయిలు గైని గంగామణి భూమా గౌడ్, గజ్జి నారాయణ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సోనాలలో ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు

చట్టం, బోథ్ : సొనాల మండల కేంద్రంలో శివాజీ చౌరస్తాలో చత్రపతి శివాజీ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. శివాజీ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ శివాజీ చరిత్ర ప్రతీ ఒక్కరూ తెలుసుకోవాలి అని శివాజీ తన చిన్నపటి నుండి భారత రామాయణ గాథలు వింటూ ధైర్యసహసాలతో పెరిగారని అన్నారు. పరమత సహనం, స్త్రీల పట్ల గౌరవం తన తల్లి జిజియా భాయి వద్దనే నేర్చుకున్నాడు. తన తండ్రి పొందిన పరాజయాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి అనతి కాలములో శివాజీ యుద్ధ తంత్రాలలో నిష్ణాతుడు అయ్యాడు. సకల విద్యలు తెలుసుకున్న శివాజీ మరాఠా సామ్రాజ్య స్థాపనే లక్ష్యంగా తన వ్యూహాలను మొదలు పెట్టాడు. భరతమాత ముద్దుబిడ్డ శివాజీ వీరత్వం, పరాక్రమానికి ప్రతీకగా భావించే ఛత్రపతి శివాజీ మహారాజా జయంతి భారతదేశాన్ని పాలించిన అత్యంత ధైర్యవంతులైన పాలకులలో ఛత్రపతి శివాజీ ఒకరు, ఆయన మొఘల్ చక్రవర్తి ఔరంగజేబును ఎదిరించి మరాఠా రాజ్యాన్ని స్థాపించారు. ఆయనను 1674 న రాయుఘడ్ కోటలో వేద పఠనల మధ్య శివాజీ నీ క్షత్రియ రాజులందరికీ అధిపతిగా కీర్తి ఇస్తూ 'ఛత్రపతి' అనే బిరుదును ప్రధానం చేశారు. ఛత్రపతి అంటే చక్రవర్తి. అలాంటి సనాతన హైందవ ధర్మ రక్షణ కొరకు అను నిత్యం పోరాడిన హైందవ ధర్మ రక్షకుడు శివాజీ. 27 ఏళ్ల పాటు యుద్ధాలతో గడిపి హిందూ రాజులకు ఆదర్శంగా నిలిచి సువిశాల మరాఠా సామ్రాజ్యన్ని నెలకొల్పాడు. ఈ కార్యక్రమంలో సోనాల మండల యువత, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ భక్తాంజనేయ స్వామి విగ్రహప్రతిష్టాపనకు ఆహ్వానం

చట్టం, భైంసా: లోకేశ్వరం మండలం మాజీ ఎంపీపీ నారాయణరెడ్డి నేతృత్వంలో భైంసా పట్టణం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముధోల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు భోస్లే నారాయణ్ రావు పటేల్ కు మర్యాదపూర్వకంగా కలిసి లోకేశ్వరం మండలంలోని ధర్మోరా గ్రామం లో శ్రీ భక్తాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ 19వ తేదీ నుండి 23వ తేదీ వరకు జరగబోయే ఉత్సవాలలో ముఖ్యఅతిథిగా రావాలని గ్రామస్తులు విన్నవించగా సానుకూలంగా స్పందించిన మాజీ ఎమ్మెల్యే బోసులే నారాయణరావు పటేల్ తప్పనిసరిగా వస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో. ఓం ప్రకాష్ జాడే శ్రీనివాస్ చాకటి దేవన్న తదితరులు పాల్గొన్నారు

యువ క్రాంతి బునియాది షఫీకు అభినందనలు

చట్టం, భైంసా: భైంసా పట్టణంలోని బుధవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముధోల్ నియోజకవర్గం యూత్ అధ్యక్షులు షఫీ హైదరాబాద్ లో 16వ తేది నుండి 18వరకు జరిగిన యువ క్రాంతి బునియాది ట్రైనింగ్ క్యాంపులో పాల్గొని సర్టిఫికెట్ పొందినందుకు ముధోల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు భోస్లే నారాయణ్ రావు పటేల్ వారికి కృతజ్ఞతలు తెలిపారు ముధోల్ నియోజకవర్గంలోని యువతను పార్టీ పరంగ అభివృద్ధి పరంగా వారికి ముందుండి నడపాలి అని వారికి కోరేరు ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శంకర్ చేంధ్రే లోకేశ్వరాం మండలం అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి లోకేశ్వరం యూత్ అధ్యక్షులు హర్షప్రసాద్ జాడే శ్రీనివాస్ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ కుబీర్ మండలం పాల్గొన్నారు..

బాసరలో ఘనంగా గంగ హారతి

చట్టం, బాసర : పవిత్ర పుణ్యక్షేత్రం చదువుల తల్లి శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయ క్షేత్రంలో రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆదేశాల అనుసరం బాసర ఆలయ కార్య నిర్వహణ అధికారి సూచన మేరకు ప్రతి బుధవారం చేపట్టే గంగా హారతి బుధవారం పుణ్య నది గోదావరి తల్లికి గంగా హారతిని అందించారు అంతకుముందు ప్రత్యేక పూజలు చేసి వైదిక బృందం వేదమంత్రాల మధ్య గంగా హారతి ఇవ్వగా భారీ సంఖ్యలో భక్తులు ఆలయ అధికారులు పాల్గొన్నారు అనంతరం వేద పండితులు మాట్లాడుతూ.. భారత దేశంలో ప్రతి జంతు పాడి పశువు పక్షి ప్రాణి సుఖశాంతులతో ఉండాలని వేసవికాలంలో వారికి మంచినీరు దొరికే విధంగా ఆ భగవంతుడు చూడాలని ముఖ్యంగా ఆరంగాలు కష్టపడి రైతులకు సమృద్ధిగా వర్షాలు పడి రైతులకు మంచి దిగుబడి వచ్చి పంటకు దీటుగా డబ్బులు వచ్చే విధంగా చూడాలని కోరుతూ అందరి సుభిక్షం మేరకు ఈ బృహత్తరమైన కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని వారు పేర్కొన్నారు.

ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణకు భారీ మద్దతు

చట్టం, భైంసా: గ్రాడ్యుయేట్ పట్టభద్రుల MLC అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ కు భైంసాలో భారీ ప్రజా మద్దతు లభిస్తోంది. వివిధ సర్వేల్లో మొదటి స్థానంలో నిలుస్తున్న ఆయనకు పట్టభద్రులు విశేష ఆదరణ చూపిస్తున్నారు. ఈ నేపథ్యంలో భైంసా పట్టణంలో పలు ప్రైవేట్ పాఠశాలల అధ్యాపకులు, విద్యార్థులు ప్రచారం నిర్వహించారు. ముందుగా శివాజీ చౌక్ వద్ద ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకల్లో పాల్గొని, మహారాజ్ విగ్రహానికి పూలమాలలు అర్పించారు. అనంతరం డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించి, ఆయన ఆశయాలను కొనసాగించాల్సిన అవసరాన్ని ఉద్ఘాటించారు. ఉద్యోగ భద్రత, హెల్త్ ఇన్సూరెన్స్, మహిళా సాధికారతపై ప్రత్యేక దృష్టి ప్రసన్న హరికృష్ణ మాట్లాడుతూ.. గ్రాడ్యుయేట్ పట్టభద్రుల హక్కుల కోసం తమ పోరాటం కొనసాగిస్తామని చెప్పారు. ముఖ్యంగా ఉద్యోగ భద్రత, హెల్త్ ఇన్సూరెన్స్, మహిళా సాధికారత లాంటి అంశాలను ముందుకు తీసుకురావడమే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.నేను ప్రశ్నించే గొంతుక అని తాను 19 సంవత్సరాలు ప్రభుత్వ సేవలో ఉన్నప్పటికీ, ప్రజా సమస్యలపై పోరాటం చేయడానికి వాలంటరీ రిటైర్మెంట్ తీసుకున్నట్లు చెప్పారు. "నేను ప్రశ్నించే గొంతుకను, న్యాయమైన పోరాటాల కోసం నన్ను ఉపయోగించుకోండి" అని పట్టభద్రులకు విజ్ఞప్తి చేశారు. నంబర్ 3 మొదటి ప్రాధాన్యత ఓటు ప్రసన్న హరికృష్ణ ఈ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలవడమే లక్ష్యం అని స్పష్టం చేశారు. బ్యాలెట్ పేపర్‌లో నంబర్ 3 లో ఉన్న తనకు, మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని పట్టభద్రులను కోరారు ఈ ప్రచార కార్యక్రమంలో పలు పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, పట్టభద్రులు, సంఘాల ప్రతినిధులు పాల్గొని అభ్యర్థికి మద్దతు తెలిపారు.

దేశవ్యాప్త కులగణన, బీసీ రిజర్వేషన్ల కోసం సమైక్య పోరాటాలకు సిద్ధం కావాలి

చట్టం భూపాలపల్లి ప్రతినిధి : దేశ జన గణనలో ఓబీసీ కులగణన జరపాలని చట్టసభలలో బీసీలకు 50% రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ సమైక్య పోరాటాలు నిర్వహించాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ సమావేశం పిలుపునిచ్చింది. హైదరాబాద్, హిమాయత్ నగర్, అమృత ఎస్టేట్స్, తెలంగాణ రాష్ట్ర చేతి వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర కార్యాలయంలో బుధవారం రాష్ట్ర అధ్యక్షులు తాటిపాముల వెంకట్రాములు అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాల ధనంజయ నాయుడు, రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ తాటి వెంకటేశ్వరరావు, నేదునూరి రాజమౌళి, లొడంగి శ్రవణ్ కుమార్, బొడ్డుపల్లి కృష్ణ, యేశాల అశోక్, సిహెచ్. దశరథ్, పెరుగు కుమార్, చింతకింది కుమారస్వామి, విజయుడు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకట్రాములు, ధూళిపాళ ధనుంజయ నాయుడు లు ప్రసంగిస్తూ రాష్ట్రప్రభుత్వం కాలయాపన చేయకుండా శాసనసభ సమావేశాలు నిర్వహించి జనాభా ప్రాతిపదికన బిసి రిజర్వేషన్ల బిల్లు ఆమోదించి కేంద్రానికి వెంటనే పంపాలని, కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ఆమోదించి చట్టబద్ధత కల్పించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ప్రధాని మోడీ బీసీ అని మాటిమాటికి చెప్పే రాష్ట్ర బీజేపీ నాయకులు కేంద్రంపై ఒత్తిడి తెచ్చి బీసీల డిమాండ్స్ ను ఆమోదింపచేయనిచో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదనివారు హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డిలో చేసిన బీసీ డిక్లరేషన్ లోని హామీలన్నింటిని అమలు పరచాలని లేనిచో బీసీల విశ్వాసనీయతను కోల్పోవలసి వస్తుందని హెచ్చరించారు. బీసీ హక్కుల సాధన సమితి సభ్యత్వ కార్యక్రమాన్ని చేపట్టి గ్రామమండల మహాసభలు మే నెలాఖరుకు పూర్తి చేసి ,జూన్ లోజిల్లా, జూలైలో రాష్ట్ర మహాసభలు నిర్వహించేందుకు కార్యక్రమాన్ని రూపొందించినట్లు వారు తెలిపారు.

ఆపదలో ఉన్న వ్యక్తి రక్తదానం

చట్టం, భైంసా: శభాష్ శభాష్ అనుకుంటున్నా వో ఉద్యోగి ఉద్యోగిరీత్య 108 అంబులెన్స్ లో పనిచేస్తున్న సుభాష్ ముధోల్ ఆసుపత్రిలో తమ విధులు నిర్వహిస్తున్న సమయంలో ఎవరికైనా రక్తదానం అనేక సమస్యల వలన బాధపడుతున్న వారికి ఎల్లప్పుడూ తన వంతు సహాయం అందిస్తారు ఈ నేపథ్యంలో పేషెంట్ గంగాధర్ కు వయసు 60 సంవత్సరాలు గ్రామము భైంసా . గవర్నమెంటు ఏరియా ఆసుపత్రిలో లో కాలూ విరిగిన కేసు కు రక్తము తక్కువ ఉండడం వలన డాక్టరు ప్రీతమ్ చెప్పగానే ఎపుడు సమాజ సేవ కోసం ముందే ఉండే వ్యక్తి సుభాష్ ఆన్న. ఫోన్ చెసిన వెంటనే సుభాష్ ఆన్న ముందుకూ వచ్చి స్పందించి రక్తనిధి కేంద్రానికి వచ్చి తన అమూల్యమైన ఏ పాజిటివ్ రక్తము ఇవ్వడం జరిగింది . ఒక నిండు ప్రాణాన్ని కాపాడడం జరిగింది. రక్తం ఇచ్చిన దాత సుభాష్ ఆన్న ప్రతేక ధన్య వాదములు. ఇపట్టి వరకు ఆన్న గారూ 5 టైమ్స్ రక్తం ఇవ్వడం జర్గిది. ఈలగానే ప్రతీ ఒక్కరూ ముందుకూ రావాలనీ మనస్సు పూర్తిగా కోరుకుంటున్న ఈ కార్యక్రమం ద్వారా రక్తదానం యొక్క ప్రాధాన్యతపై అవగాహన కలిగించడంతో పాటు, అందరికీ ఆదర్శంగా నిలిచిన సుభాష్ ఆన్న గారి సేవను ప్రశంసిస్తూ సత్కరించారు. 18 నుండి 60 సంవత్సరాల వయస్సు గల ప్రతి ఒక్కరూ రక్తదానంలో భాగస్వాములై మూడు ప్రాణాలను కాపాడవచ్చని కార్యక్రమంలో పిలుపునిచ్చారు.నిఖిల్ సేవా స్ఫూర్తి ప్రతి ఒక్కరికి స్ఫూర్తిగా మారాలని, రక్తదానం చేయడంలో ముందుండాలని అందరూ కోరారు

కాంగ్రెస్ శ్రేణుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

చట్టం గాంధారి : కామారెడ్డి జిల్లా గాంధారి మండలం గండిపేట్ గ్రామంలో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ తరపున ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థి వుట్కూరీ నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని గ్రామంలో పట్టాభద్రుల ఇంటికి వెళ్లి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బండారి పరమేష్, డిసిసిబి డైరెక్టర్ సాయికుమార్ , గండిపేట్ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు సాయిబాబా, గాంధారి మాజీ సర్పంచ్ మమ్మాయి సంజీవ్ యాదవ్, మాజీ ఎంపిటిసి బుస శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎస్ టీ వర్గీకరణ కోసం కమిషన్ నియమించాలి



చట్టం గంగారం : గంగారం మండల కేంద్రంలో ఎస్ టి వర్గీకరణ కోసం కమిషన్ నియమించాలని, ఫిబ్రవరి 24వ తేదీన మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలో జరిగే ఆదివాసి మహిళా సంఘం జిల్లా మహాసభను విజయవంతం చేయాలని, కరపత్రలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బుర్కా యాదగిరి తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులు సువర్ణపాక వెంకటరత్నం తుడుందెబ్బ మండల అధ్యక్షుడు పెనక వెంకన్న మండల ఉపాధ్యక్షులు ఈసం శ్యామ్ రావు తదితరులు పాల్గొన్నారు.

గ్రీవెన్స్ డే కార్యక్రమంలో ఫిర్యాదుల స్వీకరణ

చట్టం భైంసా : ప్రజల వద్ద నుండి పిర్యాదులు స్వీకరించి ప్రతి పిర్యాదుపై స్పందించి బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా గ్రీవెన్స్ డే నీ భైంసా లో ప్రతి బుదవారం ఉదయం 10:00 గంటల నుండి నిర్వహించటం జరుగుతుంది అని జిల్లా ఎస్పీ తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి బుధవారం భైంసా సబ్ డివిజన్ పిర్యాదుదరులకోసం గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహిస్తున్నామని, అందులో భాగంగా ఈ రోజు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమనికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించి ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా పరిష్కరించాలని ఆదేశించారు. గ్రీవెన్స్ డే ఫిర్యాదులు ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందిస్తున్నామన్నారు. అసాంఘిక శక్తులు, నేరస్థుల పట్ల కఠిన వైఖరి అవలంభిస్తూ శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చూస్తామని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

శివాజీ యూత్ ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ జయంతి వేడుకలు..

చట్టం గంగారం: ఈరోజు హిందూ సామ్రాట్ చత్రపతి శివాజీ మహారాజ్ 395 వ జయంతి సందర్భంగా మహబూబాబాద్ జిల్లా గంగారాం మండలం కొమాట్లగూడెం గ్రామంలో శ్రీ కోదండ రామాలయ సేవ కమిటీ ఆదేశాల మేరకు శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. అందులో భాగంగా కొమట్లగూడెం పాఠశాలలోని విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు ఇవ్వడం జరిగింది. హిందువులు స్వేచ్ఛగా జీవిస్తున్నారు అంటే శివాజీ మహారాజ్ చేసిన పోరాటమే. అలాంటి పోరాట యోధుడిని నేడు యువత ఆదర్శంగా తీసుకొని హిందూ ధర్మం వైపు అడుగులు వేయాలని కోరుకుంటున్నాం అని శివాజీ యూత్ ముఖ్యులు మాట్లాడారు. ముందున్న రోజుల్లో శివాజీ యూత్ ఆధ్వర్యంలో మరిన్ని ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శివాజీ యూత్ అధ్యక్షులు శోభన్ బాబు కార్యదర్శి మహేష్, శ్రీనివాస్ ఉపాధ్యక్షులు కిషోర్, సాగర్ ముఖ్య సలహాదారు ప్రభాకర్ యూత్ సభ్యులు సురేష్, రాజ్ కుమార్, ఉదయ్, విష్ణు, చిరంజీవి, సాయి కుమార్, అరుణ్, నిషాల్, రామ్ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

వైద్య కళాశాలలో ఖాళీల భర్తీకి నియమకాలు

చట్టం, నిర్మల్ ప్రతినిధి : వైద్య కళాశాలలో ఖాళీల భర్తీకి చేపట్టిన నియామకాల దరఖాస్తులపై అభ్యంతరాల స్వీకరణ గడువు ఈనెల 24వ తేదీ వరకు పెంచినట్లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ బుధవారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా వైద్య కళాశాలలో పరుగు సేవల పద్ధతిన 32 ఖాళీల భర్తీ నియామక ప్రక్రియలో భాగంగా, అర్హులైన అభ్యర్థులపై అభ్యంతరాల స్వీకరణ గడువు ఈనెల 20వ తేదీ నుంచి 24 వ తేదీ వరకు పొడిగించినట్లు తెలిపారు. ఖాళీల భర్తీ ప్రక్రియ కొరకు డాక్టర్ అంకిత్ రాజ్ ను నోడల్ అధికారిగా నియమించినట్లు తెలిపారు. అభ్యంతరాల స్వీకరణ పై ఎటువంటి సందేహాలు ఉన్నా నోడల్ అధికారి మొబైల్ నెంబరు 9494392355, మెయిల్ ఐడి recruitmentgmcnirmal@gmail.com ను సంప్రదించవచ్చునన్నారు. అర్హులపై ఎటువంటి అభ్యంతరాలు ఉన్న నిర్మల్ అధికారిక వెబ్ సైట్, వైద్య కళాశాల అధికారిక వెబ్ సైట్ నందు పొందుపరిచిన గూగుల్ ఫారం ను నింపి తమ అభ్యంతరాలను తెలుపవచ్చునని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

యువత శివాజిని ఆదర్శంగా తీసుకోవాలి..

చట్టం, లోకేశ్వరం : లోకేశ్వరం,మండలంలోని కనకాపూర్ గ్రామంలో ఛత్రపతి శివాజీ మహరాజ్ జయంతిని పురస్కరించుకోని కనకాపూర్ లో బుధవారం బస్టాండ్ సమీపంలో చత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు,ఈ సందర్భగా యువ నాయకులు గిర్మీయి దేవన్న మట్లాడుతూ.. ముస్లిం రాజ పరిపాలనలో హిందువుల పట్ల నిరంకుశంగా మత మార్పిడి కొనసాగుతున్న సందర్భంగా హిందూ సామ్రాజ్య విస్తరణపై ఛత్రపతి శివాజీ చూపిన చోరువతో నేటి దేశం హిందూ దేశంగా కొనసాగుతుందన్నారు.తన తల్లి జీజీయ బాయి స్ఫూర్తితో హిందువుల ఐక్యత, విస్తరణ కోసం బీకర మైన యుద్ధాలు చేసి ముస్లింల రాజుల నుంచి హిందు వులను కాపాడిన ఘనత శివాజీదే అన్నారు. ప్రస్తుతం దేశంలో ఉగ్రవాదం పెరిగిపోవడానికి దేశంలోని రాజకీయ పార్టీలలో ఐక్యత లేకపోవడమేనన్నారు. హిందూవులు శాంతి కాముకులని,శాంతి,సహనంతో ఉండటంతోనే పరాయి దేశస్థులు పెట్రేగిపోతున్నారని అన్నారు. పాకిస్థాన్ లాంటి దేశాలను ఉపేక్షిస్తే మన దేశానికే ప్రమాదమన్నారు.దేశంలో అక్రమంగా నివాసం ఉంటున్న విదేశియుల పట్ల మోదీ ప్రభుత్వం సీఎఎ, ఎన్పీఆర్, లాంటి నిబంధనలతో ముందుకు వచ్చిన తరుణంలో దేశంలోని కుహనలౌకిక వాదులు వ్యతిరేకించడం దేశ భద్రతకు ముప్పుగా పరిణ మిస్తుందన్నారు. భారతదేశాన్ని ప్రపంచంలోనే అగ్రగామిగా ఉంచలనే లక్ష్యంతో ప్రభుత్వం చేస్తున్న కృషికి దేశ పౌరు లందరూ మద్దతు ఇవ్వాలని అన్నారు.ప్రతి పౌరుడు ముందుగా దేశ భద్రతకు పాటు పడుతూ దేశ హితం కోసం ముందు కెళ్లాలన్నారు.యువత చెడు మార్గంలో కాకుండా హిందూ సమాజం ఉద్ధరణ కోసం పాటుపడుతూ,సంస్కృతి సాంప్రాదాయాలను గౌరవించాలని అన్నారు.కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సాలయి నరేష్,గిర్మాయి చిన్న దేవన్న,సాలయి పోతన్న, కాడయి శ్రీకాంత్,ఇర్ల మహేందర్, క్యామ ఆకాష్,క్యమ అంజయ్య, ఈర్ల రాజేందర్,బైరి అనిల్, దెబ్బడి భూమన్న,నక్క రమేష్, కొత్తూర్ సచిన్, కొత్తూర్ వికాస్, చాకలి బాబు, చాకలి గోపి, చెంచుల రాజు,బోడోల్ల రాజు, కొత్తూరు రాజు,యువకులు , పెద్దలు,తదితరలు పాల్గొన్నారు.

సూసైడ్ నోట్ రాసి ఒకరి ఆత్మహత్య

చట్టం ,నిర్మల్ ప్రతినిధి: నిర్మల్ పట్టణంలోని వైయస్సార్ కాలనీలో సూసైడ్ నోట్ రాసి ఆత్మహత్య చేసుకున్న అర్వ గంగాధర్ మంగళవారం రాత్రి నిర్మల్ బస్టాండ్ వద్ద సూపర్ వస్మోల్ తాగి పురుగుమందు తాగి నడుచుకుంటూ ప్రభుత్వ హాస్పిటల్ (ఏరియా) కి వెళ్ళాడు. శంషాదిన్, ఏడమల, రాజేశ్వర్ రెడ్డి, కారోబారి నా చావుకు కారణమని, బోథ్ మండలం కూచులపూర్ లోని గల భూమిని కబ్జా చేసి దొంగ డాకుమెంట్స్ సృష్టించరాణి సూసైడ్ నోట్ రాసి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అనంతరం నిర్మల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు వారు ఒక ప్రకటనలో పేర్కొన్నారు బంధువులకు అప్పజెప్పినట్లు పోలీసులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు

ఓ అమ్మాయి అదృశ్యం

చట్టం, నవీపేట్ : నవీపేట్ మండల కేంద్రంలోని దర్యాపూర్ ప్రాంతంలో నివసిస్తున్న రాథోడ్ త్రిష(19) అనే అమ్మాయి బుధవారం అదృశ్యమైనట్లు నవీపేట్ ఎస్సై వినయ్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రాథోడ్ త్రిష వారి ఇంటి వద్ద నుంచి బుధవారం ఉదయం 7:30 నిమిషాల ప్రాంతంలో టిఫిన్ తీసుకురావడానికి వెళ్లి తిరిగి రాకపోవడంతో అమ్మాయి తల్లి మరియు కుటుంబ సభ్యులు నవీపేట్ మండల కేంద్రంలో వెతికారు.అమ్మాయి ఆచూకీ తెలియకపోవడంతో పోలీసులను ఆశ్రయించారు. అమ్మాయి తల్లి మా ఇంటి ఎదురుగా నివాసముంటున్న మైపాల్ అనే వ్యక్తిపై అనుమానాలు ఉన్నాయని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నట్లు ఎస్ఐ వెల్లడించారు. అమ్మాయి నలుపు రంగు పంజాబీ డ్రెస్ వేసుకున్నది. ఎక్కడైనా అమ్మాయి కనిపించినట్లయితే నవీపేట్ పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలని పోలీసులు కోరారు. అమ్మాయి తల్లి రాథోడ్ మీనాబాయి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ప్రతి ఉద్యోగికి బదిలీ సర్వసాధారణం



చట్టం న్యూస్, సిద్దిపేట అర్బన్: సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండల కేంద్రంలో బుధవారం నాడు బదిలీపై వెళ్లిన మండల విద్యాధికారి ప్రభుదాసకు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఏఎస్ఓ నర్సింలు పాల్గొని మాట్లాడారు. బదిలీ ప్రతి ఉద్యోగికి సర్వసాధారణం అన్నారు. ప్రతి ఉద్యోగి తప్పనిసరిగా తమ విధులను సమర్ధవంతంగా నిర్వహించిన వారికి ప్రతి ఒక్కరు సహకరిస్తారని అన్నారు. మండల విద్యాధికారి ప్రవీణ్ బాబు ఈ కార్యక్రమానికి హాజరైన వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు ప్రభుదాస్ చేసిన సేవలను కొని యాడారు. ట్రస్మ జిల్లా అధ్యక్షుడు సంజీ వరెడ్డి మాట్లాడుతూ ప్రవేట్ ప్రైవేటు ప్రభుత్వ తారతమ్యం లేకుండా సేవలను అందించడం అభినందనీయమన్నారు. వారు చేసిన సేవలను మరువలేమన్నారు ఈ కార్యక్రమంలో మండలంలోని ఉన్నత, ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు సిఆర్పీలు కోఆర్డినేటర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం బదిలీపై బదిలీపై వెళ్లిన మండల విద్యాధికారి విద్యాధికారి ప్రభుదాస్ ను శాలువాల తో సన్మానించి మెమెంటోలను అందజేశారు.

మా సొసైటీ ఆధ్వర్యంలో రక్త దానం

చట్టం, నిర్మల్ ప్రతినిధి: ముస్లిం ఏక్తా సోషల్ వెల్ఫేర్ సంఘం ఆధ్వర్యంలో పేషెంట్ కు బి పాజిటివ్ రక్తమవసరం ఉండగా వెంటనే మా సొసైటీకి సమాచారం అందించగా మా సొసైటీ అధ్యక్షులు షేక్ ముజాహిద్ అహ్మద్ ని పిలిపించి బి పాజిటివ్ రక్త దానం చేయడం జరిగింది. ఎవరికైనా ఎప్పుడైనా రక్తం అవసరం ఉండగా చెప్పిన వెంటనే నిర్మల్ యువకులు స్పందించి రక్తదానం చేయడానికి ముందుకు రావాలని తెలిపారు. మూడు నాలుగు నెలలకు ఒకసారి రక్తదానం చేస్తే ఎటువంటి రోగం రాదు భయపడే అవసరం కూడా లేదు మన శరీరాన్ని మనం ఆరోగ్యంగా ఉంచుకోవాలా ఇది మన బాధ్యత కాబట్టి మీరందరూ రక్తదానం చేసి మానవత్వాన్ని నిరూపించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు షేక్ ముజాహిద్ సోషల్ మీడియా ఇన్చార్జ్ ఫాజిల్ హస్మి కావేరి రక్త నిధి సిబ్బంది రాజ్ కుమార్, అమాన్, ఆల్మాస్, మోఈజ్, ఆఫ్రోస్, జుబెర్, ఇమ్రాన్, తదితర సభ్యులు పాల్గొన్నారు.

హెల్పింగ్ సొసైటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు డిక్షనరీ పంపిణీ

చట్టం భూపాలపల్లి ప్రతినిధి : వరంగల్ జిల్లా కరీమాబాద్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మీ నేస్తం హెల్పింగ్ సొసైటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఇంగ్లీష్ డిక్షనరీలు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయప్రకాష్ అధ్యక్షత వహించగా మీ నేస్తం హెల్పింగ్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు ఆకుల పెల్లి యాకోబు ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు భవిష్యత్తులో మంచి క్రమశిక్షణ గల పౌరులుగా సమాజానికి సేవలు అందించాలని సమాజంలో మంచి వ్యక్తిగా ఉన్నత భావాలతో జీవించాలని మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బిక్షపతి, ప్రసాద్, భాగ్యలక్ష్మి, ఉమాకుమారి, సంధ్యారాణి, సుఖన్య, రేఖ, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ వితరణ

చట్రం, ముధోల్ :నేడు 10 వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ మంత్రి వార్ సాయన్న విశ్రాంత ఉపాధ్యాయులు ముదొల్ అందించార నేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికల తెలుగు మీడియం పాఠశాల 10 వ తరగతి విద్యార్థినీ లకు దాత శ్రీ మంత్రి సాయన్న Retd టీచర్ ఏడు వేల విలువ గల 10 వ తరగతి స్టడీ మెటీరియల్ ను అందించారు.ఈ సందర్భముగా మంత్రివార్ సాయన్న విశ్రాంత ఉపాధ్యాయులు మీరు బాగా చదివి మంచి గ్రేడ్ లు సాధించి పాఠశాలకు మంచి పేరు తేవాలని భవిష్యత్తు లో ఉన్నత స్థానం లో నిలబడాలని కొరినారు మా పాఠశాల విద్యార్థినులకు సాయన్న సారు ఉదార స్వభావంతో స్టడీ మెటీరియల్స్ ను ఉచితముగా అందించడం అభినందనీయం అని మేము మా విద్యార్థులు మీకు రుణపడి ఉంటా మని గీతా ప్రధానోపాధ్యాయురాలు ధన్యవాదాలు తెలిపినారు.ఎల్లవేళలా ఇలాగే మా పాఠశాలలకు అందించాలని కోరారు.ఈ సందర్భంగా మంత్రివార్ సాయన్న ఉపాధ్యాయ బృందము సన్మానించి నారు. ఈ కార్యక్రమము లో స్వర్ణలత , అంజుము పర్వీన్ , కొక్కుల గంగాధర్ , షాహిద పర్వీన్,నీరజ,కవిత యాదవ్ పాల్గొన్నారు.

చట్టం
సంపూర్ణ స్వతంత్ర వార్తా పత్రిక

అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడుగా సుద్దులం సునీల్

చట్టం భీంగల్ :బాల్కొండ నియోజకవర్గంలోని భీంగల్ మండల అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడుగా బడాభీంగల్ గ్రామానికి చెందిన సుద్దులం సునీల్ ను అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు డి లింగన్న మాల నియమించారు. ఈ సందర్భంగా సునీల్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో మండల అధ్యక్ష బాధ్యతలు ఇచ్చినందుకు జిల్లా అధ్యక్షులు లింగన్నకు అలాగే బాల్కొండ నియోజవర్గ ఇంచార్జీ జిన్న జనార్దన్ లకు కృతజ్ఞతలు తెలిపారు. మాలల హక్కుల కొరకు పోరాడుతానని సునీల్ తెలిపారు. ఈ కార్యక్రమం లో నియోజకవర్గ ఇన్చార్జి జిన్నా జనార్దన్ మోర్తాడ్ మండల అధ్యక్షుడు అంగులి రాజేశ్వర్ మాల తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్ అందజేత

చట్టం భీంగల్ : భీంగల్ మండలంలోని పురాణీపేట్ గ్రామంలో సీఎం సహాయ నిధి నుండి మంజూరైన సిఎంఆర్ఎఫ్ చెక్ ను, లబ్ధిదారి వడ్డేమ్ సత్య గంగుకు,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల చేతుల మీదగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం సీఎం సహాయ నిధి ద్వారా ప్రజలకు సహాయం చేస్తూ అండగా ఉంటుందని అన్నారు. అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు సీఎం రేవంత్ రెడ్డి కి, బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ముత్యాల సునీల్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు సీరం అనూసాగర్, దైడి సురేష్, తోట శివ క్రాంతి, తోట గణేష్, మొండి హరీష్, సీరం చిన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

ఆల్ ఇండియా క్యారం టీం ఛాంపియన్ షిప్‌లో తలపడుతున్న సతీష్, సలీమ్

సీనియర్ క్యారం ప్లేయర్ కంకణాల రాజేశ్వర్

చట్టం భీంగల్ : మహారాష్ట్ర రాష్ట్రం పూణేలోని శివ్ ఛత్రపతి స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో 2024 25 సంవత్సరానికి గాను ఫిబ్రవరి 17 నుండి 22 వరకు 6 రోజులు నిర్వహిస్తున్న ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ క్యారం టోర్నీకి తెలంగాణ రాష్ట్రం నుండి ఎంపికైన భీంగల్ పట్టణ కేంద్రానికి చెందిన నేషనల్ సీనియర్ క్యారం ప్లేయర్ నూతికట్టు సతీష్ (భీంగల్) పార్ట్నర్ అబ్దుల్ సలీమ్ (నిజామాబాద్)లు టీం ఛాంపియన్ షిప్ లో తెలంగాణ రాష్ట్ర జట్టు నుండి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. 17 సోమవారం సిఘ్రా రాష్ట్రంతో, 18 మంగళ వారం హిమాచల్ ప్రదేశ్ రాష్ట్ర క్యారం క్రీడా కారులతో హోరాహోరీ తలపడి రెండు రౌండ్లలో తమ సత్తా చాటి విజేతలుగా నిలిచారని భీంగల్ పట్టణ కేంద్రానికి చెందిన సీనియర్ క్యారం ప్లేయర్ కంకణాల రాజేశ్వర్ బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా కంకణాల రాజేశ్వర్ మాట్లాడుతూ... మూడవ రౌండ్ లో మహారాష్ట్రతో తలపడనున్నారని వివరించారు. క్యారం క్రీడకు భీంగల్ పట్టణం ప్రసిద్ధి అని అన్నారు. వరల్డ్ నెంబర్ 2 ఛాంపియన్ షిప్ కైవసం చేసుకున్న దయాల రవీందర్ గౌడ్ భీంగల్ కు చెందిన క్యారం ప్లేయర్ కావడం గర్వకారణం అని అన్నారు. క్యారం క్రీడకు ప్రభుత్వాలు సముచిత స్థానాన్నిచ్చి ప్రోత్సహించాలని కోరారు. స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు ఇవ్వడం అభినందనీయం అని కంకణాల రాజేశ్వర్ అన్నారు. అఖిల భారత స్థాయిలో కూడా తమ ప్రత్యేక ప్రతిభా ప్రావీణ్యాన్ని ప్రదర్శించి తెలంగాణ సత్తాను చాటాలని ఈ సందర్భంగా కంకణాల రాజేశ్వర్ సూచించారు.

బి ఆర్ ఎస్ పార్టీ సభ్యత్వ భీమా చెక్కు పంపిణీ

చట్టం బిచ్కుంద : కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలం పెద్ద దడిగి గ్రామపంచాయతీ సభ్యులు గొల్ల హన్మండ్లు ప్రమాదవశత్తు మరణించడంతో వారికి బిఆర్ఎస్ సభ్యత్వం ఉన్నందున రెండు లక్షలు బీమా చెక్కును వారి భార్య గొల్ల అమృత కి మండల పార్టీ అధ్యక్షులు వెంకట్రావు దేశాయ్ అందజేశారు. వారితోపాటు మాజీ జెడ్పిటిసి సభ్యులు N రాజు, శ్రీహరి, మాజీ మండల ఉపాధ్యక్షులు రాజు పటేల్, స్థానిక మాజీ సర్పంచ్ ఆకుల సాయిలు, ఉప సర్పంచ్ సాయిలు, మాజీ ఎంపిటిసి సభ్యులు సహదేవ్ శంబాజీ, హనుమంతరావు, మాజీ సర్పంచ్ విట్టల్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు పండరిగొల్ల కృష్ణయ్య, లింగురాం తదితరులు పాల్గొన్నారు

మహాకుంభమేళాలో డాక్టర్ సిద్ధ రాములు పవిత్ర స్నానం

చట్టం రాజంపేట : ప్రయాగ్రాజ్‌లో జరుగుతున్న మహాకుంభమేళాలో బుధవారం రాజంపేట మండల కేంద్రానికి చెందిన డాక్టర్ సిద్ధిరాములు కుటుంబ సమేతంగా పవిత్ర స్నానం చేసి, భక్తి పరవశంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. త్రివేణీ సంగమం వద్ద బోటులో చేరుకొని గంగా మాతకు హారతులు ఇచ్చిన అనంతరం, మహా కుంభంలో స్నానం చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "మహా కుంభమేళాలో పాల్గొనడం ఒక అద్భుతమైన అవకాశం. ఇలాంటి భక్తిమయమైన మహోత్సవాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్న యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వానికి హృదయపూర్వక ధన్యవాదాలు" తెలిపారు.

భరత జాతి వీరత్వానికి ప్రతీక చత్రపతి శివాజీ మహారాజ్

చట్టం, కొల్చారం : కొల్చారం మండల పరిధిలోని అప్పాజీపల్లి గ్రామంలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విగ్రహ దాతలు అప్పాజీపల్లి మాజీ సర్పంచ్ సునీత వెంకట్ గౌడ్, జడ్పిటిసి మేఘమాల సంతోష్ ముదిరాజ్, పోతంశెట్టిపల్లి మాజీ సర్పంచ్ గడ్డమీది నరసింహులు ముదిరాజ్ మాట్లాడుతూ మరాఠాల స్వరాజ్యం కోసం పోరాడి ప్రాణాలు సైతం అర్పించిన గొప్ప యోధుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ ఎంతోమందికి స్ఫూర్తిదాయకమైన వ్యక్తి శివాజీ మహారాజ్ ధైర్య సాహసాలు, మంచితనం ధర్మస్థాపనకై అతను చేసిన పోరాటం ఎంతో మందికి ఆదర్శం, క్రీస్తుశకం 1630 ఫిబ్రవరి 9వ తేదీన మహారాష్ట్ర పూణే జిల్లాలో చత్రపతి శివాజీ మహారాజ్ జన్మించారు. జిజియా భాయ్, షాహాజీ దంపతులకు శివాజీ పుట్టారు. మొగాల్స్ కు వ్యతిరేకంగా పోరాడుతూ 1680 ఏప్రిల్ 3న మరణించారు. భారతజాతి వీరత్వానికి ప్రతీక భారతజాతి సందర్భంగా చెప్పుకునే ధీరుడు యువతరానికి తరతరాలకు పౌరుషగ్నిని రగిలించే దిక్సూచి చత్రపతి శివాజీ మహారాజ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో డీలర్ ధనరాజ్, తిమ్మకపల్లి దుర్గాప్రసాద్, తిమ్మకపల్లి అశోక్, చింతల సురేందర్, చింతల శివరాజ్, కొరంపల్లి సాయి, రాజబోయిన సురేష్, చింతకింది రాజు, చింతకింది మహేష్, చింతకింది రమేష్, శివలింగారి గణేష్, కన్నెబోయిన కుమార్, సయ్యద్ ఫాహేద్ పాషా, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పీవీ విజ్ఞాన కేంద్రం పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయండి

చట్టం/హనుమకొండ: దివంగత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు విజ్ఞాన కేంద్రం పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య ఆదేశించారు. బుధవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగరలో పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న పీవీ నరసింహారావు విజ్ఞాన కేంద్రం పనులను కలెక్టర్ పరిశీలించి వాటి వివరాలను సంబంధిత శాఖల అధికారులను అడిగి తెలుసుకున్నారు. పీవీ విజ్ఞాన కేంద్రంలో నిర్మాణంలో ఉన్న ఆడిటోరియం, మ్యూజియం, గ్రీనరీ, పెయింటింగ్, హైమాస్ట్ లైట్ల ఏర్పాటు, ఆర్ట్ గ్యాలరీలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావిణ్య అధికారులతో మాట్లాడుతూ పీవీ విజ్ఞాన కేంద్రంలో అసంపూర్తిగా ఉన్న పనులను ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలన్నారు. విజ్ఞాన కేంద్రం ఆవరణలో అధికారులు స్థానికులతో కలిసి జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మొక్కను నాటారు. డిఆర్డీవో శ్రీను, అడిషనల్ డిఆర్డివో శ్రీనివాసరావు, జిల్లా పర్యాటక శాఖ అధికారి శివాజీ, స్థానిక తహసీల్దార్ ప్రవీణ్ కుమార్, డిఈ ధనరాజ్, పాల్గొన్నారు.

ఘనంగా ఎస్ఎస్సి విద్యార్థుల వీడ్కోలు పార్టీ

చట్టం రెంజల్ : రెంజల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు బుధవారం వీడుకోలు పార్టీని ఏర్పాటు చేసి ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు మరియు డాన్సులు చేస్తూ ప్రముఖులు, ఉపాధ్యాయులను అలరించారు. పిఆర్టియు జిల్లా మాజీ అధ్యక్షులు ఇల్తెపు శంకర్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. ఉపాధ్యాయులు విద్యార్థులను ఉత్తమంగా తీర్చిదిద్దడానికి పాఠశాలల్లో నిర్వహిస్తున్న కార్యక్రమాలను జర్నలిస్టులు తమదైన శైలితో వార్త కథనాలను రాసి ప్రోత్సహిస్తున్నారని సంతోషం వ్యక్తం చేశారు. జర్నలిస్టుల ప్రోత్సాహకాన్ని ఆయన అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. రెంజల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి చదువుతోపాటు క్రీడా రంగాలలో సైతం విద్యార్థులు రాణించడం అభినందనీయమన్నారు. పాఠశాల నుంచి నలుగురు విద్యార్థులు వివిధ క్రీడా పోటీలలో ఉత్తమ ప్రతిభను కనబరిచి రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఆ విద్యార్థులను అభినందించారు. అదే విధంగా ఎనిమిది మంది విద్యార్థులు వివిధ పోటీ పరీక్షలలో ప్రతిభను కనబరిచి ఇంటర్మీడియట్ విద్య కొరకు 12వేల స్కాలర్షిప్ కు ఎంపిక కావడం సంతోషంగా ఉందన్నారు. ఈ విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న ప్రతి విద్యార్థి ఆదర్శంగా తీసుకొని చదువుతో పాటు క్రీడ రంగంలో రాణించాలని సూచించారు. రెంజెల్ జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, రెంజల్ ఎంఈఓ ఆంజనేయులు ఇదే పాఠశాలలో పదవ తరగతి వరకు విద్యను అభ్యసించి ఇదే పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా రెంజల్ మండల విద్యాశాఖ అధికారిగా పదోన్నతులు పొందడం గర్వకారణం అన్నారు. ఆంజనేయులును అభినందించారు. గత సంవత్సరంలో పదవ తరగతి విద్యార్థులు చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి 100 శాతం ఉత్తీర్ణత సాధించారని గుర్తు చేశారు. అదేవిధంగా ఈ సంవత్సరం కూడా ఇబ్బందులకు గురికాకుండా భయానికి లోను అవ్వకుండా కష్టపడి చదివి మంచి మార్కులు సాధించడంతో పాటు 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని ఆయన కొరారు. రెంజల్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో చదివి మంచి మార్కులు సాధించి ఓ కార్పొరేట్ కళాశాలలో విద్యార్థులు ఉచిత విద్యను పొందుతున్నారు అన్న విషయం అభినందనీయమన్నారు. ఇలాగే ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు మంచి ఫలితాలను సాధించి మంచి గురువులతో పాటు గ్రామం, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఆర్ టి యు కార్యదర్శి కిషోర్, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రముఖుల సమాధానాలతో 15 ఆసక్తికర ప్రశ్నలు

1) జీవితం అంటే ఏమిటి?
స్వామి వివేకానంద: "జీవితం అనేది స్వీయఅభివృద్ధికి ఒక అవకాశం. భయపడకుండా ముందుకు సాగండి."

2) విజయం సాధించాలంటే ఏమి చేయాలి?
ఏపీజే అబ్దుల్ కలాం: "నిద్రపోయే ముందు లక్ష్యాలను ఊహించండి, లేచిన తర్వాత వాటిని సాధించండి."

3)ప్రేమ నిజంగా ఏంటి?
మహాత్మా గాంధీ: "ప్రేమ శక్తివంతమైనది. అది ప్రపంచాన్ని మార్చగలదు."

4) మనిషి జీవితంలో ధనం ఎంత ముఖ్యమైనది?
వారెన్ బఫెట్: "ధనం అవసరం, కానీ అది జీవితానికి ఓ సాధనం మాత్రమే. అసలైన సంపద మంచి సంబంధాలు."

5) సమయం యొక్క విలువ ఏమిటి?
బిల్లుగేట్స్: "సమయాన్ని సద్వినియోగం చేసుకోండి. అది తిరిగి రావడం అసాధ్యం."

6) విజయం & పరాజయం గురించి మీ అభిప్రాయం?
థామస్ అల్వా ఎడిసన్: "నేను 10,000 మార్లు విఫలమవ్వలేదు. విజయానికి 10,000 మార్గాలను నేర్చుకున్నాను."

7) మానవత్వం అనేది ఏమిటి?
మదర్ థెరిసా: "ప్రేమతో నిండిన గుండె మానవత్వానికి చిరునామా."

8) విద్య ఎందుకు ముఖ్యం?
నెల్సన్ మండేలా: "విద్య ప్రపంచాన్ని మార్చగలిగే శక్తివంతమైన ఆయుధం."

9) ధైర్యం & నిబ్బరం ఎందుకు అవసరం?
బ్రూస్ లీ: "జీవితం మనల్ని ఎలా పరీక్షించినా, ధైర్యంగా నిలబడటమే అసలైన బలం."

10) జీవితంలో అసంతృప్తి మంచిదా?
స్టీవ్ జాబ్స్: "మీరు ఏమి చేస్తున్నా, పూర్తిగా ప్రేమించండి. లేకపోతే దాన్ని మార్చేయండి."

11) మానవ సంబంధాలను ఎలా కాపాడుకోవాలి?
దాలై లామా: "ప్రేమ, సహనం, క్షమాశీలత - ఇవే నిజమైన మానవ సంబంధాల మూలాలు."

12) నిరాశ వచ్చినప్పుడు ఏం చేయాలి?
చార్లీ చాప్లిన్: "నవ్వడం ఓ ఔషధం. బాధ ఎంత పెద్దదైనా, చిరునవ్వు దాన్ని తుడిచిపెట్ట గలదు."

13) శాంతిని ఎలా సాధించాలి?
ఓషో: "అసలైన శాంతి మీలోనే ఉంది. దాన్ని బయట వెతకకండి.

14) శ్రమ నిజంగా ఫలిస్తుందా?
అరవింద ఘోష్: "శ్రమ ఎప్పుడూ వృధా కాదు. అది విజయానికి ముందు నిలబెట్టే గీత మాత్రమే."

15) జీవితంలో అన్నీ సాధించాలంటే ఏం చేయాలి?
లియో టోల్స్టాయ్: "మీరు స్వయంగా మారితేనే ప్రపంచాన్ని మార్చగలరు."

సేకరణ :
కామిడి సతీష్ రెడ్డి జయశంకర్
భూపాల్ పల్లి జిల్లా

సార్వత్రిక రోగనిరోధకత కార్యక్రమం

చట్టం గాంధారి : కామారెడ్డి జిల్లా గాంధారి మండలం గుడి వెనుక తండాలో సార్వత్రిక రోగ నిరోధకత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ నైముద్దీన్, పల్లె దవాఖాన వైద్యుడు సాగర్, తల్లులు, పిల్లలు, ఏ ఎన్ ఎం, ఆశా వర్కర్లు ఉత్తనూర్ పీహెచ్సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అబ్బ గోని అశోక్ గౌడ్‌ని గెలిపించుకోవాలి...

చట్టం సిద్దిపేట ప్రతినిధి : ఉమ్మడి మెదక్ జిల్లా తెలంగాణ రాష్ట్రం పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా అబ్బ గోని అశోక్ గౌడ్ నీ గెలిగించుకోవాలని తెలంగాణ బిసి గ్రాడ్యుయేట్స్ ఫోరం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు బుస మహేష్ తెలిపారు. బూస మహేష్ మాట్లాడుతూ...నిరుద్యోగుల ప్రశ్నించే గొంతుక అసెంబ్లీలో వినిపిస్తారని తెలిపారు. బీసీల కోసం అనేక ఉద్యమాలు చేపట్టినటువంటి అబ్బగోని అశోక్ గౌడ్ ఎన్నో ధర్నాలు కార్యక్రమాలు, బహిరంగ సభలు బీసీల కోసం చేపట్టారని, అనునిత్యం బిసి అనే నిదానంతో ముందుకు సావు ఉన్నటువంటి వ్యక్తి అబ్బ గోని అశోక్ గౌడ్ అని కొనియాడారు. ఆయనను గెలిపించుకున్నట్లైతే పట్టభద్రులు పక్షాన మరియు బీసీల పక్షాన నిలబడి వారి కోసం ప్రశ్నించే గొంతుగా మారుతారని తెలిపారు. ఈ సందర్భంగా మెదక్ అదిలాబాద్ కరీంనగర్ నిజాంబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీగా అబ్బగోని అశోక్ గౌడ్ ను గెలిపించుకున్నట్లయితే బీసీలకు న్యాయం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జెల్ల సాగర్, అరవింద్, శ్యామ్, ఉమాకాంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

శివాజీ మహారాజ్ 395 వ జయంతి వేడుకలు

చట్టం. తానూర్ : తానూర్ మండలంలోని బోల్సా గ్రామాల్లో బుధవారం ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువకులు, పాల్గొన్నారు.

నవ జ్యోతి హై స్కూల్ విద్యార్థులకు తైక్వాండో కలర్ బెల్ట్స్, సర్టిఫికెట్ల ప్రధానోత్సవం

చట్టం కోరుట్ల : కోరుట్ల పట్టణంలోని స్థానిక నవ జ్యోతి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు తైక్వాండో కలర్ బెల్ట్ అప్ గ్రేడింగ్ టెస్ట్ ను మాస్టర్ తైక్వాండో క్లబ్ తరపున స్కూలు విద్యార్థులకు నిర్వహించారు. ఈ అప్ గ్రేడింగ్ టెస్ట్ కి చీఫ్ ఎగ్జామినర్ గా తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ ట్రెజరర్ మాస్టర్ జి సంతోష్ కుమార్ విచ్చేసి విద్యార్థుల యొక్క ప్రతిభ ఆధారంగా వారి వారి యొక్క అర్హతను బట్టి విద్యార్థులకు తైక్వాండో కలర్ బెల్స్ మరియు సర్టిఫికెట్స్ ను నవ జ్యోతి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ప్రిన్సిపాల్ సుజాత మేడం చేతుల మీదుగా ప్రధానం చేయడం జరిగిందని మాస్టర్ తైక్వాండో క్లబ్ వ్యవస్థాపకులు, నేషనల్ కోచ్, నేషనల్ రిఫరీ, జె డి టి ఏ వైస్ ప్రెసిడెంట్ ... మాస్టర్ నావనంది రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ రాహుల్, నవ జ్యోతి స్కూల్ కరస్పాండెంట్ సుకుమారన్, పిటి పూజా మేడం, అకౌంటెంట్ ఉమా మేడం, స్కూలు అధ్యాపక బృందం తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

కూతురిపై లైంగికదాడికి పాల్పడ్డ తండ్రికి ఏడేళ్ల జైలు శిక్ష...

చట్టం, కామారెడ్డి ప్రతినిధి : కూతురిపై లైంగిక దాడికి పాల్పడ్డ తండ్రికి ఏడేళ్ల జైలు శిక్ష విధిస్తూ న్యాయస్థానం తీర్పునిచ్చిందని ఎస్సి సింధు శర్మ తెలిపారు ఆమె తెలిపిన వివరాల ప్రకారం బిబిపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ గ్రామానికి చెందిన 15 ఏళ్ల బాలికపై ఆమె తండ్రి 2024 జనవరి 14న లైంగిక దాడికి పాల్పడ్డాడు ఈ విషయాన్ని బాలిక తన తల్లికి సమాచారం ఇవ్వగా పోలీసులకు ఫిర్యాదు చేయడంతో నిందితుడి పై కేసు నమోదు చేశారు. ఈ కేసులో బుధవారం తుది తీర్పు వెలువడింది నిందితుడికి ఏడేళ్ల జైలు శిక్ష పదివేల రూపాయలు జరిమానా విధిస్తూ కామారెడ్డి మొదటి అదనపు జిల్లా జడ్జి లాల్ సింగ్ శ్రీనివాస్ నాయక్ తీర్పునిచ్చారు కేసు విచారణను త్వరితగతిన పూర్తి చేసిన డీఎస్పీ శ్రీనివాసులు ప్రకాష్ నాగేశ్వరరావు అప్పటి సీఐ తిరుపయ్య ఎస్సై అనిల్ స్పెషల్ పి పి శేషు కామారెడ్డి సబ్ డివిజన్ ఏ ఎస్పి చైతన్య రెడ్డిని ఎస్పీ అభినందించారు.

రైల్వే స్టేషన్ ను తనిఖీ చేసిన రైల్వే జీ ఎం ...

చట్టం, కామారెడ్డి ప్రతినిధి : కామారెడ్డి రైల్వే స్టేషన్ ను రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్ తనిఖీ చేశారు. ట్రాక్ భద్రత ట్రాక్ వేగ సామర్థ్యం పలు అంశాలపై ఆయన సమీక్షించారు రైల్వే స్టేషన్ ను పరిశీలించి ప్రయాణికుల సౌకర్యాలు అభివృద్ధిపై అధికారులతో చర్చించారు. అమృత్ స్టేషన్ కింద జరుగుతున్న అభివృద్ధి పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రయాణికులు వేచి ఉండే గదులు, స్టాల్స్, బుకింగ్, లిఫ్ట్ తదితర చోట్లను పరిశీలించారు. కాగా ప్రతి రైలును రెండో ఫ్లాట్ ఫారం పై నిలపడం వల్ల వికలాంగుల, వృద్ధులు, గర్భిణులు ఇబ్బందులకు గురవుతున్నారని పలువురు జిఎం దృష్టికి తీసుకువచ్చారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY SIRIGADA PRASAD, PRINTED AT INDUR OFFSET PRINTERS, OPP:CHEER HANUMAN TEMPLE, WEEKLY BAZAR, NIZAMABAD 503001, NIZAMABAD DISTRICT, TELANGANA STATE, PUBLISHED AT H. NO. 33486/2, GAYATHRINAGAR, VARNI ROAD, NIZAMABAD503001, NIZAMABAD DISTRICT, TELANGANA STATE. EDITOR: SIRIGADA PRASAD, RNI REGD NO: TELTEL/2010/32350, CELL: 9948884497, EMAIL: sirigadaprasad99@gmail.com